
RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత శక్తి®

తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN



Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 19 సంచిక:247 హైదరాబాద్, శుక్రవారం, 2 మే 2025 పేజీలు: 12 వెల: 1.00



## కేసీఆర్ మాటలు నమ్మి మోసపోవద్దు: రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: మాజీ సీఎం కేసీఆర్ రూ.8.15 లక్షల కోట్ల అప్పు చేసి పదవి దిగి వెళ్లిపోయారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఆ డబ్బులన్నీ ఎక్కడికి పోయాయో ఆనవాళ్లు తెలియడం లేదన్నారు. కేసీఆర్ చేసిన అప్పుల వడ్డీలు చెల్లించేందుకే రూ.1.58 లక్షల కోట్లు అప్పు చేయాల్సి వచ్చిందన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన మే డే వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. " కేసీఆర్ రూ. లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసి కాళేశ్వరం నిర్మిస్తే.. అది మూడేళ్లకే కూలిపోయింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.1000 గ్యాస్ సిలిండర్‌ను రూ.500కే ఇస్తున్నాం. తొలి ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశాం.

నూతన రాష్ట్రంగా ఏర్పాటైన నాటికి మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రూ.8.15 లక్షల కోట్ల అప్పుల్లోకి ఎందుకు పోయింది? రాష్ట్రం అప్పులపాలయితే.. కేసీఆర్ కుటుంబానికి పత్రికలు, ఛానెళ్లు, ఫామ్‌హౌస్‌లు ఎలా వచ్చాయి?కనీసం ధర్నా చౌక్‌లో నిరసన తెలిపే హక్కు లేకుండా దాన్ని మూసివేశారు. ప్రస్తుతం పరిశ్రమల అవసరాలకు తగినట్లుగా మన కోర్సులు లేవు. వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచాలని నిర్ణయించాం. విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచేందుకే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. ప్రభుత్వానికి ప్రతినెలా రూ.18 వేల కోట్ల ఆదాయం వస్తోంది. గత ప్రభుత్వం చేసిన అప్పులపై కిస్తీలకు రూ.6 వేల కోట్లు పోతోంది. ప్రతి నెలా ఉద్యోగుల జీతభత్యాలకే రూ.6 వేల కోట్లు పోతోంది. ప్రతి నెలా రూ.22 కోట్లు వేల కోట్లు వస్తే తప్ప.. ప్రభుత్వ కనీస అవసరాలు తీరవు. సర్పంచ్‌లకు బకాయిలు గత ప్రభుత్వం పెట్టిపోయిందే. ఎక్కడ దొరికితే అక్కడ అడ్డగోలుగా అప్పులు తెచ్చారు. ఆర్థికంగా ఇంత క్లిష్ట పరిస్థితుల్లో ఉంటే.. కొత్త డిమాండ్లు చేస్తే ఎలా? ఏమైనా సమస్యలుంటే కూర్చొని పరిష్కరించుకుందాం. ఉట్టి తెగిపడాలని మాజీ సీఎం రోజూ శాపనార్థాలు పెడుతున్నారు. పిల్లి శాపనార్థాలకు ఉట్టి తెగిపడదని మాజీ సీఎం గుర్తుంచుకోవాలి. కపట నాటక సూత్రధారి మళ్లీ బయటకు వచ్చాడు.. నమ్మి మోసపోవద్దు" అని సీఎం చెప్పారు.

## తెలుగులో జవాబులు.. మార్కుల కేటాయింపుపై స్పష్టత ఇవ్వండి: హైకోర్టు

హైదరాబాద్: టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల్లో అవకతవకలు చోటు చేసుకున్నాయంటూ పలువురు అభ్యర్థులు దాఖలుచేసిన పిటిషన్లపై గురువారం హైకోర్టు మరోసారి విచారణ చేపట్టింది. మెయిన్స్ మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదించారు. పరీక్షా కేంద్రాల కేటాయింపులోనూ నిబంధనలు పాటించలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. మరోసారి మూల్యాంకనం చేసేలా టీజీపీఎస్సీని ఆదేశించాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. టీజీపీఎస్సీ తరఫు న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ.. కొంతమంది అభ్యర్థులు మెయిన్స్ ఫలితాలపై అపోహపడుతున్నారని కోర్టుకు తెలిపారు. నిపుణుల పర్యవేక్షణలోనే మూల్యాంకనం జరిగిందని వివరించారు. తెలుగులో జవాబులు రాసిన వాళ్లకు మార్కులు ఏవిధంగా కేటాయించారని టీజీపీఎస్సీని న్యాయస్థానం ప్రశ్నించగా... ఆయా సబ్జెక్టుల నిపుణులు మూల్యాంకనం చేసి మార్కులు కేటాయించారని తెలిపారు.



ఇదే కేసులో బుధవారం కూడా విచారణ జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి జస్టిస్ నామవరపు నాగేశ్వరరావు మాట్లాడుతూ.. తమిళనాడులో ప్రజలకు ఎన్ని భాషలు వచ్చినా తమిళంలోనే మాట్లాడతారని, ఇక్కడమాత్రం ఆంగ్లంలో మాట్లాడిన వారికే ఎక్కువ మర్యాద ఇస్తారని అన్నారు. "ఇది నా స్వీయ అనుభవం కూడా. తెలుగులో గ్రూప్-1 పరీక్ష రాసిన వారికి తక్కువ మార్కులు వచ్చాయన్నది ప్రధాన ఆరోపణ. దీనికి కారణమేమిటో స్పష్టత ఇవ్వాలి. మెయిన్స్ మూల్యాంకనంలో అనుసరించే ప్రాతిపదిక, మార్కుల కేటాయింపు విధానంపై వివరణ ఇవ్వాలి" అని టీజీపీఎస్సీని ఆదేశించారు.

## తెలంగాణలో కులగణన తూతూమంత్రమే: కిషన్‌రెడ్డి




దిల్లీ: బీసీలకు న్యాయం చేయడానికి భాజపా ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. స్వతంత్ర భారతదేశంలో ఇప్పటి వరకు కులగణన జరగలేదని, దేశాన్ని దశాబ్దాల పాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఆ ఊసే ఎత్తలేదని అన్నారు. దిల్లీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. మండల్ కమిషన్ నివేదికను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పక్కకు పెట్టిందన్నారు. హస్తం పార్టీ బీసీలను పక్కకుపెట్టి ముస్లింలకు ప్రాధాన్యత ఇస్తోందని దుయ్యబట్టారు.

"2011 జనగణనలో కులగణన చేర్చాలని సుష్మాస్వరాజ్ ఆనాటి ప్రధానికి లేఖ రాశారు. దేశంలో కులగణన జరిగితే బీసీలకు సామాజిక, ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయి. ఏ సామాజిక వర్గం వెనకబడి ఉందో గుర్తించవచ్చు. వెనకబడిన వర్గాల వారికి ప్రత్యేక పథకాలు రూపొందించేందుకు ఉపయోగపడుతుంది. కులగణన నిర్ణయం తమ విజయంగా కాంగ్రెస్ పార్టీ గొప్పలు చెప్పుకొంటోంది.

అలాంటప్పుడు కాంగ్రెస్ గత 60 ఏళ్లలో ఎందుకు చేయలేదు. ఇది రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డికి భయపడి తీసుకున్న నిర్ణయం కాదు. సామాజిక న్యాయానికి భాజపా కట్టుబడి ఉన్నందున కులగణన నిర్ణయం తీసుకున్నాం. కాంగ్రెస్‌లా.. ముస్లింలను బీసీల జనాభాలో చేర్చి మోసం చేయం. తెలంగాణ, కర్ణాటకలో కులగణనను కాంగ్రెస్ తూతూమంత్రంగా చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది నిజమైన కులగణన కాదు" అని కిషన్‌రెడ్డి ఆరోపించారు.



## కులగణనలో దేశానికే ఆదర్శం.. తెలంగాణ మోడల్ తీసుకోండి: సీఎం రేవంత్

హైదరాబాద్: జన గణనలో కులగణన (చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం అభినందనీయమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కులగణన కోరుతూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వేల కిలోమీటర్లు పాదయాత్ర చేశారని గుర్తుచేశారు. ఈ విషయంలో మొదటిగా ఆయనకు అభినందనలు చెప్పాలన్నారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు.

"కులగణనపై నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు. ఈ విషయంలో దేశానికి మార్గదర్శకంగా నిలిచాం. దేశంలో అనేక పార్టీలు కులగణన కోరుతున్నాయి. దీనిపై దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేపట్టాం. కులగణన విషయంలో కేంద్రమంత్రుల కమిటీ ఏర్పాటు చేయాలి. అందులో కేంద్రమంత్రులు, సీనియర్ అధికారులను నియమించాలి. తెలంగాణలో బీసీలుగా ఉన్న బోయలు.. కర్ణాటకలో మరో వర్గంలో ఉన్నారు. రాష్ట్రంలో 8వేల పేజీల్లో 57 ప్రశ్నల ద్వారా మేం వివరాలు సేకరించాం.

కులగణన విషయంలో తెలంగాణ అనుభవం కేంద్రానికి ఉపయోగపడుతుంది. ఎన్యుమరేటర్ నుంచి సీఎస్ వరకు పలుమార్లు సమీక్ష నిర్వహించాం. అనేక సలహాలు, సూచనలు వచ్చాయి. టోల్‌ఫ్రీ నంబర్ ఇవ్వడంతో పాటు ఆన్‌లైన్‌లో నమోదుకు అవకాశం కల్పించాం. రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా కులగణన చేపట్టాం. తెలంగాణ మోడల్ తీసుకోవాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నాం. అన్ని రాష్ట్రాలకు నిపుణుల కమిటీని పంపాలి. ప్రతి రాష్ట్రంతో మాట్లాడి ఆయా ప్రభుత్వాల సూచనలు తీసుకోవాలి. ఈ విషయంలో కేంద్రం, రాష్ట్రాలు కలిసి పనిచేయాలి. స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలి. కులగణన పూర్తయ్యాక ఏం చేస్తారో స్పష్టంగా చెప్పాలి" అని కేంద్ర ప్రభుత్వానికి రేవంత్ సూచించారు.

భారత శక్తి
VOICE OF INDIAN

# ప్రధాని పర్యటనపై కోటి ఆశలు



విజయవాడ, మే 1,

అమరావతి రాజధాని పునర్నిర్మాణానికి సంబంధించి కీలక ఘట్టం ప్రారంభం కానుంది. మే 2న ప్రధాని మోదీ శంకుస్థాపన చేయనున్నారు. అయితే అమరావతి రాజధానికి సంబంధించి ప్రధాని మోదీ వరాలు ప్రకటిస్తారని భారీ అంచనాలు ఉన్నాయి. ఇటీవల అమరావతి రాజధాని నిర్మాణానికి కేంద్రం నుంచి సరైన సాయం అందుతూ వస్తోంది. బడ్జెట్లో నిధుల కేటాయింపు తో పాటు కీలక ప్రాజెక్టులను సైతం కేంద్రం మంజూరు చేసింది. అయితే ఇప్పుడు నేరుగా మోదీ అమరావతిలో అడుగుపెడుతుండడంతో.. భారీ వరాలు ఉంటాయని ప్రచారం జరుగుతోంది. అయితే ఇప్పటికే ఏపీ ప్రభుత్వం నుంచి ప్రధానికి వినత్తులు అందినట్లు సమాచారం. ప్రధాని అమరావతి వేదికగా కీలక ప్రకటన చేస్తారని అంచనాలు కూడా ఉన్నాయి. అయితే గత అనుభవాల దృష్ట్యా.. అమరావతికి నిధులు ఇస్తారా? లేకుంటే వేరే రూపంలో సాయం ప్రకటిస్తారా? అన్నది తెలియాల్సి ఉ ంది. 2017లో అమరావతి రాజధాని నిర్మాణానికి శ్రీకారం చుట్టారు ప్రధాని నరేంద్ర మోడీ ఆ సమయంలో తెలంగాణ సీఎం కేసీఆర్ సైతం హాజరయ్యారు. అప్పట్లో అమరావతి రాజధాని నిర్మాణానికి ప్రధాని మోదీ భారీ వరాలు ప్రకటిస్తారని అంతా భావించారు. నిధులు ప్రకటిస్తారని కూడా అంచనా వేశారు. కానీ అటువంటిదేమీ లేకుండా పోయింది. పవిత్ర నదుల నుంచి తెచ్చిన నీరు, మట్టితో సరిపెట్టారు. అటు తరువాత విపక్షాల నుంచి సటైర్స్ వినిపించాయి. విపక్ష నేతలు ప్రధాని తీరును తప్పుపట్టారు. 2018లో ఎన్డీఏ నుంచి చంద్రబాబు బయటకు వచ్చిన సమయంలో సైతం దీనిపై మాట్లాడారు. మరోసారి అటువంటి పరిస్థితి ఉండదని.. అమరావతి రాజధాని పునర్నిర్మాణ సమయంలో కేంద్రం ప్రత్యేక నిధులు ప్రకటిస్తుందని ఎక్కువమంది ఆశాభావంతో ఉన్నారు. మరోవైపు అమరావతి రాజధాని నిర్మాణ శంకుస్థాపనకు సమయం ఆసన్నమవుతోంది. ప్రధాని పర్యటన కోసం ఏపీ ప్రభుత్వం భారీ స్థాయిలో ఏర్పాట్లు చేస్తోంది. స్వాగత ఏర్పాట్ల నుంచి బహిరంగ సభ కోసం ప్రత్యేకంగా నిర్ణయాలు తీసుకుంటుంది. లక్షలాదిమందితో సభ ఏర్పాటుకు కసరత్తు కొనసాగుతోంది. ఇదే సమయంలో ప్రధాని అమరావతి కేంద్రంగా చేసే ప్రసంగం పై ఆసక్తి నెలకొంది. తప్పకుండా వరాలు ప్రకటిస్తారన్న నమ్మకం ఏపీ ప్రజల్లో ఉంది. అయితే అమరావతికి ప్రధాని నరేంద్ర మోడీ రావడం ఇది రెండోసారి. అయితే రెండోసారి శంకుస్థాపనకు ప్రధాని రావడం ఏపీ బీజేపీ( నేతల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే సీఎం చంద్రబాబు ప్రత్యేక విన్నపం మేరకు మోడీ ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారు. అయితే ప్రధాని వస్తున్నందున పలు కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవం చేసేలా కార్యచరణ సిద్ధం చేస్తున్నారు. ఏపీకి అమరావతి రాజధానిగా ప్రతిష్టాత్మక ప్రాజెక్టుగా మారడంతో.. ఇతోధి కంగా సాయం చేయాలని ప్రధాని మోడీకి ఎప్పటికీ చంద్రబాబు విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. ప్రధాని మోదీ సైతం అమరావతి కోసం భారీ వరం ప్రకటించే అవకాశం ఉందనే చర్చ ప్రభుత్వ వర్గాల్లో సాగుతోంది. అయితే మోడీ గతం మాదిరిగా చేతులెత్తేస్తారా? లేకుంటే సాయం ప్రకటిస్తారా? అన్నది ఆసక్తికరంగా మారింది.

## కులగణనతో బీజేపీ ఫ్యూచర్ ప్లాన్

బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కుల ఆధారిత జనాభా గణనను ఆమోదించడం ద్వారా పెద్ద ట్రంప్ కార్డును వాడింది. కాంగ్రెస్ పార్టీ, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కుల గణనను నిరంతరం డిమాండ్ చేస్తూనే ఉన్నారు. దేశంలో కులగణన చేపట్టాలని బుధవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన పొలిటికల్ అఫైర్స్ కేబినెట్ కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలకు సంబంధించిన సమాచారం ఇస్తూ, తదుపరి జనగణన సందర్భంగా కులగణన కూడా చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈ కేబినెట్ కమిటీలో మోదీతో పాటు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోం మంత్రి అమిత్ షా, రోడ్డు రవాణా మంత్రి నితిన్ గడ్కరీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ ఉన్నారు. కాంగ్రెస్ ఎప్పుడూ కులగణనను వ్యతిరేకిస్తుందని వైష్ణవ్ అన్నారు. 2010లో అప్పటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ కులగణన హామీ ఇచ్చారని, కానీ ఆ తర్వాత జరిగిందేమీ లేదని ఆయన అన్నారు. అదే సమయంలో బిహార్ రాజకీయాల్లో కాంగ్రెస్ మిత్రపక్షమైన ఆర్జేడీ నాయకుడు తేజస్వి యాదవ్ కూడా కుల గణనను డిమాండ్ చేస్తున్నారు. కానీ, మోదీ ప్రభుత్వం కుల గణనను ప్రకటించడం ద్వారా కాంగ్రెస్, ఖీఏఆ నుండి ఈ అంశాన్ని లాక్కున్నట్లు అయింది. ఇప్పుడు ప్రతిపక్ష పార్టీలు కుల గణనకు సంబంధించి తమ వ్యూహాన్ని పునఃపరిశీలించవలసి ఉంటుంది. గత కొన్ని సంవత్సరాలుగా, రాహుల్ గాంధీ, ప్రతిపక్ష పార్టీలు కుల గణన డిమాండ్ కోసం కేంద్ర ప్రభుత్వంపై నిరంతరం ఒత్తిడి తెస్తున్నాయి. రాహుల్ గాంధీ తన ప్రసంగాలలో, ప్రచారాలలో చాలాసార్లు తన ప్రభుత్వం ఏర్పడితే కుల గణన నిర్వహిస్తామని, రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని ఎత్తి వేస్తామని చెప్పారు. కానీ ఇప్పుడు మోదీ ప్రభుత్వం కులగణన చేస్తామని ప్రకటించడంతో ప్రతిపక్షాల వ్యూహాన్ని దెబ్బ కొట్టినట్లు అయింది. ఈ నిర్ణయం బీజేపీకి బీహార్ ఎన్నికలకు ముందు రాజకీయంగా చాలా కీలకంగా మారనుంది. దీని కారణంగా, ఒక ప్రధాన ఎన్నికల అంశం కాంగ్రెస్, ప్రతిపక్షాల చేతుల్లోంచి జారిపోయినట్లే. బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రధాని మోదీ కాంగ్రెస్‌ను ఇరకాటంలో పెట్టే ప్రయత్నం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇప్పటివరకు కుల గణనను వ్యతిరేకించాయని బీజేపీ ఆరోపిస్తోంది. స్వాతంత్ర్యం తర్వాత జరిగిన అన్ని జనాభా లెక్కల్లో కులాలను లెక్కించలేదని అన్నారు. కులాల సరైన జనాభా గణన నిర్వహించాలనే ఉద్దేశ్యాన్ని కాంగ్రెస్ ఎప్పుడూ చూపించలేదని, 2010లో అప్పటి ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ లోక్‌సభలో కుల గణనను కేబినెట్‌లో పరిశీలిస్తామని చెప్పారని, అయితే దీని తర్వాత ఒక కేబినెట్ గ్రూప్ మాత్రమే ఏర్పడిందని, ఆ కమిటీ సిఫార్సులు ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం కుల డేటాను సేకరించడానికి బదులుగా సామాజిక-ఆర్థిక సర్వే మాత్రమే నిర్వహించిందని బీజేపీ ఆరోపించింది. కుల గణనను కాంగ్రెస్ రాజకీయ ఆయుధంగా మాత్రమే ఉపయోగిస్తున్నాయని బీజేపీ చెబుతోంది. కుల గణనలో దేశ పౌరుల కులం ఆధారంగా డేటాను సేకరిస్తారు. దీని వలన ఏ కులం, ఏ వర్గాల జనాభా ఇంకా సామాజిక ప్రయోజనాలను పొందలేదో తెలుస్తుంది. ఈ జనాభా గణనను మొదటిసారిగా కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుంది. అయితే ఇప్పటివరకు సామాజిక-ఆర్థిక జనాభా గణన మాత్రమే నిర్వహించారు. కేబినెట్ నిర్ణయాన్ని లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్వాగతించారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. "మేం కొంతకాలంగా కులగణన గురించి చెబుతూనే ఉన్నాం. మోదీ ప్రభుత్వం గతంలో దీనిని వ్యతిరేకించింది, ఏవేవో కారణాలు చూపింది. ఇప్పుడు, వాళ్ళు అకస్మాత్తుగా ముందుకెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఈ నిర్ణయాన్ని మేం స్వాగతిస్తున్నాం. కానీ, దీని అమలుకి సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను డిమాండ్ చేస్తున్నాం" అని అందులో రాశారు. కులగణనకు తెలంగాణ రాష్ట్రం ఒక నమూనాగా నిలుస్తుందని రాహుల్ గాంధీ అన్నారు. ఈసారి జరగనున్న జనగణన సందర్భంగా కులగణన కూడా చేపట్టాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర కేబినెట్ చారిత్రక నిర్ణయం తీసుకుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. "జనగణనతో పాటే కులగణన చేపట్టడం మరింత పారదర్శకతను తీసుకొస్తుంది. రాజకీయ అవకతవకలకు అవకాశం లేకుండా చేస్తుంది'' అని ఆయన ఎక్స్‌లో రాశారు. కులగణన నిర్ణయంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్స్‌లో స్పందించారు. "నేడు, తెలంగాణ ఏం చేస్తుందో, దేశం దానిని రేపు అనుసరిస్తుందని నిరూపించాం" అని ఆయన రాశారు. "రాహుల్ గాంధీ దిశానిర్దేశంలో, భారత్ జోడో యాత్ర సందర్భంగా దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించాలని డిమాండ్ చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ. దానికి అనుగుణంగానే రాష్ట్రవ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, కులగణన సర్వే నిర్వహించాం. రాష్ట్ర జనాభాలో 56.32 శాతం మంది వెనకబడిన కులాలకు చెందిన వారని తేలింది. తెలంగాణ శాసనసభలో సమర్పించిన నివేదిక ఆధారంగా విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని తీర్మానించి, ప్రతిపాదనలు కూడా చేశాం." అహ్మదాబాద్‌లో ఏప్రిల్ 9న జరిగిన ఏఐసీసీ సమావేశంలో చేసిన తీర్మానం కాపీని జైరాం రమేశ్ పోస్ట్ చేస్తూ, "అహ్మదాబాద్‌లో ఏప్రిల్ 9 నాటి సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయంపై తీర్మానం చేసి, ఆమోదించింది. అసలు జరగకపోవడం కంటే, ఆలస్యంగానైనా జరగడం మంచిదే" అని ఆయన రాశారు.

====================

# ఐదేళ్ల పాటు పోరాటం...

అమరావతి, మే 1,

అమరావతి రాజధాని నిర్మాణానికి శరవేగంగా అడుగులు పడుతున్నాయి. మే 2న ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అక్కడ నుంచి పనులు వేగవంతం కానున్నాయి. గత అనుభవాల దృష్ట్యా అమరావతి విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు సీఎం చంద్రబాబు. అమరావతిని శాశ్వత రాజధానిగా గుర్తింపు ఇవ్వాలని కేంద్రాన్ని కోరనున్నారు. ఈ మేరకు ఏపీ అసెంబ్లీలో ప్రతిపాదనలు తయారుచేసి కేంద్రానికి నివేదించనున్నారు. పార్లమెంట్లో ప్రత్యేక చట్టం చేసి అమరావతిని శాశ్వతం చేయాలని చూస్తున్నారు చంద్రబాబు. ఇదే విషయాన్ని చంద్రబాబు అమరావతి రైతులకు స్పష్టం చేశారు. ఎటువంటి అపోహలు వద్దని.. మీ భవిష్యత్తుకు నేను అండగా ఉంటాను అని.. అందుకు తగ్గట్టు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటానని చంద్రబాబు వారికి హామీ ఇచ్చారు. రాజధాని రైతులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. వారి అనుమానాలను నివృత్తి చేశారు. 2014లో టిడిపి అధికారంలోకి వచ్చింది. అప్పట్లో అందరి ఆమోదంతో అమరావతి రాజధానిని ఎంపిక చేశారు నాటి సీఎం చంద్రబాబు. దాదాపు 33 వేల ఎకరాల భూమిని రైతులు స్వచ్ఛందంగా అమరావతి రాజధానికి ఇచ్చారు. 2017 లో ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి రాజధాని నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అప్పటినుంచి పనులు ప్రారంభించింది టిడిపి సర్కార్. కానీ అప్పట్లో ఉన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో నిధుల సమీకరణ, నిర్మాణాల విషయంలో ఇప్పటిలా సహకారం కేంద్రం నుంచి లభించలేదు. అదే సమయంలో రాజకీయంగా కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలంగా ఉండేది. ప్రత్యేక హోదా అంశాన్ని తెరపైకి తెచ్చి చంద్రబాబును డిఫెన్స్ లో పెట్టింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అలా 2018లో కేంద్రాన్ని విభేదించి ఎన్డీఏ నుంచి బయటకు వచ్చారు చంద్రబాబు. 2019 ఎన్నికల్లో మూల్యం చెల్లించుకున్నారు. బిజెపిని విభేదించి ఓడిపోయారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి రాజధాని పూర్తిగా నిర్వీర్యం అయింది. జగన్ సర్కార్ మూడు రాజధానుల అంశాన్ని తెరపైకి తెచ్చింది. అప్పటినుంచి అమరావతి రైతులు పోరాట బాట పట్టారు. అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయి. అమరావతి టు తిరుపతి, అమరావతి టు అరసవెల్లి పేరిట అమరావతి రైతులు యాత్ర చేపట్టారు. ఒకవైపు న్యాయపోరాటం చేస్తూనే మరోవైపు దేవుడి ప్రాపకం కోసం కూడా పరితపించారు. ఒక్క మాటలో చెప్పాలంటే అమరావతి పై రైతులు ఆశలు వదులుకున్నారు. అటు అమరావతి రాజధాని నిర్మాణానికి ప్రధాని మోడీ శంకుస్థాపన చేశారు. కానీ జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానులు తెరపైకి తెచ్చి అమరావతిని నిర్వీర్యం చేశారు. కానీ పెద్దన్న పాత్ర పోషించాల్సిన కేంద్రం సైలెంట్ గా ఉ ండిపోయింది. రాజకీయ కారణాలతో కనీసం స్పందించలేదు. దీంతో అమరావతి రైతులు ఆశలు వదులుకున్నారు. అయితే కూటమి అధికారంలోకి రావడంతో అమరావతి రైతులు ఊపిరి పీల్చుకున్నారు. అందుకు తగ్గట్టుగానే కూటమి ప్రభుత్వం అమరావతి రాజధాని నిర్మాణం పై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. కేంద్రం సైతం గతం కంటే భిన్నంగా సాయం విషయంలో ఉదారంగా వ్యవహరిస్తోంది. కేంద్రంలో టిడిపి కీలక భాగస్వామి కావడంతో అమరావతిని శాశ్వత రాజధానిగా గుర్తించాలని టిడిపి ఒత్తిడి చేస్తోంది. ఈ మేరకు ఏపీ అసెంబ్లీలో ఒక తీర్మానం చేసి కేంద్రానికి నివేదించునున్నారు. పార్లమెంట్లో ప్రత్యేక చట్టం చేసి అమరావతిని పదిలం చేయాలని చంద్రబాబు మాస్టర్ ప్లాన్ వేశారు. అదే విషయాన్ని అమరావతి రైతులకు చెప్పడంతో వారు ఊపిరి పీల్చుకున్నారు. ఇంకోవైపు అదనపు భూముల సేకరణకు సంబంధించి కూడా ఎటువంటి అపోహలు వద్దని.. అన్ని తాను చూసుకుంటానని చంద్రబాబు చెప్పడం విశేషం.

# ఆ నేతలు ఇద్దరు ఆల్ హ్యాపీసేనా...

విశాఖపట్టణం, మే 1

మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, బీజేఎల్పీ నేత విష్ణుకుమార్ రాజు మధ్య రేగిన వివాదాన్ని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు మలుపు తిప్పారు. ప్రజా ఫిర్యాదులపై ఏర్పడిన శాసనసభ కమిటీ సమావేశాన్ని విశాఖలో ఏర్పాటు చేసిన డిప్యూటీ స్పీకర్ రఘురామ కూటమి పార్టీలోని ఇద్దరు నేతలతో సమావేశమయ్యారు. వారిద్దరితో అసలేం మాట్లాడారో..? ఎలా సర్ది చెప్పారో కానీ, రెండు రోజుల క్రితం చిర్రుబుర్రులాడిన గంటా.. ఎమ్మెల్యే విష్ణుతో చేతులు కలిపారు. దీంతో ఆ ఇద్దరి మధ్య చెలరేగిన వివాదానికి ఫుల్ స్టాప్ పడినట్లేనని చర్చ జరుగుతోంది. ప్రజా ఫిర్యాదులపై ఏర్పడిన శాసనసభ కమిటీకి అధ్యక్షత వహిస్తున్న డిప్యూటీ స్పీకర్ రఘురామక్రిష్ణంరాజు తొలి సమావేశాన్ని విశాఖలో ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో రఘురామతోపాటు ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు, పల్లా శ్రీనివాసరావు, జగన్మోహన్, కొణతాల రామకృష్ణ సభ్యులుగా ఉన్నారు. అయితే రెండు రోజుల క్రితం విశాఖ నగరానికి చెందిన ఎమ్మెల్యేలు గంటా, విష్ణుకుమార్ రాజు మధ్య స్వల్ప వివాదం చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఇది జరిగిన రెండు రోజులకు డిప్యూటీ స్పీకర్ రఘురామ ఎంట్రీతో ఆ ఇద్దరి మధ్య గొడవకు శుభం కార్డు పడిందని అంతా చెబుతున్నారు. కూటమిలో ఉంటూ విపక్షంలా వ్యవహరించడం సరికాదన్న రీతిలో ఇద్దరూ ఇప్పుడు ఒక్కటైపోయారంట. పార్టీలు వేరైనా కూటమిలో కలిసికట్టుగా ఉంటూ విశాఖ అభివృద్ధి కోసం పాటుపడాలని ఇద్దరు సీనియర్ నేతలు కోరుకుంటున్నారని జిల్లా రాజకీయవర్గాల్లో చర్చ నడుస్తోంది. విశాఖ ఫిల్మ్ నగర్ భూముల లీజు విషయంలో స్థానిక ఎమ్మెల్యే గంటాకు తెలియకుండా బీజేఎల్పీ నేత విష్ణుకుమార్ రాజు మిగిలిన ఎమ్మెల్యేలతో కలిసి కలెక్టర్ కు వినతి పత్రం పంపడం వివాదానికి దారితీసింది. ఈ అంశంపై విశాఖ కార్పొరేషన్ మేయర్ ఎన్నిక సందర్భంగా కలుసుకున్న విష్ణు, గంటా.. ఫిల్మ్ నగర్ లీజుల విషయంపై బహిరంగంగా వాదులాడుకున్నారు. ఈ విషయంలో బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు క్షమాపణ చెప్పినా, గంటా తీవ్ర మనస్థాపంతో అక్కడి నుంచి వెళ్లిపోయారు. విశాఖ ఫిలింనగర్ క్లబ్ కు గత ప్రభుత్వం కేటాయించిన 5 ఎకరాల భూమికి సంబంధించి కలెక్టర్ ను కలిసి విష్ణుకుమార్ రాజు లేఖ ఇవ్వడంపై గంటా మండిపడ్డారట. తన సంతకం లేకుండా తన నియోజకవర్గానికి సంబంధించిన అంశంపై కలెక్టర్ కు లేఖ ఎలా ఇస్తారంటూ విష్ణుపై గంటా ఆగ్రహం వ్యక్తం చేశారట. దీనిపై విష్ణుకుమార్ రాజు స్పందిస్తూ?ఫిల్మ్ క్లబ్ కు కేటాయించిన భూమి అలాట్ మెంట్ లెటర్లో 33 ఏళ్లు అనేది మిస్సయ్యిందని?దీనిపై కరెక్షన్ చేయడానికే కలెక్టర్ ని కలిసి లేఖ ఇచ్చినట్లు వివరణ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే సంతకం తీసుకుని కలెక్టర్ కి ఇవ్వాలని..అలా జరక్కపోవడంతో గంటాకు విష్ణు సారీ కూడా చెప్పారట. దీంతో ఇద్దరి మధ్య తలెత్తిన విబేధాలు, రఘురామ ఎంట్రీతో సద్దుమణిగినట్టేనని అంటున్నారు. విష్ణు వర్సెస్ గంటా మధ్య గొడవలు ఇప్పటివి కావని..ఎప్పటినుంచో ఇద్దరి మధ్య పచ్చిగడ్డి వేస్తే భగ్గుమంటోందన్న చర్చ విశాఖ జిల్లా రాజకీయాల్లో నడుస్తోంది. ఎందుకంటే విశాఖ ఉత్తర నియోజకవర్గానికి విష్ణుకుమార్ రాజు ఎమ్మెల్యే. దాన్ని ఆయన కంచుకోటగా మార్చుకున్నారు. 2014లో అదే నియోజకవర్గం నుంచి టీడీపీ-బీజేపీ అభ్యర్థిగా రాజు గెలుపొందారు. ఆనాటి నుంచి నియోజకవర్గంలో ఆయనకు మంచి సంబంధాలే ఉన్నాయట. 2019లో అదే నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా విష్ణుకుమార్ రాజు, టీడీపీ నుంచి గంటా, వైసీపీ నుంచి కేకేరాజు పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో గంటా విజయం సాధించారు. ఆ తర్వాత గంటా, రాజుకు మధ్య మాటలయుద్ధం తారస్థాయిలో ఉండేదట. ఒకరినొకరు ముఖం చూసుకోని స్థాయికి వెళ్లిపోయాయని వారి సన్నిహితుల మధ్య టాక్ విన్పిస్తోంది. అయితే, నిన్నటి వరకు కయ్యానికి కాలుదువ్విన ఇద్దరు నేతలు..ఇప్పుడు ఆల్ హ్యాపీస్ అంటూ చెట్టాపట్టాలేసుకొని తిరుగుతున్నా, లోలోపల మాత్రం మంట రగులుతూనే ఉంటుందని ఆ నియోజకవర్గం నేతలు మాత్రం గుసగుస లాడుకుంటున్నారట. రాబోయే రోజుల్లో ఈ వ్యవహారం ఇంకెన్ని మలుపులు తిరుగుతుందో..ఇలాగే కలిసిమెలిసి ఉంటారా లేక మళ్లీ రోడ్డెక్కి రచ్చ చేస్తారా అనేది చూడాలి.

# ఐరన్ స్క్రాప్ తో మోడీ విగ్రహం

విజయవాడ, మే 1,

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభానికి ప్రభాని నరేంద్ర మోదీ హాజరుకానున్నారు. మే 2న పునర్నిర్మాణ పనులకు మోదీ శంఖుస్థాపన చేయనున్నారు. ఈ సందర్భంగా భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రసంగించనున్నారు. ప్రధాని సభ వేదిక వద్దకు వెళ్లే సమయంలో ఆయన ప్రత్యేక విగ్రహాన్ని తిలికించే విధంగా ఏర్పాట్లు చేశారు. ఆటో మొబైల్ స్క్రాప్‌తో చేసిన మోదీ విగ్రహంతో పాటు వెలకమ్ అమరావతి లెటర్స్ కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ఇందుకోసం ఇప్పటికే ఒక స్టాండ్ ఏర్పాటు చేశారు. తెనాలికి చెందిన సూర్య శిల్ప శాల శిల్పులు కాటూరి వెంకటేశ్వరావు ఆయన తనయులు రవిచంద్ర, సూర్య కుమార్ మోడ్రన్ ఆర్ట్ లో నిష్ణాతులు. ఇప్పటికే ఎన్నో రకాల విగ్రహాలను తయారు చేసి ప్రత్యేక ప్రదర్శన కూడా ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగానే ఐరన్ స్క్రాప్ తో తయారు చేసిన మోడీ విగ్రహం కూడా ఉంది. ఆటో మొబైల్ రంగంలో ఉపయోగించే నట్టులు, బోల్టుల సాయంతో ఎత్తైన విగ్రహాలు తయారు చేశారు. ప్రముఖుల విగ్రహాలతో పాటు బైసన్, జీపు, సింహం, సైకిల్ వంటి వస్తువులను స్క్రాప్ తో తయారు చేశారు. ఈ క్రమంలోనే ప్రధాని మోదీ అమరావతి వస్తున్న సందర్భంగా లక్షలు ఖర్చు చేసి అనేక విగ్రహాలను తయారు చేశామని వాటిన సభ వద్ద ప్రదర్శనగా ఉంచేందుకు అనుమతి తీసుకున్నట్లు వెంకటేశ్వరావు తెలిపారు. సభ వద్ద మోదీ విగ్రహంతో పాటు ఎన్టీఆర్, బుద్ధుడు, సింహం, సైకిల్ తో పాటు తెలుగు దేశం పార్టీ సింబల్ ను కూడా ఐరన్ స్క్రాప్ తోనే తయారు చేసి ప్రదర్శనకు ఉంచారు. వీటితో పాటు అమరావతి పేరును కూడా తీగతో ఆకట్టుకునేలా రూపొందించారు. వీటన్నింటిని సభకు వచ్చే ప్రముఖులతో పాటు ఇతరులు తిలకించాలనేది తమ కోరిక అని శిల్పి రవిచంద్ర తెలిపారు. తెనాలి ప్రాంతం శిల్పకళకు పెట్టిందిపేరని గతంలోనూ అనేక అవార్డులు పొందినట్లు శిల్పులు తెలిపారు. మోడీ తో పాటు ఇతరలు విగ్రహాలను ఆకట్టుకునేలా రూపొందించిన శిల్పులను పలువురు అభినందిస్తున్నారు.

## సీతారామచంద్రస్వామి ఆలయ ఈవో ఛాంబర్ ముందు మహిళ నిరసన

భద్రాచలం

శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ ఈవో ఛాంబర్ ఎదుట మహిళా ఉద్యోగిని బైఠాయించి నిరసనకు దిగింది. తనని ఉ ద్యోగంలోకి తీసుకోకుండా మానసికంగా వేధింపులకు గురి చేస్తున్న ఈవో అంటూ మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. కొంతకాలం క్రితం జరిగిన పొరపాటు వలన తాత్కాలికంగా తొలగించారుద. రెండు సంవత్సరాలు కావస్తున్న విధుల్లోకి తీసుకోకపోవడంతో నిరసనకు దిగినట్లు సమాచారం. రమాదేవికి మద్ధతుగా ఎమ్ ఆర్ పిఎస్, దళిత సంఘాలు నిరసన లో పాల్గొన్నాయి. .

## ఇందిరమ్మ ఇంటికోసం వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన

సూర్యాపేట

తుంగతుర్తి మండలం వెలుగు పల్లి గ్రామానికి చెందిన భయ్యా కనకయ్య ఇందిరమ్మ ఇండ్ల లిస్టులో తన పేరు రాకపోవడంతో మనస్థాపానికి గురై వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్యకు ప్రయత్నించాడు. స్థానికులు,, పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు నచ్చజెప్పి కిందకు దించి వివరాలు సేకరించి పోలీస్ స్టేషన్ కు తరలించారు.. ఇందిరమ్మ ఇండ్ల కమిటీలో ఓ నాయకునికి 20వేల రూపాయలు ఇచ్చానని భయ్యా కనకయ్య ఆరోపించాడు. డబ్బులు ఇచ్చినా ఇందిరమ్మ ఇండ్ల లిస్టులో నా పేరు లేకపోవడంతో ఆవేదన చెంది ఆత్మహత్యకు యత్నించాలని కనకయ్య అన్నాడు. ..

భారత శక్తి

శుక్రవారం, 2 మే 2025

# వయో వృద్ధులకు డిజిటల్ కార్డ్

తిరుపతి, మే 1,

సీనియర్ సిటిజన్ డిజిటల్ కార్డును పొందడానికి 60 ఏళ్లు నిండిన పురుషులు మరియు 58 ఏళ్ళు నిండిన మహిళలు అర్హులు. ఈ డిజిటల్ కార్డులపై ఆ వ్యక్తి యొక్క బ్లడ్ గ్రూప్ మరియు అత్యవసర సంప్రదింపు నెంబర్లు కూడా ఉంటాయి. ఈ డిజిటల్ కార్డుల కోసం అర్హులైన వయోవృద్ధులు సచివాలయం కు వెళ్లి పాస్పోర్ట్ ఫోటో, ఆధార్, కుల ధ్రువ పత్రం, బ్యాంకు ఖాతాతో రూ.40 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి. ఈ డిజిటల్ కార్డు పొందిన వాళ్లు ప్రభుత్వ పథకాలలో రాయితీ అలాగే రవాణా సౌకర్యాలు, బ్యాంకింగ్ ప్రయోజనాలను పొందగలుగుతారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం వయోవృద్ధులను దృష్టిలో పెట్టుకొని వాళ్లకు అనేక సౌకర్యాలను కలిగించేందుకు ముందుకు అడుగులు వేస్తుంది. తాజాగా కూటమి ప్రభుత్వం ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ మరియు వార్డు సచివాలయాల ద్వారా వయోవృద్ధులకు సీనియర్ సిటిజన్ కార్డులను డిజిటల్ రూపంలో అందించేందుకు అన్ని పనులను ప్రారంభించింది.ఈ డిజిటల్ గుర్తింపు కార్డు 60 ఏళ్ళు నిండిన పురుషులకు మరియు 58 ఏళ్లు నిండిన మహిళలకు ప్రభుత్వం జారీ చేస్తుంది. అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాలలో అనేక రకాల సేవలను పొందడానికి వయోవృద్ధులకు ఈ కార్డు చాలా ఉపయోగపడుతుంది. సీనియర్ సిటిజనులకు ఇది ఒక గుర్తింపు పత్రం గా మాత్రమే కాకుండా ఈ కార్డులో అనేక ముఖ్యమైన సమాచారం కూడా ఉంటుంది. ఈ డిజిటల్ కార్డుపై ఆ వ్యక్తి యొక్క బ్లడ్ గ్రూప్ తో పాటు వాళ్ళు అత్యవసర సమయంలో సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు కూడా ప్రత్యేకంగా పొందుపరచడం జరిగింది.డిజిటల్ కార్డు పై ఉన్న ఈ వివరాలు వారికి ఏదైనా ఆరోగ్యపరమైన అత్యవసర పరిస్థితి ఏర్పడిన సందర్భంలో వచ్చిన సహాయం అందించడానికి చాలా ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు. అర్హులైన వయోవృద్ధులు ఈ డిజిటల్ కార్డును పొందడం చాలా సులభం. వాళ్లు తమ పాస్పోర్ట్ సైజు ఫోటోతో పాటు ఆధార్ కార్డు అలాగే బ్యాంకు ఖాతా వివరాలు మరియు కుల ధ్రువపత్రం వంటివి తీసుకొని వెళ్లి తమకు సమీపంలో ఉన్న గ్రామా లేదా వార్డు సచివాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ కార్డు పొందడానికి నామమాత్రపు రుసుము రూ.40 చెల్లించాల్సి ఉంటుంది. అలాగే మీ ఆధార్ కార్డుతో అనుసంధానం అయ్యి ఉన్న మొబైల్ ఫోన్ కూడా తీసుకొని వెళ్ళాలి. ఈ పత్రాలన్నీ తీసుకొని వెళ్తే మీకు కేవలం 10 నిమిషాలలో ప్రక్రియ పూర్తి అవుతుంది.

# పించన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపి చిన్ని

విజయవాడ

విజయవాడ రాణిగారితోటలో ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులకు ఫించన్ సొమ్ము అందజేసారు. కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా అత్యధికంగా ఫించన్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. చంద్రబాబు అధికారంలోకి రాగానే విడతల వారీగా కాకుండా ఒకేసారి పెంచి ఎన్నికల్లో ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారని అన్నారు.

# సింహాచలం ఘటన బాధిత కుటుంబాలను పరామర్శించిన వైఎస్ జగన్

విశాఖపట్నం

సింహాచలంలో జరిగిన ప్రమాదంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహ న్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. విశాఖపట్నం జిల్లా సింహాచలంలో గోడ కూలి మరణించిన వారి కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రస్తుత ప్రభుత్వ తీరుపై, ముఖ్యంగా చందనోత్సవం ఏర్పాట్లపై ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు.పర్యటన అనంతరం మీడియాతో మాట్లాడిన జగన్, ఈ దురదృష్టకర సంఘటనలో ఏడుగు రు ప్రాణాలు కోల్పోవడం, అందులో నూ ఒకే కుటుంబానికి చెందిన నలు గురు ఉండటం అత్యంత బాధాకర మని అన్నారు.మృతుల కుటుంబా లకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. లక్షలాది మంది భక్తులు వస్తారని తెలిసినా, ప్రభు త్వం చందనోత్సవానికి కనీస ఏర్పా ట్లు చేయడంలో విఫలమైందని, భక్తులకు సౌకర్యాలు కూడా కల్పించలేదని ఆయన ఆరోపించారు.

# బెట్టింగ్ భూతానికి యువకుడి బలి

మేడ్చల్

అప్పులు చేసి ఆన్లైన్లో క్రికెట్ బెట్టింగ్కు పాల్పడగా..డబ్బులు పోవడంతో మనస్థాపంతో చెందిన యువ కుడు ఉరివేసుకుని ఆత్మహత్య పాల్పడ్డాడు. ఈ ఘటన మేడ్చల్ పోలీస్టేషన్ పరిధిలోని గౌడవెల్లి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ యాదగిరి రెండో కుమారుడు రాహుల్ (24) ఇంటర్ వరకు చదివి ఓ కంపెనీలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. మద్యం తాగడం, ఆన్లైన్ బెట్టిం గ్లకు అలవాటు పడిన రాహుల్ అలియాస్ సన్నీ కొన్ని రోజులుగా అప్పులు చేసి ఐపీఎల్ బెట్టింగ్లో డబ్బులు పెట్టగా నష్టం వచ్చింది. దీంతో రూ.4 లక్షల వరకు అప్పులు అయ్యాయి. దీంతో తీవ్ర ఆందోళనకు గురైన రాహుల్ రాత్రి ఇంట్లో పై పోర్షన్లోని తన గదిలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విష యాన్ని కుటుంబీకులు గమనించి కన్నీరుమున్నీరయ్యారు.

# వైసీపీ ఖేల్ ఖతమ్... దుకాణ్ బందేనా

గుంటూరు, మే1,

ఏపీలో ఒక్కొక్కటిగా మున్సిపల్ కార్పొరేషన్లన్నీ కూటమి ఖాతాలోకి చేరుతున్నాయి. వైసీపీ కైవసం చేసుకున్న మేయర్ పీఠాలన్నింటిని కూటమి దక్కించేందుకు వ్యూహాలకు పదును పెడుతోంది. కొద్ది రోజుల క్రితం విశాఖ మేయర్ పీఠాన్ని దక్కించుకున్న కూటమి..తాజాగా గుంటూరు నగరపాలక సంస్థను కైవసం చేసుకుంది.ఈ రెండింటితో పాటు ఇప్పటికే నెల్లూరు, ఒంగోలు, గుంటూరు, ఏలూరు, జగ్గయ్యపేట, విజయవాడ మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో వైసీపీ కార్పొరేటర్లు, కౌన్సిలర్లంతా టీడీపీ–జనసేన– బీజేపీలో చేరుతుండటంతో మెజారిటీ కోల్పోయిన ఆయా స్థానిక సంస్థల్లో వైసీపీ అధికారం కోల్పోతోంది. వైసీపీలో అసంతృప్తితో రగిలిపోతున్న కార్పొరేటర్లు, వ్యాపార అవసరాలకోసం కొందరు, తమ డివిజన్లలో అభివృద్ధి పనులు చేయించుకోడానికి కొందరు, వచ్చే కార్పొరేషన్, మున్సిపాలిటీ ఎన్నికల్లో ఇప్పటి నుంచే సీటు రిజర్వేషన్కు కొందరు..ఇలా ఎవరికి వారు తమ తమ అవసరాల కోసం పార్టీలు మారారు.దీంతో వైసీపీకి మెజార్టీ తగ్గిపోవడంతో కూటమి నేతలు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి వారిని ఓడిస్తున్నారు. విజయవాడ తప్పించి మిగతా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో కూటమి అధికారం సొంతం చేసుకుంది. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్లో కూడా త్వరలో అవిశ్వాసం పెట్టే అవకాశం ఉందన్న చర్చ రాజకీయవర్గాల్లో సాగుతోంది.రాష్ట్రంలో వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు తమకు ఎలాంటి అధికారాలు లేకుండా చేశారని ఆ పార్టీ కార్పొరేటర్లు అంటున్నారట. ఆయా మున్సిపాలిటీల్లో ఛైర్మన్లు, కార్పొరేషన్లలో మేయర్లు వైసీపీకి అనుకూలంగా పనిచేశారే తప్ప ప్రజాప్రతినిధులుగా పనిచేయలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వార్డుల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని పలుమార్లు వినతులు ఇచ్చినా మేయర్లు, మున్సిపల్ ఛైర్మన్లు పట్టించుకోలేదని..దాంతో ప్రజల దృష్టిలో తాము చులకనైపోయినట్లు వైసీపీ కార్పొరేటర్లు వాపోతున్నారట.ఇలాంటి పరిస్థితుల్లో సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ చిత్తుగా ఓడిపోవడంతో ఏ జిల్లాలోనూ కనీస మెజార్టీ లేకపోవడంతో కూటమికి అన్ని విధాలుగా పైచేయి లభించింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతే రహదారులు, మంచినీటి సమస్య, డ్రైనేజి ఇతర మౌలిక సదుపాయాలు వంటి సమస్యలన్నింటినీ పరిష్కరించే ప్రయత్నం చేయడంతో ప్రజల్లో సానుకూలత పెరిగిందని టాక్.వైసీపీ అధికారం కోల్పోవడంతో వైసీపీ మేయర్లంతా ఉత్సవ విగ్రహాల్లా మిగిలిపోయారట. అప్పటికే అసంతృప్తితో ఉన్న కార్పొరేటర్లను కూటమి పార్టీలు ఆహ్వానించాయి. దీంతో ఎవరి అవసరం కోసం వారు ఆయా పార్టీల్లో చేరిపోయారు. మెజార్టీ పెరిగిన కూటమి పార్టీలు ఆయా కార్పొరేషన్లలో మేయర్లపై అవిశ్వాసం పెట్టించారు. వైసీపీ ఓడిపోవడంతో ప్రధాన మున్సిపల్ కార్పొరేషన్లన్నీ కూటమి పార్టీల చేతుల్లోకి వెళ్లిపోయాయి.వారం–పది రోజుల వ్యవధిలోనే వైసీపీకి చెందిన ఉఎఓఅ, గుంటూరు కార్పొరేషన్ మేయర్ పీఠాలు కూటమిఖాతాలోకి చేరిపోయాయి. గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్లో వైసీపీకి చెందిన మేయర్ గొలగాని హరివెంకట కుమారిపై ఏప్రిల్ 19న ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. మొత్తం 111 మంది సభ్యులు కలిగిన కౌన్సిల్లో కూటమికి 2/3 వంతు ఆధిక్యం దక్కడంతో అవిశ్వాస తీర్మానం నెగ్గి మేయర్ పదవీచ్యుతులయ్యారు.మేయర్ ఎన్నికను వైసీపీ బహిష్కరించడంతో ఉఎఓఅ మేయర్ గా కూటమి అభ్యర్థి పిలా శ్రీనివాస్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో రాష్ట్రంలోనే అతి పెద్ద కార్పొరేషన్ ఇప్పుడు కూటమి ఖాతాలోకి చేరింది. ఇదిలా ఉంటే ఇక గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కూడా కూటమి ఖాతాలో చేరింది. గుంటూరు నగరపాలక సంస్థ మేయర్ మనోహర్ నాయుడు తన పదవికి రాజీనామా చేశారు. దాంతో గుంటూరు మేయర్గా కూటమి అభ్యర్థి కోవెలమూడి రవీంద్ర గెలుపొందరు. నిన్నటి వరకు ఏ పార్టీ అభ్యర్థి కూడా పోటీ చేయకపోవడంతో అంతా ఏకగ్రీవం అనుకున్నారు. అయితే సోమవారం ఉదయం వైసీపీ నుంచి అచ్చాల వెంకటరెడ్డి పోటిలో నిలిచారు. దీంతో ఎన్నిక జరగ్గా. కూటమి అభ్యర్థి కోవెలమూడి రవీంద్ర విజయం సాధించారు.ఏపీలోని వైసీపీ మేయర్ పీఠాలన్నీ కూటమిలోకి వచ్చి చేరుతుండడంతో..ఆయా కార్పొరేషన్లలో విపక్ష వైసీపీ పని అయిపోయిందన్న టాక్ ఏపీ రాజకీయవర్గాల్లో విన్పిస్తోంది. రాబోయే మరిన్ని మేయర్ పీఠాలను తనలో కలిపేసుకునేందుకు కూటమి పావులు కదుపుతుందన్న చర్చ జరుగుతోంది. ఒక్కో కార్పొరేషన్ చేజారిపోతుండడంతో..వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు ఇక రాబోయే కాలమంతా గడ్డుకాలమే ఎదురుకానుందన్న టాక్ పొలిటికల్ సర్కిల్స్ లో జరుగుతోంది. కూటమి పవర్ ను తట్టుకోవడం అంత సులభమైన పనికాదని..అందుకు జగన్ చాలా కసరత్తు చేయాల్సి ఉంటుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# బాలరాజు విశ్వరూపం

ఏలూరు, మే 1,

ఆంధ్రప్రదేశ్ జీవనాడిగా చెప్పుకునే ప్రాజెక్టు రూపుదిద్దుకుంటున్న నియోజకవర్గం పోలవరం. 2024 ఎన్నికల్లో ఊహించని విధంగా ఇక్కడ జనసేన జెండా ఎగిరింది. సరైన క్యాడర్ లేకపోయినా.. నడిపించే నాయకులు లేకున్నా? కూటమి వేవ్లో, టిడిపి సహకారంతో జనసేన తరపున గెలిచారు చిర్రి బాలరాజు. ఎన్నికలకు అవసరమైన నిధులు సమకూరే వరకు, ఫలితాలు వచ్చే వరకు అందరితో సఖ్యతగా ఉన్నట్టు వ్యవహరించిన బాలరాజు గెలిచాక మాత్రం విశ్వరూపం ప్రదర్శిస్తున్నారట. సొంతగా జట్టును పెట్టుకుని ప్రతి పనికీ పర్సంటేజ్ ఫిక్స్ చేసి వసూలు చేస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. రాజకీయ దూరాలోచనతో కాకుండా?. దీపముండగానే ఇల్లు చక్కబెట్టుకొవాలన్న తపన ఆయనలో కనిపిస్తోందని చెప్పుకుంటున్నారు స్థానికంగా. మద్యం షాపుల నుంచి ఇసుక అక్రమ రవాణా వరకు.. పోలవరం నిర్వాసితులకు పరిహారం అందించడం నుంచి అభివృద్ధి పనుల్లో పర్సంటేజీలదాకా?అన్నింట్లోనూ తన వాటా తనకు చేరేలా ఎమ్మెల్యే జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు కథలు కథలుగా చెప్పుకుంటున్నారు. ముఖ్యంగా పోలవరం నియోకవర్గంలో విలీనమైన వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో ఎమ్మెల్యే అనుచరగణం హంగామా ఎక్కువైనట్టు తెలుస్తోంది.పోలవరం ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులకు ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన నష్టపరిహారం మీద కన్నేశారట కుక్కునూరు మండలంలోని ఎమ్మెల్యే మనుషులు. బిల్లులు చెల్లించాలన్నా, నష్టపరిహారం అకౌంట్లో జమకావాలన్నా తమకు పర్సెంటేజ్ ఇవ్వాల్సిందేనని తెగేసి చెబుతున్నట్టు సమాచారం. అవగాహన కుదరడంతో? అధికార యంత్రాంగం సైతం అక్కడ మండల స్థాయి నాయకుల మాటకే ప్రాధాన్యం ఇస్తోందని, నష్టపరిహారం అకౌంట్లలో పడాలంటే ముందు ఫలానా వాళ్ళని కలవమని సూచిస్తున్నారని ప్రచారం జరుగుతోంది. విలీన మండలాలతోపాటు నియోజకవర్గంలోని మిగతా చోట్ల ఇదే తంతు కొనసాగుతున్న సమయంలోనే?పోలవరం నిర్వాసితులను దళారులు దోచేస్తున్నారంటూ ఎమ్మెల్యే మాట్లాడ్డం కామెడీగా ఉందంటూ తెలుగుదేశం నేతలే చెవులు కొరుక్కుంటున్నారట. తమకి దక్కాల్సిన సీటును పొత్తులో త్యాగం చేసి దగ్గరుండి గెలిపిస్తే.. చివరికి మమ్మల్నే దగ్గరికి రానివ్వడంలేదనేది మిగతా మండలాల టీడీపీ నాయకుల బాధగా తెలుస్తోంది. అవకాశం వచ్చింది బాగుపడటానికేగాని బాగోగులు తెలుసుకోడానికి కాదన్నట్టు ఎమ్మెల్యే అండ్ గ్యాంగ్ తయారయ్యారంటూ సీరియస్గా ఉన్నారట తెలుగు తమ్ముళ్లు. అధికారిక కార్యక్రమాల్లో కలసి ఎమ్మెల్యేకి ఏదన్నా చెప్పుకుందామనుకుంటే? అసలు ఆహ్వానాలే అందట్లేదట. కలిసొచ్చిన అదృష్టాన్ని విచ్చలవిడిగా వాడేద్దామనుకుంటున్న జనసేన ఎమ్మెల్యే అండ్కో ఇప్పుడు టీడీపీ లీడర్స్ని పక్కకు నెట్టేసి? అధికార యంత్రాంగాన్ని చేతిలో పెట్టుకుని కథ నడిపించేస్తున్నారట. ప్రాజెక్ట్ నిర్వాసితులకు చెందాల్సిన భూములను తక్కువ రేట్లకు లీజుకు తీసుకున్నవారి విషయంలో సెటిల్మెంట్లు చేయడం ఒక ఎత్తైతే.. ఎమ్మెల్యే అనుచరవర్గం చెప్పింది చెప్పినట్టు చేస్తున్న కొందరు అధికారులు? వేం నిండా మునిగిపోతున్నామని వాపోతున్నా పట్టించుకునేవారే లేరట. ఎవరన్నా కాదు కూడదని అంటే? బెదిరిస్తున్నట్టు సమాచారం.ఇటీవల ఎమ్మెల్యే అనుచరవర్గం జీలుగుమిల్లి ఇంఛార్జి ఎమ్మార్వోని అడ్డుపెట్టుకుని ప్రభుత్వ భూములను కొట్టేశారన్న ఫిర్యాదు అందింది. దానిపై విచారణ జరిపిన ఉన్నతాధికారులు చివరికి ఇన్చార్జి ఎమ్మార్వోని సస్పెండ్ చేశారు. దీంతో ఎమ్మెల్యే అనుచరుల ధనదాహానికి తామెక్కడ బలవుతామోనన్న టెన్షన్ పెరుగుతోందట అధికారుల్లో. మొత్తానికి పోలవరం జనసేన ఎమ్మెల్యే?. కలిసొచ్చిన అదృష్టాన్ని?.. బాగా? గట్టిగానే?. సద్వినియోగం చేసుకుంటున్నారన్న చర్చ నడుస్తోంది పోలవరంలో. నిత్యం జనంలో ఉండి మిగతా నేతలకు ఆదర్శంగా నిలబడండంటూ జనసేన అధినేత ఇచ్చిన పిలుపును పోలవరం నేతలు కాస్త తేడాగా అర్థం చేసుకున్నారంటూ సెటైర్స్ పడుతున్నాయి. ఏం డేరింగ్ బిజినెస్ గురూ? అంటూ ఎకసెక్కాలాడుతున్నా పట్టించుకునే స్థితిలో లేరట పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.

# ఆస్కార్ అవార్డ్ అందుకున్న తొలి భారతీయుడు,సినీ దర్శకుడు, భారతరత్న సత్యజిత్ రే

## -నేడు ఆయన జయంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

ఆస్కార్ అవార్డ్ అందుకున్న తొలి భారతీయుడు సత్యజిత్ రాయ్ భారతదేశంలోని బెంగాల్ రాష్ట్రానికి చెందిన సినీ దర్శకుడు, రచయిత. ఆతను ప్రపంచ సినిమాలో 20వ శతాబ్దపు ఉత్తమ దర్శకుల్లో ఒకడుగా పేరు గడించాడు. కలకత్తాలో బెంగాలీ కళాకారుల కుటుంబములో మే 2,1921 న జన్మించిన సత్యజిత్ రాయ్ కలకత్తా ప్రెసిడెన్సీ కాలేజీలోనూ, రవీంద్రనాథ్ టాగోర్ స్థాపించిన శాంతినికేతన్ లోని విశ్వభారతి విద్యాలయము లోనూ చదివాడు. వ్యాపార కళాకారునిగా కెరీర్ ప్రారంబించిన రాయ్, లండన్ లో ఫ్రెంచి నిర్మాత జాన్ రెన్వాను కలిసాక, ఇటాలియన్ “నియోరియలిస్టు” సినిమా బైసికిల్ థీవ్స్ తరువాత సినిమాలు తీయడంపై ఆసక్తి పెంచుకున్నాడు.

రాయ్ సినిమాలు, లఘు చిత్రాలు, డాక్యుమెంటరీలు కలిపి మొత్తము ముప్పై ఏడు చిత్రాలకు దర్శకత్వము వహించాడు. ఆయన మొదటి సినిమా పథేర్ పాంచాలీ, కేన్స్ చలనచిత్రోత్సవములో 11 అంతర్జాతీయ బహుమతులు గెలుచుకుంది. ఆయనకి దర్శకత్వమే కాక, సినిమా తీయడంలోని ఇతర విభాగాల పట్ల కూడా మంచి పట్టు ఉంది. తన సినిమాలో చాలా వాటికి స్క్రీన్ ప్లే (కథాగమనము), కేస్టింగ్ (నట సారథ్యము), సంగీతము, సినిమాటోగ్రఫీ, కళా దర్శకత్వము, కూర్పు, పబ్లిసిటీ డిజైన్ చేసుకోవడము - వంటివి కూడా ఆయనే చూసుకునేవాడు. సినిమాలు తీయడమే కాక రాయ్ ఎన్నో పుస్తకాలు, వ్యాసాలు కూడా రాసాడు. అలాగే, ఆయన ప్రచురణ కర్త కూడా. బెంగాలీ పిల్లల పత్రిక “సందేశ్”ను చాలా ఏళ్ళు నిర్వహించాడు. అనేక అవార్డులు పుచ్చుకున్న రాయ్ 1992 లో ఆస్కార్ కూడా అందుకున్నాడు.

1992లో, అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్స్ (ఆస్కార్) సత్యజిత్ రాయ్కి అకాడమీ గౌరవ పురస్కారం (ఆస్కార్ అవార్డు) అందించారు. గౌరవ ఆస్కార్ పురస్కాన్ని అందుకున్న తొలి భారతీయునిగానూ, ఆపైన భారతరత్న పురస్కారం పొందిన తొలి చలనచిత్ర రంగప్రముఖునిగానూ నిలిచారు. తాను మరణించేందుకు 23 రోజుల ముందు ఆ పురస్కారాన్ని స్వీకరించి, తన చలనచిత్ర జీవితంలో ఇది అత్యంత గొప్ప విజయంగా ప్రకటించారు.ఏప్రిల్ 23 1992 కొలకత్తా లో మరణించాడు.

# భూభారతి భేటీలో పెట్రోల్ పోసుకున్నరైతు

సూర్యాపేట చింతలపాలెం మండలంలో భూభారతి సమావేశం జరుగుతుండగా తన భూమిని వేరే వ్యక్తులకి పట్టా చేస్తున్నారని ఆవేదనతో రెవెన్యూ అధికారుల ముందు పెట్రోల్ పోసుకున్న నాగరాజు అనే రైతు.....రైతు నాగరాజు మాట్లాడుతూ... తన తాత పేరుతో ఉన్న భూమిని కొందరు వ్యక్తులు దొండపాడు శివారిలో 187, సర్వే నెంబర్ లో ఉన్న తన భూమిని ఏడెకరాలు.. 290 లో 5 ఎకరాలు కొనుగోలు చేయగా.. పాత పానీలో కానీ, రికార్డులలో అన్నిట్లో కూడా తమ పేరే ఉందని కానీ అక్రమార్కులకు రెవెన్యూ అధికారులు కొమ్ముకాస్తూ తన భూమిని వారికి ఇవ్వకుండా ఏరో వారికి రాసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు... అంతేకాకుండా భూమిని కూడా కబ్జా చేయడం జరిగిందని తెలిపారు... ఎన్నిసార్లు ఆఫీస్ చుట్టూ తిరిగినా గాని ఎవరూ పట్టించుకోవడంలేదని.. ఇటీవల తమ భూమి కబ్జాకు గురైందని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా గాని స్పందించకపోవడంతో నేడు భూభారతి సమావేశంలో తనకు న్యాయం జరగాలంటూ ఆత్మహత్యాయత్నం చేశారని తెలిపారు..


# కర్రె గుట్టపై జాతీయ జెండా ఎగురవేసిన భద్రతా బలగాలు

ములుగు తెలంగాణ ఛత్తీస్ ఘడ్ సరిహద్దులోని కర్రె గుట్టపై మావోయిస్ట్ స్థావరాలను లక్ష్యంగా చేసుకుని భారీ ఆపరేషన్ నిర్వహించిన భద్రత బలగాలు బుధవారం రాత్రికి .రెండు కొండలను స్వాధీనం చేసుకున్నాయి. మూడో కొండపై హెలికాప్టర్ సహాయంతో బలగాలను దించారు. 5వేల అడుగుల ఎత్తులో 100 కిలోమీటర్ల పొడవు ఉన్న ఈ కర్రెగుట్ట పై భద్రత దళాలు మావోయిస్టులు అమర్చిన 150 ఐఈడీ బాంబులను నిర్వీర్యం చేశాయి. 24 వేల మంది బలగాలతో మావోయిస్ట్ కీలక నేతలు హిడ్మా, దామోదర్ లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారు.. ఆ క్రమంలో గుట్టపై జాతీయ జెండా ఎగురవేసిన దృశ్యాలు విడుదల చేశారు

# గోదావరి జిల్లాలపై కమలం గురి

భీమవరం, మే 1 )

ఇద్దరు సీనియర్ నేతలకు బిజెపి హైకమాండ్ ఇచ్చిన గుర్తింపు ఇది. ఇది భీమవరానికి ఒక గర్వకారణమైన రోజు అని అక్కడి ప్రజలు చెబుతున్నారు.గత కొన్నేళ్లలో భీమవరం ఆర్థికంగా చాలా ఉచ్చస్థితికి చేరుకుంది. అక్కడి రాజులు ఏం చెబితే అది ఢిల్లీ స్థాయిలో జరిగిపోవాల్సిందే. వాళ్ల పలుకుబడి ఆరేంజ్కు వెళ్ళిపోయింది. క్షత్రియ సామాజిక వర్గానికి చెందిన కృష్ణంరాజు బిజెపి నుంచి ఎంపీగా కేంద్రమంత్రిగా పనిచేశారు. ఆ సమయంలోనే భీమవరం రాజులు బిజెపికి దగ్గరయ్యారు. కృష్ణంరాజు తమ్ముడు కొడుకు ప్రభాస్ బాహుబలితో జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నాక ప్రధాని మోదీ ఆయనను పిలిచి మరీ అభినందించారు. భీమవరం ప్రాంత రాజుల పలుకుబడి గుర్తించిన ప్రధాని మోదీ ఎలాగైనా ఆంధ్రప్రదేశ్లో బలపడాలని చూస్తున్న బిజెపికి క్షత్రియ సామాజిక వర్గాన్ని ఒక అవకాశంగా చూపించారు అంటారు.ఏపీలో బలమైన చౌదరి, రెడ్డి, కాపు సామాజిక వర్గాలు పార్టీలపరంగా విడిపోయి ఉన్నాయి. వారిలాగే అర్థికంగా రాజకీయంగా పలుకుబడి ఉన్న క్షత్రియ సామాజిక వర్గాన్ని బీజేపీ వైపు ఆకర్షించే పనిలో కమలనాథులు పావులు కదిపారు. అందుకే భీమవరం రాజులు అల్లూరి



సీతారామరాజు విగ్రహాన్ని భీమవరంలో ప్రతిష్టిస్తే ఏకంగా ప్రధాని మోదీనే ఆ కార్యక్రమానికి హాజరయ్యారు. తర్వాత 2024 ఎన్నికలు వచ్చేసరికి కావాలని కూటమిలో పట్టుబట్టి మరీ నర్సాపురం ఎంపీ సీటును సాధించుకున్నారు. అక్కడ నుంచి క్షత్రియ సామాజిక వర్గానికి చెందిన శ్రీనివాస వర్మను పోటీలో నిలబెట్టి గెలిపించి కేంద్రమంత్రిని చేశారుబిజెపికి అగ్రవర్ణాల పార్టీగా ఒక పేరు ఉంది. దాన్ని చెరిపేసుకోవడానికి అన్నట్టు బీసీ సామాజిక వర్గానికి చెందిన పాక సత్యనారాయణను హఠాత్తుగా ఎంపీని చేసింది బిజెపి. విజయసాయి రెడ్డి రాజీనామా చేశాక ఖాళీ అయిన స్థానాన్ని టిడిపి జనసేనతో పోటీ పడి మరీ దక్కించుకున్న బిజెపి పార్టీకి ఎప్పటి నుంచో కట్టుబడి ఉన్న వ్యక్తిగా పేరు ఉన్న పాకా సత్యనారాయణకు ఆ పదవి కట్టబెట్టింది. దీంతో ఒకే పట్టణానికి చెందిన ఇద్దరు వ్యక్తులకు ఎంపీ పదవులు ఇచ్చిన పార్టీగా భీమవరం పరిసర ప్రాంతాల్లో గుర్తింపు తెచ్చుకునే ప్రయత్నంలో బిజెపి ఉంది. అలాగే క్షత్రియ బీసీ వర్గాలకు చెందిన వ్యక్తులకు కీలక పదవులు ఇచ్చామని ప్రచారం కూడా చేసుకుంటుంది. వీళ్ళు మాత్రమే కాదు కాపు సామాజిక వర్గానికి చెందిన సోము వీర్రాజుకు ఎమ్మెల్సీ ఇవ్వడం ద్వారా ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని మరొక బలమైన సామాజిక వర్గాన్ని కూడా దగ్గర చేసుకునే ప్రయత్నంలో బిజెపి నేతలు తలమునకలై ఉన్నారు.ఈ లెక్కలన్నీ పక్కన పెడితే ఒకే పట్టణానికి చెందిన ఇద్దరు నేతలకు ఒకే పార్టీ ఎంపీ సీట్లు ఇవ్వడం ఏపీలో హాట్ టాపిక్ అయింది. మరి ఆ ఇద్దరు కీలక నేతలు భీమవరానికి కేంద్రం నుంచి ఎలాంటి తాయిలాలు సాధించుకు వస్తారో చూడాలి.

# భారత్ కు బిగ్ రిలీఫ్

న్యూఢిల్లీ, మ 1,

అమెరికా భారత్‌పై విధించిన 26శాతం సుంకాలు తగ్గనున్నాయా..? గుడ్ న్యూస్ రానుందా..? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఇందుకు సంబంధించి రెండు దేశాల మధ్య త్వరలోనే డీల్ కూడా కుదిరే అవకాశాలు ఉన్నాయి. అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఇదే హింట్ ఇచ్చారు. భారత్‌తో త్వరలోనే వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. వందరోజుల పాలన పూర్తైన సందర్భంగా వైట్ హౌస్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఒప్పందాన్ని ప్రస్తావించారు ట్రంప్. భారత్‌తో టారిఫ్ చర్చలు జరుగుతున్నాయని.. ఇటీవల ప్రధాని మోదీ అమెరికాకు వచ్చిన సమయంలో సుంకాలపై ఒక ఒప్పందం చేసుకోవాలని నిర్ణయించామని తెలిపారు. త్వరలోనే అది కార్యరూపం దాలుస్తుందని భావిస్తున్నా అంటూ ట్రంప్ పేర్కొన్నారు.భారత్‌తో డీల్‌పై అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ మాట్లాడుతూ.. రెండు దేశాల మధ్య టారిఫ్ చర్చల్లో పురోగతి కనిపిస్తోందన్నారు. దీనిపై త్వరలో ఢిల్లీ ఒక ప్రకటన చేసే అవకాశం ఉందని తెలిపారు. ఇండియా లాంటి సానుకూలమైన దేశాలతో చర్చలు జరపడం సులభమన్నారు. అమెరికా వాణిజ్య కార్యదర్శి హోవార్డ్ లుట్నిక్ ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ.. తమ దగ్గర ఒక వాణిజ్య ఒప్పందం ఉందని, కానీ దానికి ఆ దేశ ప్రధాని, పార్లమెంటు ఆమోదం తెలపాలన్నారు. అయితే, అది భారత్‌తోనే అయి ఉండొచ్చని తెలుస్తోంది.ఇటీవల ట్రంప్ ప్రపంచ దేశాలపై టారిఫ్‌ల మోత మోగించారు. అనంతరం 90 రోజుల పాటు ఈ సుంకాల అమలుకు అమెరికా విరామం ప్రకటించింది. ట్రంప్ విధించిన సుంకాలపై .. చాలా దేశాలు ప్రతీకార చర్యలకు సైతం దిగాయి. అయితే, భారత్ మాత్రం భిన్నంగా ఆలోచించి.. ప్రతి సుంకాలకు బదులుగా అగ్రరాజ్యంతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడంపై దృష్టి సారించి.. సఫలీకృతమైంది. ఇటీవల ప్రధాని మోదీ అమెరికా పర్యటన సందర్భంగా ఇరుదేశాల మధ్య వాణిజ్య ఒప్పందానికి అడుగులు పడ్డాయి. ఇరు దేశాల ప్రయోజనాలు.. పరిస్థితులకు అనుగుణంగా ఒప్పందం చేసుకునేలా దేశాధినేతలు అంగీకారం తెలిపారు. ఇదే సమయంలో సుంకాలపై కూడా చర్చలు తుది దశకు వచ్చినట్లు తెలుస్తోంది.

# ప్రిన్సిపాల్ జై కిషన్ ఓజో కు పదోన్నతి.

## విద్యా కమిషన్ చే ప్రొఫెసర్ గా ఉత్తర్వులు జారీ.

## ఘనంగా సన్మానించిన అధ్యాపకులు.

గోదావరిఖని :

గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జై కిసాన్ ఓజో కు కళాశాల విద్యా కమిషనర్ ఏ. దేవసేన

ప్రిన్సిపాల్ కు పదోన్నతి కలిగిస్తూ మంగళవారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కు 19-6-2019 వర్తింప చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు.2008 ప్రిన్సిపాల్ మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫిజిక్స్ అధ్యాపకునిగా బాధ్యతలు తీసుకున్నారు. ప్రిన్సిపాల్ జై కిషన్ ఓజో అంచలంచలుగా ఎదుగుతు ప్రొఫెసర్ గా ప్రదోన్నతి పొందారు

# ఎరుపెక్కిన ఏదులాపురం...

## ఎర్రజెండాల రెపరెపల నడుమ ఘనంగా

## మేడే 139 వ వేడుకలు

వరంగల్ మే 1,

వరంగల్ క్రాస్ రోడ్ డివిఆర్ సర్కిల్లో సిపిఐ జెండాను సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ఆవిష్కరించారు. 500 ద్విచక్ర వాహనాలతో భారీగా ర్యాలీ జరిగింది. శ్రీరామ్ నగర్ నుంచి ప్రారంభమై వరంగల్ క్రాస్ రోడ్, ఆటోనగర్ ,ఏదులాపురం స్టేజి, ఆదిత్య నగర్, ఎదులాపురం ,తాళ్ళేని తండా ,సత్యనారాయణపురం, ఇందిరమ్మ కాలనీ నాయుడుపేటలలో డీజె శబ్దాల నడుమ ఎర్రని జెండాల రెపరెపలతో అట్టహాసంగా సాగింది.

# స్టీల్ ప్లాంట్ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం

విశాఖపట్నం

మే డే స్ఫూర్తితో విశాఖ స్టీల్ ప్లాంట్ ను రక్షించుకోడానికి పోరాటాన్ని మరింత ఉధృతం చేద్దామని రాష్ట్ర సిఐటియు ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు పిలుపునిచ్చారు.స్టీల్ సిఐటియు ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ ప్రధాన పరిపాలన భవనం ఎదుట స్టీల్ సిఐటియు కార్యకర్తలు మేడే కవాతు ను నిర్వహించారు. మేడే పతాకాన్ని సిహెచ్ నర్సింగరావు ఆవిష్కరించారు.అనంతరం మేడే సభలో సిహెచ్ నర్సింగరావు మాట్లా డుతూ పెట్టుబడిదారి ఆర్థిక విధా నాలను ద్వారా ప్రపంచ ఆర్థిక సంక్షో భం రోజురోజుకీ మరింత తీవ్రమవుతోందని ఆయన అన్నారు. దీని ఫలి తంగానే అనేక పరిశ్రమలు మూత బడుతున్నాయని ఉద్యో గాలు కోల్పోయి నిరుద్యోగం పెరిగి,ఆర్థిక అసమానతలు పెరిగి తద్వారా తీవ్రవాదం, అరాచకాలు పెరుగు తున్నాయని ఆయన వివరించారు. అదేవిధంగా నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పని ప్రదేశాలలో కార్మికులను కట్టు బానిసలుగా చేయడానికి కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా అమలులోకి తీసుకు వస్తున్నారని ఆయన వివరించారు. దీనికి వ్యతిరేకంగా మే 20 జరుగుతున్న దేశవ్యాప్తపు సమ్మెను జయప్రదం చేయాలని ఆయన పిలుపుని చ్చారు.

======================

# అమరావతికి నిధులు ఎలా



విజయవాడ, మే 1

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనులను రూ. 77,249.15 వేల కోట్లు అంచనాతో చేపట్టినట్లుగా ప్రభుత్వం చెబుతోంది.ఒకవైపు లోటు బడ్జెట్.. మరోవైపు అప్పుల భారం ఉన్నప్పటికీ రాజధాని నిర్మాణ పనులు పూర్తి చేస్తామంటోంది.మరి ఇన్ని వేల కోట్ల రూపాయల నిధులు ఏపీ ప్రభుత్వం ఎక్కడి నుంచి తెస్తుంది?అమరావతి నిర్మాణ పనులకు నిధులు ఎక్కడి నుంచి వస్తాయి?నిధులు ఎలా తెస్తున్నామని ప్రభుత్వం చెబుతోంది?ఇప్పుడు చేపట్టనున్న అమరావతి పునర్నిర్మాణ పనులలో భాగంగా మొత్తం 100 పనులను రూ.77,249 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్నట్లుగా రాష్ట్ర మంత్రి నారాయణ చెప్పారు."వరల్డ్ బ్యాంకు, ఏడీబీ చెరో రూ. 6,700 కోట్లు చొప్పున రూ.13,400 కోట్లు ఇచ్చేందుకు అంగీకరించాయి. కేఎఫ్‌డబ్ల్యూ బ్యాంకు రూ. 5వేల కోట్లు ఇస్తోంది" అని వివరించారు.వరల్డ్ బ్యాంకు, ఏడీబీ నుంచి వచ్చిన మొత్తంతో పాటు కేంద్ర ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్ కలుపుకొని ఈ ఏడాది ఏప్రిల్ 1న రూ.4,285 కోట్లు ఏపీకి అందాయని ప్రభుత్వ సీనియర్ అధికారి ఒకరు చెప్పారు.ఇవి కాకుండా హడ్కో నుంచి రూ.11వేల కోట్లు రుణంగా తీసుకోనుంది ఏపీ ప్రభుత్వం. ఇందుకు సంబంధించి సమ్మతి లేఖ (లెటర్ ఆఫ్ కన్సెంట్)ను తమ ప్రభుత్వం అందించిందని చెప్పారు నారాయణ.'బ్యాంకులు, ఫండింగ్ ఏజెన్సీల నుంచి తీసుకోగా.. మిగిలిన నిధులను భూములు మార్ట్‌గేజ్ చేయడం, విక్రయాలు, లీజుకు ఇవ్వడం ద్వారా సేకరించబోతున్నాం" అని నారాయణ చెప్పారు.వరల్డ్ బ్యాంకు, ఏడీబీ నుంచి వస్తున్న రుణ భారం పరోక్షంగానో, ప్రత్యక్షంగానో ఏపీ ప్రజలపై పడే వీలుందని విజయవాడకు చెందిన ఆర్థిక శాస్త్ర నిపుణుడు ఒకరు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తన బ్యాలెన్స్ షీట్‌లోకి ఈ రుణాలను తీసుకుంటేనే ఏపీ భారం తగ్గుతుందని వివరించారు.అలాగే, 'మల్టీలేటరల్ లోన్ అసిస్టెన్స్' పేరుతో అమరావతి నిర్మాణానికి అప్పులు ఇస్తున్నామని చెబుతోంది కేంద్ర ప్రభుత్వం. వివిధ సంస్థలు లేదా బ్యాంకుల నుంచి ఈ రుణాలు ఏపీకి అందనున్నాయి.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధాని అవసరాన్ని గుర్తించి, మల్టీలేటరల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీల ద్వారా ప్రత్యేక ఆర్థిక సాయం అందేందుకు ఏర్పాట్లు చేస్తాం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.15 వేల కోట్లు సమకూరుస్తాం. వచ్చే సంవత్సరాల్లోనూ అదనపు నిధులు సమకూరుస్తాం' అని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు.ఈ రూ.15 వేల కోట్లు గ్రాంటా, లేక రుణమా అనేది ఆ ప్రకటనలో స్పష్టత ఇవ్వలేదు. కానీ, ఆ రూ.15 వేల కోట్లతో పాటు చాలా వరకూ రుణాలు, రాష్ట్ర ప్రభుత్వానికి అందేలా కేంద్రం ఫెసిలిటేట్ చేస్తుందని, వాటితో పాటుగా కొంత గ్రాంటు కూడా ఉంటుందని తర్వాతి పరిణామాల్లో పలు ప్రకటనల ద్వారా స్థూలంగా తేలింది.ఏపీ పునర్విభజన చట్టం సెక్షన్ 94(3) ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణానికి అవసరమైన సాయాన్ని కేంద్ర ప్రభుత్వం అందించాలనే నిబంధన ఉంది.ప్రకారం, ఇప్పటివరకు "స్పెషల్ అసిస్టెన్స్ (గ్రాంట్లు)" రూపంలో ఏపీ రాజధాని ప్రాంతంలో అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి రూ.2,500 కోట్లు ఇచ్చినట్లు కేంద్రం చెబుతోంది. ఈ ఏడాది మార్చిలో లోక్ సభలో తిరుపతి ఎంపీ గురుమూర్తి అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి దీనిపై లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.అమరావతి కోసం చేసే అప్పులు ఏపీ తీసుకునే రెగ్యులర్ రుణ పరిమితి (సీలింగ్) కిందకు రావని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అలాగే, వరల్డ్ బ్యాంకు రుణానికి ఈ ఏడాది జనవరి 22 నుంచి, ఏడీబీ ఇచ్చే అప్పులకు ఫిబ్రవరి 10 నుంచి లోన్ టర్మ్ మొదలైందని కేంద్రం చెప్పింది.తాజాగా ప్రాజెక్టు ఖర్చులో పది శాతం మించకుండా (గరిష్ఠంగా రూ.1500 కోట్లు) 'స్పెషల్ అసిస్టెన్స్' కింద ఇవ్వనున్నట్లు కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. కేంద్ర ప్రభుత్వం గ్రాంటు కింద రూ.1,560 కోట్లు ఇస్తోందని ఏపీ మంత్రి నారాయణ చెప్పారు.వరల్డ్ బ్యాంకు, ఏడీబీ, హడ్కో.. ఇలా వివిధ సంస్థల నుంచి తీసుకువస్తున్న అప్పులతో అంతిమంగా ప్రజలపైనే భారం పడుతుందని ఆంధ్ర ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు చలసాని శ్రీనివాసరావు చెప్పారు."స్పెషల్ అసిస్టెన్స్ పేరుతో డబ్బులు ఇస్తున్నామని అంటున్నారు. వాటిని సీఆర్డీఏనే చెల్లించాలి. అది కాకపోతే రాష్ట్ర ప్రభుత్వం కట్టాలి. రాష్ట్రం కట్టకపోతే కేంద్రంపై భారం పడుతుంది. కానీ, కేంద్ర ప్రభుత్వం మళ్లీ ఆంధ్రప్రదేశ్ నుంచే రికవరీ చేస్తుంది" అని ఆయన వివరించారు.అయితే, దీనిపై మంత్రి నారాయణ మాట్లాడుతూ, ప్రజలపై ఒక్క రూపాయి భారం పడకుండా అమరావతి నిర్మిస్తున్నామన్నారు."గతంలో ల్యాండ్ పూలింగ్‌లో సేకరించిన భూమిలో రైతులకు రిటర్నబుల్ ప్లాట్లు కూడా ఇచ్చేశాం. అవి పోగా, సీఆర్డీయేకి 4 వేల ఎకరాల భూమి మిగులుతుంది. ఆ 4 వేల ఎకరాలను భవిష్యత్తులో వేలం వేసి, రాజధాని నిర్మాణానికి వరల్డ్ బ్యాంక్, ఏడీబీ, హడ్కో వంటి సంస్థల నుంచి తీసుకున్న రుణాలు చెల్లించేలా ప్రణాళికలు వేశాం" అని బీబీసీ ఇంటర్వ్యూలో మంత్రి నారాయణ చెప్పారు."అమరావతి అనేది సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్ట్. ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా నగరాన్ని నిర్మిస్తున్నాం" అని ప్రకటిస్తూ వస్తున్నారు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు.ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) బడ్జెట్లో అమరావతి రాజధాని నిర్మాణానికి రూ.6 వేల కోట్లు ప్రతిపాదించింది ఏపీ ప్రభుత్వం. ఇది ప్రతిపాదనే తప్ప కేటాయింపు కాదు.

ఏపీ బడ్జెట్‌లో గత పదేళ్లగా అమరావతికి జరిగిన నిధుల కేటాయింపులు పరిశీలిస్తే..

2015-16 బడ్జెట్ ? రూ.3,168 కోట్లు

2016-17 ? రూ.1,500 కోట్లు

2017-18 ? రూ.1,061 కోట్లు

2018-19- రూ.1,000 కోట్లు

2019లో జగన్ ప్రభుత్వ హయాంలో జులైలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రూ.500 కోట్లు మాత్రమే కేటాయించారు.అనంతరం, మూడు రాజధానుల విధానాన్ని తెరపైకి తీసుకొచ్చి వైసీపీ ప్రభుత్వం అమరావతిని పక్కనబెట్టింది. ఆ తర్వాత నిధుల కేటాయింపు జరగలేదు.మరోవైపు, 2025-26 బడ్జెట్‌లో రెవెన్యూ లోటు రూ.33,185 కోట్లుగా ఉంటుందని సభకు చెప్పారు ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్.ఆంధ్రప్రదేశ్‌కు ఈ ఏడాది మార్చి 31నాటికి రూ.5,62,557 కోట్లు అప్పు ఉందని మార్చి 25న లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంజక్ చౌదరి చెప్పారు.టీడీపీ ప్రభుత్వం 2019లో దిగేపోయే సమయానికి రూ.39,875 కోట్ల విలువైన పనులు నిర్మాణదశలో ఉన్నాయని అప్పట్లో సీఆర్డీఏ అధికారి ఒకరు చెప్పారని పేర్కొంది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిరుడు జులైలో అమరావతి నిర్మాణ పనుల పురోగతిపై శ్వేతపత్రం విడుదల చేసింది.ప్రకారం, 2019కి ముందు ప్రభుత్వ కాంప్లెక్స్ భవనాలు, రోడ్లు, ఇతరత్రా మౌలిక వసతుల కోసం రూ.51,687 కోట్లు అవసరమని అంచనా వేసింది.ఇటీవల విలేఖరులతో మాట్లాడుతూ, 2014-19 మధ్య దాదాపు రూ.5 వేల కోట్లు ఖర్చు చేసినట్లు మంత్రి పి.నారాయణ చెప్పారు.అయితే, 2019కి ముందు రూ.51 వేల కోట్లతో అంచనాలు వేసిన ప్రభుత్వం, కేవలం 5 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్న విమర్శలు కూడా వచ్చాయి."అప్పటి ఖర్చులతో పోల్చితే భవనాలు, ఇతరత్రా వసతులకు సంబంధించి నిర్మాణ వ్యయం రూ.12,392 కోట్లకు పెరిగింది" అని సీఆర్డీఏ తెలిపింది.ఇందులో ఐకానిక్ టవర్ల నిర్మాణం 2018లో అంచనా వ్యయం రూ.2271.14 కోట్లుగా ఉండేది. ప్రస్తుతం అంచనా వ్యయం రూ.4,688 కోట్లకు పెంచింది.మరోవైపు, తాజాగా అసెంబ్లీ భవన నిర్మాణం రూ.590 కోట్లు అంచనా కాగా? 4.48 శాతం ఎక్సెస్ తో ఎల్ అండ్ టీ సంస్థకు రూ.617 కోట్లకు పనులు అప్పగించింది.హైకోర్టు భవన నిర్మాణానికి రూ.750 కోట్లు అంచనా వ్యయం కాగా, 4.52 శాతం ఎక్కువకు రూ.786 కోట్లకు ఎన్సీసీ సంస్థకు పనులు అప్పగించింది.

# సమ్మర్ వెకేషన్ లో స్టార్ హీరోలు

హైదరాబాద్, మే 1,

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు.. ప్రస్తుతం దర్శక ధీరుడు ఎస్ఎస్ రాజమౌళితో సినిమా చేస్తున్నారు. గ్లోబల్ రేంజ్‌లో భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ మూవీ షూటింగ్ కొన్ని రోజులుగా జోరుగా సాగుతోంది. అయితే, సమ్మర్ వచ్చేయడంతో బ్రేక్ తీసుకునేందుకు మహేశ్ డిసైడ్ అయ్యారు. పెద్ది షూటింగ్ నుంచి మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్ కూడా విరామం తీసుకున్నారట. ఎస్ఎస్ఎంబీ29 షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లోనే సాగుతోంది. మహేశ్ బాబు, ప్రియాంక చోప్రా మధ్య పాటను రాజమౌళి చిత్రీకరిస్తున్నారని షూటింగ్ అప్‌డేట్ బయటికి వచ్చింది. అయితే, ఈ షెడ్యూల్ నేటితోనే ఫినిష్ కానుందని సమాచారం. దీంతో నెలరోజుల పాటు బ్రేక్ తీసుకోనున్నారట మహేశ్ బాబు.నెల రోజుల సమ్మర్ బ్రేక్‌లో ఫ్యామిలీతో కలిసి మహేశ్ వెకేషన్‌కు వెళ్లే ఛాన్స్ ఉంది. విరామం తర్వాత మళ్లీ షూటింగ్‌లో పాల్గొంటారు. ఈ చిత్రంలో మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కూడా ఓ కీలకపాత్ర పోషిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ గురించి ఇటీవలే ఓ క్రేజీ రూమర్ వచ్చింది. డ్రాగన్ల బ్యాక్‌డ్రాప్‌లో ఓ ఫైట్ సీన్‌ను డైరక్టర్ రాజమౌళి ప్లాన్ చేస్తున్నారనే ఊహాగానాలు వినిపించాయి.సుమారు రూ.1000కోట్ల భారీ బడ్జెట్‌తో ఎస్ఎస్ఎంబీ29 చిత్రం రూపొందనుందనే అంచనాలు ఉన్నాయి. ఆర్ఆర్ఆర్ చిత్రంతో గ్లోబల్ రేంజ్‌లో రాజమౌళి పాపులర్ అయ్యారు. దీంతో ఇంటర్నేషనల్ టార్గెట్‌గా ఈ అడ్వెంచర్ యాక్షన్ మూవీని తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీకి మైథలాజికల్ టచ్ కూడా ఉంటుందనే రూమర్ ఉంది. ఇటీవలే హిట్ 3 ప్రీ-రిలీజ్ ఈవెంట్‌కు హాజరైన రాజమౌళిని ఎస్ఎస్ఎంబీ29 అప్‌డేట్ కోసం సుమ అడిగితే.. ఆయన ఏమీ చెప్పలేదు.పెద్ది సినిమా షూటింగ్‌లో కొన్ని వారాలుగా ఫుల్ బిజీగా ఉన్నారు రామ్‌చరణ్. ఈ చిత్రానికి ఉప్పెన ఫేమ్ డైరెక్టర్ బుచ్చిబాబు సాన దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవలే వచ్చిన పెద్ది గ్లింప్స్ మోతమోగించింది. ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో కొన్ని రోజులుగా సాగుతోంది. అయితే, షూటింగ్ నుంచి చరణ్ ప్రస్తుతం బ్రేక్ తీసుకున్నారని తెలుస్తోంది.షూటింగ్ నుంచి రామ్‌చరణ్ మూడు వారాల విరామం తీసుకోనున్నారు. ఫ్యామిలీతో కలిసి లండన్ వెకేషన్‌కు వెళ్లనున్నారు. లండన్‌లోని మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో రామ్‌చరణ్ మైనపు విగ్రహ ఆవిష్కరణ మే 9న జరగనుంది. ఈ కార్యక్రమానికి చరణ్ హాజరుకానున్నారు. అలాగే, లండన్‌లోనే వెకేషన్ ఎంజాయ్ చేయనున్నారు.పెద్ది చిత్రంలో రామ్‌చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. కన్నడ స్టార్ శివరాజ్ కుమార్, దివ్యేందు కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీని మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమా బ్యానర్లు ప్రొడ్యూజ్ చేస్తున్నాయి. ఆస్కార్ విన్నర్ ఏఆర్ రహమాన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. వచ్చే ఏడాది 2026 మార్చి 27న ఈ సినిమాను రిలీజ్ చేయనున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ఈ సినిమా రామ్‌చరణ్ రస్టిక్ మాస్ లుక్‌లో ఉన్నారు. ఈ మూవీ నుంచి వచ్చిన గ్లింప్స్ అదిరిపోయే రెస్పాన్స్ దక్కించుకుంది.

# ఏప్రిల్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను వెల్లడించిన ఆర్.జి-3 జి.యం

కమాన్ పూర్ఏప్రిల్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో రామగుండం-3 ఏరియాకు నిర్దేశించిన 5.75 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 5.09 లక్షల టన్నులు అనగా 89 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు, నిర్దేశించిన 43.00 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి)వెలికితీత లక్ష్యానికి గాను, 37.76 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 88 శాతం ఓ.బి (మట్టి) వెలికి తీయడం జరిగిందని, అదేవిధంగా 6.46 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు.తదుపరి గనులవారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ ఏప్రిల్ నెలలో ఓ.సి.పి-1 గనికి నిర్దేశించిన 3.00 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 3.00 లక్షల టన్నులు అనగా 100 శాతం, ఓ.సి.పి-2 గనికి నిర్దేశించిన 2.75 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 2.09 లక్షల టన్నులు అనగా 76 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు.


అందుకు కృషి చేసిన ఉద్యోగులందరికి వారు అభినందనలు తెలియజేశారు. భవిషత్తులో కూడా లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని కోరారు. ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించడానికి కృషి చేయాలన్నారు. వేసవి కాల ఉష్ణోగ్రతలనకు అనుగుణంగా తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు

# చివరి దశకు కగార్...

# జాతీయజెండా ఎగురేసిన ఆర్మీ

వరంగల్, మే 1,

ఆపరేషన్ కగార్‌లో కీలక పురోగతి సాధించాయి భద్రతా బలగాలు. మావోయిస్టులకు కంచుకోటలాంటి కర్రెగుట్టల్లో జవాన్లు తొలిసారి జాతీయజెండా ఎగరవేశారు. వామపక్ష తీవ్రవాదంపై ఇది ప్రభుత్వం సాధించిన విజయం అంటున్నాయి భద్రతా బలగాలు. మార్చి 31,2026లోపు మావోయిస్టుల అంతమే పంతంగా ఆపరేషన్ కగార్ చేపట్టిన కేంద్ర బలగాలు..అందులో భాగంగా మావోయిస్టులకు గట్టిపట్టున్న కర్రెగుట్టల్లో వేట కొనసాగిస్తున్నాయి. మావోయిస్టు కీలక నేతలే లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్ కోసం ఎప్పటికప్పుడు హెలికాప్టర్లు ద్వారా అదనపు బలగాలను తరలిస్తున్నారు. దట్టమైన అడవుల్లో తలదాచుకున్న మావోయిస్టుల కోసం శాటిలైట్ చిత్రాలను, అత్యాధునిక డ్రోన్లను ఉపయోగిస్తున్నారు.బ్లాక్ హిల్స్‌గా పేరొందిన కర్రెగుట్టలు..మావోయిస్టులకు అత్యంత స్ట్రాటజిక్ లొకేషన్. గోదావరి ఒడ్డున, దట్టమైన అడవులు, కొండలతో ఈ ప్రాంతం ఉంటుంది. అంతేకాదు తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర బార్డర్ లొకేషన్. దీంతో ఈజీగా తప్పించుకునే వీలు ఉంటుంది. గతంలో తమకు కంచుకోటగా ఉన్న అబూజ్‌మడ్‌ను కేంద్రబలగాలు స్వాధీనం చేసుకోవడంతో..ఈ ప్రాంతాన్ని షెల్టర్ జోన్‌గా మావోయిస్టులు ఉపయోగించుకుంటున్నారు. దీంతో ఇక్కడ కూడా నియంత్రణ సాధిస్తే మావోయిస్టుల నెట్‌వర్క్‌కు తీవ్ర దెబ్బ తగులుతుందన్న ఉద్దేశంతోనే భద్రతా బలగాలు ఆపరేషన్ కర్రెగుట్ట చేపట్టాయి. ఈ గుట్టల్లో ఇప్పటికే మావోయిస్టులు ఉపయోగించిన బంకర్లను, డంప్‌లను స్వాధీనం చేసుకున్నారు.800 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఉన్న ఈ ప్రాంతం మొత్తం ప్రస్తుతం జవాన్ల ఆధీనంలోకి వెళ్లిపోయింది. ఈ గుట్టలో తలదాచుకున్న 1000 మంది మావోయిస్టుల కోసం అణువణువు గాలిస్తున్నారు జవాన్లు. మావోయిస్టుల కోసం డ్రోన్లతో గాలిస్తూ అనుమానం ఉన్న ప్రాంతాల్లో హెలికాప్టర్లతో బాంబులు వేస్తున్నారు. లొంగిపోవడం తప్ప మరో మార్గం లేదని మావోయిస్టులకు ఇప్పటికే స్పష్టమైన హెచ్చరికలను పంపించారు. రాయ్‌పూర్ నుంచి ఈ ఆపరేషన్‌ను పర్యవేక్షిస్తున్నారు ఐబీ చీఫ్ తపన్ దేకా. కర్రెగుట్టల్లో ఇప్పటికే తాత్కాలిక బేస్ క్యాంపు ఏర్పాటు చేసిన బలగాలు.. కమ్యూనికేషన్ కోసం గుంజిపర్తి గ్రామంలో సెల్ టవర్‌ను కూడా ఏర్పాటు చేశారు.మరోవైపు భారీ ఎండల్లో దట్టమైన అడవుల మధ్య సాగుతున్న ఈ ఆపరేషన్‌లో బలగాలు కూడా టఫ్ కండీషన్‌ను ఫేస్ చేస్తున్నాయి. భారీ ఎండలకు జవాన్లు డీహైడ్రేషన్‌కు గురవుతున్నారు. దీంతో అస్వస్థతకు గురైన వారిని హెలికాప్టర్‌లో బీజాపూర్ తరలిస్తున్నారు. వారి ప్లేస్‌లో బ్యాకప్ టీములను పంపిస్తున్నారు. అయితే ఎన్ని ఇబ్బందులు ఎదురైనా..ఆపరేషన్‌పై వెనక్కి తగ్గేదే లేదంటున్నాయి కేంద్ర బలగాలు. మావోయిస్టు ఉద్యమాన్ని బలహీనపరచాలంటే కర్రెగుట్టల్లో ఆధిపత్యం సాధించడం కీలకమని చెబుతున్నారు. మరోవైపు తాము చర్చలకు సిద్ధమంటూ లేఖను విడుదల చేశారు మావోయిస్టులు. ప్రజా సంఘాలు కూడా కాల్పులు విరమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి.అటు కేంద్రం మాత్రం ఆపరేషన్ కగార్‌పై వెనకడుగు వేసేది లేదంటోంది.



## రామచంద్రాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి ఆత్మహత్య

సంగారెడ్డి

బీహెచ్ఈఎల్ రామచంద్రాపురం పోలీసు స్టేషన్ ముందు నూతనంగా నిర్మించిన బీహెచ్ఈఎల్ ఫ్లై ఓవర్ పై నుంచి దూకి వ్యక్తి మృతి చెందాడు. ఫ్లై ఓవర్ పై నుంచి అందరూ చూస్తుండగానే ఓ వ్యక్తి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. వ్యక్తి ఎవరని- రామచంద్రాపురం పోలీసులు పరిశీలిస్తున్నారు. వివరాలు తెలియాల్సి ఉంది పటాన్చెరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు.

## డిప్యూటీ మేయర్ కార్యాలయంలో మే డే వేడుకలు

హైదరాబాద్

మే డే సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి మరియు టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయం వద్ద జీహెచ్ఎంసి పారిశుద్ధ కార్మికులు మరియు విజయ డైరీ కార్మికులతో కలిసి ఐఎన్టీయూసీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మే డే సందర్భంగా కార్మికులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. మీరు అందిస్తున్న సేవలే మన సమాజ నిర్మాణానికి బలమైన మూలస్తంభాలు. కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంది. వారి సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం అని తెలిపారు.కార్మికుల ప్రోత్సాహం, ధైర్యంతోనే తెలంగాణ ఉద్యమం విజయవంతమైంది. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం మేము ఎల్లప్పుడూ కృషి చేస్తామని అన్నారు. అనంతరం తార్నాక డివిజన్లోని రేషన్ దుకాణంలో ప్రభుత్వం చేస్తున్న సన్నబియ్యాన్ని లబ్ధిదారులకు అందజేశారు.

## విద్యార్థుల మధ్య ఘర్షణ

హైదరాబాద్

జేఎన్టీయూ యూనివర్సిటీలో చదువుకునే విద్యార్థుల పైన ఐబీఎస్ లా చదివే విద్యార్థులు దాడి చేశారంటూ విద్యార్థులు ఆరోపించారు. యూనివర్సిటీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ వద్ద ఈ ఘటన చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ఇరువర్గాలను చెదరగొట్టారు. అమ్మాయి విషయంలో అసభ్యంగా ప్రవర్తించడంతో అమ్మాయి తరపు సభ్యులు కాలేజీకి వచ్చి అడిగారని స్థానికులు తెలిపారు. దీనితో ఇరు వర్గాలకు చెందిన వారికి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించినట్లు పోలీసులు తెలిపారు.

## ఐస్ క్రీం టేస్టింగ్ పోటీలు

హైదరాబాద్

అదరహో అనిపించిన ది గ్రేట్ ఇండియన్ ఐస్ క్రీం టేస్టింగ్ ఛాలెంజ్. చిన్నా, పెద్దా తేడా లేకుండా కళ్లకు గంతలు కట్టుకుని ఐస్ క్రీం టేస్ట్ చేసి ఫ్లేవర్స్ చెప్పిన పోటీదారులు. హై బిజ్ టీవీ ఐస్ బర్గ్ ఆర్గానిక్ ఐస్ క్రీమ్స్ ఆధ్వర్యంలో జరిగిన ది గ్రేట్ ఇండియన్ ఐస్ క్రీం టేస్టింగ్ ఛాలెంజ్. ఐస్ క్రీమ్ లవర్స్ అంతా ఒక్క చోట చేరారు. కళ్ళకు గంతలు కట్టుకుని ఐస్ క్రీమ్ రుచి చూసి.. దాని ఫ్లేవర్ చెప్పేందుకు పోటీ పడ్డారు. దీంతో, హైదరాబాద్ ఎర్రమంజిల్ లోని నెక్స్ట్ ప్రీమియా మాల్ సందడిగా మారింది. పోటీదారులు, వీక్షకులు కలిపి 1000 మందికి పైగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సారి మూడో ఎడిషన్ కూ అద్భుత ఆదరణ లభించింది.

## అల్వాల్ లో మేడే వేడుకలు

సికింద్రాబాద్

అల్వాల్ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్మికులు 139 వ ప్రపంచ కార్మికులకు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.అల్వాల్ మున్సిపల కార్యాలయం ముందు, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జెండా ఆవిష్కరించి మేడే వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ కార్మిక చట్టాలను కాపాడుకునే అవసరం ఉందని అవుట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫార్వర్డ్ చేసే విధంగా పోరాడాలని శ్రమజీవుల శ్రమ గుర్తించే విధంగా కనీస వేతనం పెంచే విధంగా కార్మికులు శుభ్రం చేసే కనీస సౌకర్యాలు చెప్పులు గాని బూట్లు గాని అవసరాలు కూడా సరైన సమయానికి ఇవ్వలేక నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని కార్మిక నాయకులు వాపోయారు. అంతేకాకుండా ఎన్ని కార్మిక సంఘాలు పుట్టుకొచ్చిన ప్రభుత్వం మాత్రం మొండి చేయి చూపుతుందని తెలిపారు.

========================

# హైవే ప్రాజెక్టులకు అడగడుగునా అడ్డంకులు భూసేకరణలో ప్రధాన ఇబ్బందులు..

హౌదరాబాద్, మే 1,

రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణంలో భూసేకరణ ప్రధాన అడ్డంకిగా మారింది. వివిధ కారణాలతో క్షేత్రస్థాయిలో ఏర్పడుతున్న ఇబ్బందుల ఫలితంగా భూసేకరణ ఎక్కడికక్కడ పెండింగ్లో ఉంటోంది. ఫలితంగా హైవేల నిర్మాణంలో పెద్దగా పురోగతి కనిపించడం లేదుపలు హైవే ప్రాజెక్టులకు భూసేకరణ ఆలస్యం వల్ల పనులు చేపట్టేందుకు ఇబ్బంది అవుతోందని ఇప్ప టికే పలుమార్లు కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ రాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో పేర్కొన్నారు.అటవీశాఖ అనుమతుల జాప్యం కారణంగా సుమారు 10 ప్రాజెక్టులు పెండింగ్లో ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుంటే తాము వెంటనే ప్రారంభిస్తామని తెలిపారు. రాష్ట్రంలో రూ.4,891 కోట్లతో 233 కి.మీ మేర చేపట్టిన 7 హైవే ప్రాజెక్టులను ఇప్పటికే కేంద్రం మంజూరు చేసిందని ఆయన పేర్కొన్నారు.

ఛత్తీస్గఢ్లోని భూపాలపట్నం నుంచి వరంగల్, హైదరాబాద్ మీదుగా కొడంగల్ (రావులపల్లి) వరకు ఉన్న ఎన్హెచ్163 హైవే పరిధిలో హైదరాబాద్ నుంచి మన్నెగూడ వరకు రోడ్డు కు ఇరువైపులా ఉన్న పర్యావరణ ఇబ్బందుల కారణంగా పనులు చాలా కాలంగా పెండింగ్లో ఉన్నా యి. ఫలితంగా నగరం నుంచి చేవెళ్ల, వికారాబాద్, పరిగి, తాండూర్, కొడంగల్, బీజాపూర్ వెళ్లే వారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మహారాష్ట్రలోని దౌండ్ నుంచి ఒడిశాలోని కోరాపుట్ వరకు ఉన్న ఎన్ హెచ్ 63 పరిధిలో నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల జిల్లాల్లో 131 కి.మీ మేర హైవే విస్తరణ పనులు సాగుతున్నాయి. 554 హెక్టార్ల భూసేకరణ చేయాల్సి ఉండగా..206 హెక్టార్లకు ముసాయిదా అవార్డులు సిద్ధం చేశారు. మరో 287 హెక్టార్లకు అవార్డులు సిద్ధం చేయాల్సిఉంది. ఈ సెక్షన్లో పలుచోట్ల భూములపై కోర్టు కేసులు నడుస్తున్నాయి.నాగ్పూర్ నుంచి విజయవాడ వరకు నిర్మిస్తున్న గ్రీన్ఫీల్డ్ హైవే (ఎన్హెచ్163జీ)ను ప్రత్యేక ఎకనామిక్ కారిడార్ చేయాలనే తలంపుతో కేంద్రం ఏర్పాటు చేసింది. అయితే ఈ హైవే పరిధిలోని ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, భూపాలపల్లి, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పరిధిలో సుమారు 280 కిమీ మేర గ్రీన్ఫీల్డ్ హైవే పనులు జరుగుతుండగా..1,394 హెక్టార్ల భూసేకరణ అవసరం కాగా..ఇప్పటివరకు 1,056 హెక్టార్ల భూసేకరణ మాత్రమే పూర్తయింది.జగిత్యాల, కరీంనగర్, వరంగల్, ఖమ్మం మధ్య ఉన్న ఎన్హెచ్-563పరిధిలో హైవే విస్తరణ పనుల కోసం 250 హెక్టార్ల భూసేకరణకుగాను 211 హెక్టార్ల భూసేకరణ పూర్తయింది. మిగతా భూసేకరణ కోసం అధికారులు ప్రయత్ని స్తున్నారురీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగం కోసం 1,920 హెక్టార్ల భూసేకరణ చేయాల్సి ఉండగా..1,689 హెక్టార్ల భూసేకరణకు అవార్డులు చేసి ఎన్హెచ్ అధికా రులకు పంపించారు. ఇంకా సుమారు 12శాతం భూసేకరణ పూర్తయితే ఒకేసారి మొత్తం పనులు చేపట్టేందుకు అవకాశం లభిస్తుంది. రూ.18,772 కోట్లతో చేపట్టే ఉత్తర భాగం పనులను త్వరగా చేపట్టాలని ఇప్పటికే కేంద్రమంత్రి కిషన్రెడ్డి ఉపరితల కేంద్ర రవాణా శాఖ మంత్రి గడ్కరీని కోరారు. ఇప్పటికే పంటసాగు చేస్తున్న భూములను భూసేకరణలో భాగంగా ఇచ్చేందుకు రైతులు ఒప్పుకోవడం లేదు. కొన్ని చోట్ల పట్టాదారులు అందుబాటులో లేకపోవడం కూడా సమస్యగా మారింది. మార్కెట్లో ఎకరా ధర రూ.50లక్షల నుంచి రూ.4కోట్ల వరకు పలికేచోట భూసేకరణకు ప్రభుత్వం ఇచ్చే రూ.10లక్షలకు రైతులు, భూముల యజమానులు ఒప్పుకోవడం లేదు. ధర పెంచాలని కోరుతున్నారు. మరికొందరు భూములను ఇచ్చేందుకు ససేమిరా అంటూ కోర్టుల్లో కేసులు వేస్తున్నారు. మరికొందరు రైతులు మాత్రం భూసేకరణకు ఒప్పుకుంటున్నా తమకు మరోచోట అంతేస్థాయిలో భూములు కావాలని కోరుతున్నారు. ఈ నెల 5వ తేదీన రాష్ట్రంలో పలు జాతీయ రహదారుల ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ రానున్నారు. ఈ నేపథ్యంలో భూసేకరణను వేగవంతం చేస్తూ ఆయనతో రాష్టానికి రావాల్సిన ప్రాజెక్టులపై చర్చించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి అవకాశం లభిస్తుంది. రాష్ట్రంలో చేపడుతున్న పలు జాతీయ రహదారుల ప్రాజెక్టుల్లో భూసేకరణలో ఏర్పడిన ఇబ్బందులను తొలగించేందుకు సర్కారు ప్రత్యేక దృష్టి సారించింది. భూసేకరణలో వెనకబాటుపై ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

# రేవంత్ లక్ష్యం ఏమిటీ

హైదరాబాద్, మే 1,

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నాయకుడైన కేసీఆర్పై సూటిగా ప్రశ్నలు సంధించారు. ప్రతిపక్ష నాయకుడిగా అన్ని సౌకర్యాలు, హోదాలు కల్పించినప్పటికీ, ఆయన బాధ్యతలను నిర్వర్తించకుండా ఫాంహౌస్లో విశ్రాంతి తీసుకోవడం ఎందుకని రేవంత్ ప్రశ్నించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిపక్షం బలంగా, చురుకుగా ఉండాలని, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఆయన అన్నారు. కేసీఆర్ ప్రజల సమస్యలపై గొంతు వినిపించకపోవడం, సభలో చురుకైన పాత్ర పోషించకపోవడం పట్ల రేవంత్ అసంతృప్తి వ్యక్తం చేశారు.సీఎం రేవంత్ తన వ్యాఖ్యల్లో ప్రతిపక్ష నాయకుడి బాధ్యతలను గుర్తు చేస్తూ, ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు నాయకులు వారి దగ్గరకు వెళ్లి సమస్యలను అర్థం చేసుకోవాలని సూచించారు. "పిల్లల్ని పంపేందుకు మీరెందుకు ప్రతిపక్ష నాయకుడిగా ఉండాలి? పార్టీ అధ్యక్షుడిగా ఉండి ప్రజల కోసం ఎందుకు పనిచేయట్లేదు?" అని ఆయన ప్రశ్నించారు. రాజకీయ నాయకులు కేవలం అధికారం, ఆదాయం కోసం కాకుండా, ప్రజల సేవ కోసం పనిచేయాలని రేవంత్ పరోక్షంగా సూచించారు. ఈ వ్యాఖ్యలు ప్రతిపక్ష నాయకత్వంలో చోటుచేసుకున్న నిష్క్రియాత్మక వైఖరిని ఎత్తిచూపేలా ఉన్నాయి.రేవంత్ రెడ్డి తన విమర్శల్లో ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిపక్షం యొక్క ప్రాముఖ్యతను గుర్తుచేశారు. ప్రతిపక్షం కేవలం విమర్శలకు పరిమితం కాకుండా, ప్రభుత్వ విధానాలను పరిశీలించి, ప్రజలకు అనుకూలమైన సూచనలు అందించాలని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రతిపక్ష నాయకుడిగా కేసీఆర్ ఈ బాధ్యత నుంచి తప్పుకోవడం వల్ల ప్రజల సమస్యలు సరిగా చర్చకు రావడం లేదని రేవంత్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా, ఆయన ప్రతిపక్షం చురుకైన పాత్ర పోషించాలని, అవసరమైతే ప్రభుత్వంతో కలిసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం చోటుచేసుకుంటున్న డైనమిక్స్ను సూచిస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం



నిష్క్రియంగా మారినట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కేసీఆర్ శాసనసభలో చురుకుగా పాల్గొనకపోవడం, ప్రజల మధ్యకు వెళ్లకపోవడం వంటి అంశాలు బీఆర్ఎస్ పార్టీపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తున్నాయని విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో, రేవంత్ వ్యాఖ్యలు రాజకీయంగా కేసీఆర్ను ఒక కూడలిలో నిలబెట్టే ప్రయత్నంగా కనిపిస్తున్నాయి.మరోవైపు, రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నట్లు ప్రకటిస్తోంది. ఈ సమయంలో ప్రతిపక్షం నిద్రాణస్థితిలో ఉండటం వల్ల ప్రభుత్వం తన విధానాలను మరింత బలంగా అమలు చేసే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు కేవలం విమర్శలకు పరిమితం కాకుండా, ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం యొక్క బాధ్యతాయుతమైన పాత్రను గుర్తుచేసే విధంగా ఉన్నాయి. కేసీఆర్ ఈ పిలుపును స్వీకరించి, మరింత చురుకైన రాజకీయ పాత్ర పోషిస్తారా లేక ఈ విమర్శలను పట్టించుకోకుండా మౌనంగా ఉంటారా అనేది తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికరమైన అంశంగా మారింది.

# రాజీవ్ వికాస పథకం కేటగిరి 1, 2లకు పూర్ రెస్పాన్స్

కరీంనగర్, మే 1

రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడానికి.. ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకం కింద లబ్ధిదారులకు రాయితీపై రుణాలు ఇవ్వనున్నారు. ఆ రుణాలతో సొంతంగా వ్యాపారాలను ప్రారంభించేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ఈ పథకానికి సంబంధించి ఇప్పటికే దరఖాస్తుల ప్రక్రియ పూర్తయ్యింది. జూన్ 2న మంజూరు పత్రాలు ఇవ్వనున్నారు.ఈ పథకానికి సంబంధించి తొలుత కేటగిరీ 1, 2 కింద రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ కేటగిరీల్లో ఆశించిన దానికంటే తక్కువగా దరఖాస్తులు వచ్చాయి. దీంతో అందరు దరఖాస్తుదారులకు లబ్ధి చేకూరేలా ఏర్పాట్లు చేస్తున్నట్టు సమాచారం. కేటగిరీ-1 కింద వంద శాతం రాయితీతో రూ.50 వేల విలువైన యూనిట్లు, కేటగిరీ-2 కింద 90 శాతం రాయితీతో రూ.లక్ష విలువైన యూనిట్లు మంజూరు కానున్నాయి.రాజీవ్ యువ వికాసం పథకానికి మొత్తం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ లబ్ధిదారులు 16.23 లక్షల మంది దరఖాస్తు చేశారు. ఇందులో 1.32 లక్షల దరఖాస్తులు కేటగిరీ-1, 2 కింద వచ్చాయి. ఈ కేటగిరీల కింద 2.8 లక్షల మందికి సహాయం చేయాలన్నది లక్ష్యం. ఇందుకోసం ప్రభుత్వం అనుమతులు కూడా మంజూరు చేసింది. కానీ దరఖాస్తులు ఆశించిన దాంట్లో సగం కూడా రాలేదు.ఎస్టీ కార్పొరేషన్ పరిధిలో రెండు కేటగిరీల కింద దాదాపు 62 వేల మందికి లబ్ధి చేకూర్చాలని భావిస్తే.. 4 వేల మంది కూడా దరఖాస్తు చేసుకోలేదు. ఈబీసీ కేటగిరీలోనూ 33 వేల మందికి లక్ష్యంగా పెట్టుకుంటే.. 2,500 దరఖాస్తులు కూడా రాలేదు. మొత్తంగా అన్ని కార్పొరేషన్ల పరిధిలో కేటగిరీ-1, 2 కింద నిర్ణయించిన లక్ష్యంలో సగం దరఖాస్తులు కూడా రాలేదు. ఈ నేపథ్యంలో.. ఈ కేటగిరీల కింద దరఖాస్తు చేసినవారికి రుణాలిచ్చి.. మిగతా నిధుల్ని కేటగిరీ-3, 4 రుణాల కింద సర్దుబాటు చేయాలని అధికారులు భావిస్తున్నారు. ఈ పథకం కింద రూ.4 లక్షల విలువైన యూనిట్ల కోసం దరఖాస్తులు అత్యధికంగా వచ్చాయి.

## సీఎం రేవంత్ దిష్టిబొమ్మ దగ్ధం

హైదరాబాద్

తెలంగాణ ప్రజలకు అరచేతిలో వైకుంఠం అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ఇచ్చిన గ్యారెంటీలను ప్రకటించిన హామీలను అమలు చేయమని ప్రశ్నిస్తే ప్రతిపక్ష నాయకుల చావులు కోరుతున్నాడు రేవంత్ రెడ్డి తీరును హెచ్చరిస్తూ బీఆర్ ఎస్వి నాయకులు బషీర్బాగ్ చౌరస్తాలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసారు. ఈ సందర్బంగా బీఆర్ఎస్వి నాయకులు నాగేందర్ కోదాటి మాట్లాడుతూ రజతోత్సవ సభను చూసినప్పటి నుంచి రేవంత్కు నిద్ర పట్టడం లేదు. కళ్లలో, కడుపులో మాత్రమే కాదు నిలువెల్లా విషం నింపుకున్నడు.. కడుపులో పెట్టుకున్న విషాన్ని, ఆపుకోలేక తల తోక లేనటువంటి మాటలు మాట్లాడుతుండని అన్నారు.

15 నెలల పాలనలో ఆగని పథకం ఏదైనా ఉందా నీ ఆరు గ్యారెంటీలు ఏమైనయి, నీ 420 హామీలు ఏమైనయి, ఏడాదిలో రెండున్నర లక్షల ఉద్యోగాలు ఏమైనయి జాబ్ క్యాలెండర్ ఏమైంది, విద్యార్థులకు విద్యాభరోసా కార్డు ఏమైంది, విద్యార్థినులకు స్కూటీ ఏమైంది, మహిళలకు రూ. 2,500 ఏమైంది, తులం బంగారం ఏమైంది, కౌలు రైతులకు భరోసా ఏమైంది, రూ. 15 వేల రైతు భరోసా ఏమైంది..తెలంగాణను కాంగ్రెస్ పార్టీ ఇవ్వలేదు, ఉద్యమం చేసి, రాష్ట్రం ఇచ్చే అనివార్య పరిస్థితిని కాంగ్రెస్కు కల్పించిండు కేసీఆర్ కేంద్రం మెడలు వంచి సాధించిండు కేసీఆర్..రేవంత్ రెడ్డి గుర్తుపెట్టుకో ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే నిన్ను రాష్ట్రంలో తిరగనియ్యం ఈ కార్యక్రమంలో ఃఖీూం నాయకులు నితీష్, రాహుల్, అద్వైత్ రెడ్డి, శ్రీకాంత్ రెహమాత్, రాకేష్, తరుణ్ తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## నీటి క్వారీలో పడి మరో యువకుడు మృతి

మేడ్చల్

జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్కారం అటవీ ప్రాంతంలో గల నీటి క్వారీలో పడి 18 ఏళ్ల దత్తు అనే యువకుడు మృతి చెందాడు. కాప్రా కు చెందిన ఇంటర్మీడియట్ చదువుతున్న ఇద్దరు యువకులు దత్తు, వినయ్ లు వేసవి కాలం కావడంతో ఈత కొట్టడానికి అని జవహర్ నగర్ లోని అడవి ప్రాంతంలో గల నీటి క్వారీ వద్దకు చేరారు. అందులోకి దిగి ఈత కొడుతున్న సమయంలో ప్రమాదవశాత్తు నీటి క్వారీలో ఒకరు దత్తు అనే యువకుడు మునిగిపోగా, మరొకరు వినయ్ అనే యువకుడు బయటకు వెళ్లి సమాచారం అందించాడు. ఈత రాకపోవడంతో నీటిలో దత్తు గల్లంతయ్యాడు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఈత బృందాలచే గాలింపు కొనసాగించి, మృతదేహాన్ని వెలికి తీశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించి, దర్యాప్తు జరుపుతున్నారు.

## బీసీ సంఘాల సంబురాలు

హైదరాబాద్

జనాభా లెక్కల్లో కులగణన చేయాలన్న కేంద్ర నిర్ణయంపై... పలు బీసీ సంఘాలు హైదరాబాద్ లో సంబరాలు చేశాయి. ఆలిండియా ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరం ఛైర్మన్ ఆళ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో హైదర్ గూడ కూడలి లో ఉన్న జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. బీసీ ఆజాద్ ఐకాస ఛైర్మన్ బత్తుల సిద్దేశ్వర పటేల్, ఢిల్లీ లో 22 రోజుల ఆమరణ నిరాహార దీక్షకు ప్రతిఫలం దక్కిందని ఆళ్ల రామకృష్ణ అన్నారు. దశాబ్దాల నిరీక్షణ అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ జాతి గణనలో కుల గణన చేస్తామని ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రక్రియను ఎలాంటి అవకతవకలకు తావు ఇవ్వకుండా వేగవంతం చేయాలని మోదీకి విజ్ఞప్తి చేశారు.

## సీఎం రేవంత్ ను అభినందించిన బీసీ మంత్రులు

హైదరాబాద్

జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్, సలహాదారు కే. కేశవరావు, మాజీ ఎంపీలు వీహెచ్, అంజన్ కుమార్ యాదవ్, మధు యాష్కీ, ఎంపీలు, కాంగ్రెస్ బీసీ ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ ఛైర్మన్లు తదితరులు అభినందించారు. కులగణనకు కేంద్ర కేబినెట్ ఆమోదించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి కృషిని అభినందించారు.

## మహిళల పిల్లల రక్షణకు పెద్దపీట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

సిద్దిపేటమహిళలు మౌనం వీడి ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయండి.ర్యాగింగ్, ఇవిటిజింగ్, ఏదైనా అవమానానికి గురి అయినట్లయితే వెంటనే జిల్లా షీటీమ్ వాట్సాప్ నెంబర్ 8712667434 కాల్ చేయాలి.

మౌనం వీడితే మహిళా గెలిచినట్లే, మౌనంగా ఉండి కష్టాలు కోరి తెచ్చుకోవద్దు,సైబర్ నేరాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలి.సిద్దిపేట జిల్లాలోని షీటీమ్స్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్స్ అధికారులు సిబ్బంది 4-2025, ఏప్రిల్ నెలలో వివిధ ప్రదేశాలలో కాలేజీలలో నిర్వహించిన అవేర్నెస్ కార్యక్రమాల వివరాలు:

సిద్దిపేట జిల్లాలో షీటీమ్స్ తో మహిళలకు, బాలికలకు భద్రత, భరోసా జిల్లాలోని హాట్స్పాట్ వద్ద షీటీమ్స్ తో నిరంతరం నిఘా ఈవెటీజర్స్ 45 మందిని పట్టుకొని కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది.

## ఈ పెట్టి కేసులు, నమోదు చేయడం జరిగింది

హాట్స్పాట్ 36

షీటీమ్స్ బృందాలు హాట్స్పాట్ 260 సార్లు సందర్శించడం జరిగింది.

షీ టీమ్స్ 47 వివిధ ప్రదేశాలలో కాలేజీలలో అవేర్నెస్ కల్పించడం జరిగింది.

సిద్దిపేట జిల్లాలో సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, డివిజన్లవారీగా షీటీమ్స్ పనిచేయడం జరుగుతుంది.

సిద్దిపేట జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు ప్రభుత్వ కళాశాలలో, ప్రభుత్వ పాఠశాలల్లో తెలంగాణ మోడల్ స్కూళ్లలో, రెసిడెన్షియల్ స్కూల్ లలో కేజీబీవీ స్కూళ్లలో ప్రైవేట్ స్కూల్, ప్రైవేట్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలపై నూతన చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుంది.

పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ.

ఈ సందర్భంగా పోలీస్ కమిషన మాట్లాడుతూ. మహిళలకు పిల్లలకు నూతన చట్టాలు అండగా మరియు రక్షణగా నిలుస్తాయని తెలిపారు. నూతన చట్టాలలో నేరస్తులకు కఠిన శిక్షలు అమలు చేయడం జరుగుతుంది. మహిళలు బాలికల రక్షణ గురించి తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా షీటీమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. మహిళల, బాలబాలికల, విద్యార్థిని, విద్యార్థులకు, రక్షణగా నిలుస్తూ సేవలు అందించడం జరుగుతుంది, ఏదైనా ఫోన్ వస్తే వెంటనే సంఘటన స్థలానికి చేయుచున్నారు, గుర్తించిన హాట్స్పాట్ వద్ద మరింత నిఘా ఉంచడం జరుగుతుంది. హాట్స్పాట్స్ ప్రదేశాలలో సీసీ కెమెరాలు పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షించాలని, పనిచేయకపోతే వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు రిపేర్ చేయాలని సూచించడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో షీ టీమ్స్ ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. మహిళలు బాలికలు విద్యార్థినిలు షీటీమ్స్ సేవలు వినియోగించుకోవాలని సూచించారు. ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. మహిళలు అత్యవసర పరిస్థితుల్లో డయల్-100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434, సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100 ఫోన్ చేయాలని సూచించారు.

ఫోక్సో, లైంగిక వేధింపులకు గురైన మహిళలకు బాలికలకు భరోసానిస్తున్న సిద్దిపేట భరోసా సెంటర్..

మహిళలకు అండగా స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్

లైంగిక దాడులకు గురి అయిన బాధ్యతలకు భరోసా కల్పించడంతోపాటు వారికి భరోసా కేంద్రము స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ పూర్తి సహయ సహకారాలను అందిస్తుంది.

భరోసా సెంటర్ సేవల గురించి సంబంధిత బాధితులు భరోసా సెంటర్ నెంబర్ 08457-293098 డయల్ 100 నెంబర్ కు ఫోన్ చేసి సహాయ సహకారాలు పొందవచ్చని సూచించారు.

స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్లో గృహహింసకు వివిధ వేధింపులకు గురి అవుతున్న మహిళలు సంబంధించిన దరఖాస్తులు ఏప్రిల్ నెలలో 21 ఫిర్యాదులు వచ్చాయి వాటిలో నుండి భార్యా భర్తలను మరియు కుటుంబ సభ్యులను పిలిపించి 18 కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది. ఎవరైనా మహిళలు గృహహింసకు మరియు కట్నం తదితర అంశాల గురించి వేధింపులకు గురి చేస్తే వెంటనే స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. మరియు స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ సేవలు వినియోగించుకోవాలని మహిళలకు సూచించారు.

## రెడ్డి సేవా సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

బద్వేలు రెడ్డి సేవా సంఘం వారి ఆధ్వర్యంలో బద్వేల్ పట్టణం సిద్ధవటం రోడ్డు లోని వైయస్సార్ విగ్రహం వద్ద కీ.శే. పెద్దిరెడ్డి లక్ష్మమ్మ జ్ఞాపకార్థం వారి భర్త పెద్దిరెడ్డి నర్సారెడ్డి సహకారంతో చల్లని మంచి నీరు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, డిసిసి బ్యాంకు చైర్మన్ ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంజూరు సూర్యనారాయణ రెడ్డి ,లంకమల్ల క్షేత్ర చైర్మన్ బీరం చంద్రశేఖర్ రెడ్డి, బిజీవేముల వీరారెడ్డి కళాశాల ఏవో మన్యం సుధాకర్ రెడ్డి, రెడ్డి సేవా సంఘం అధ్యక్షులు గంగసాని సాంబశివారెడ్డి, ఉప కోశాధికారి కత్తెరపల్లి శ్రీనివాస్ రెడ్డి, మలుపు దినపత్రిక ఎండి మద్దల రఘురామిరెడ్డి విచ్చేసి వారి చేతులు మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దాహాన్ని తీర్చేందుకు చల్లని నీటిని పాత చారులకు, చిరు వ్యాపారస్తులకు, ప్రయాణికులకు సేవలు అందించడం సంతోషకరమన్నారు. బద్వేల్ పట్టణానికి చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాల నుండి ప్రతిరోజు అనేకమంది వస్తుంటారని నిరుపేదలు, పాదాచారులు ఒక లీటర్ నీటిని 5 రూపాయలతో కొని తాగలేని వారు ఎంతో మంది ఉన్నారని అలాంటి వారిని దృష్టిలో పెట్టుకొని ఉచిత చలివేంద్రాలను ప్రారంభించడం చాలా సంతోషకరంగా ఉ ందన్నారు. ఎండ తీవ్రత ఎక్కువ కావడంతో ప్రజల దాహాన్ని తీర్చడమే కాకుండా వడదెబ్బ తగలకుండా మంచి నీరు ఎక్కువగా తీసుకోవాలని ఎండ ఉన్న ప్రాంతాలలో ఎక్కువసేపు ఉండకూడదని వారికి తెలియజేశారు రాబోయే రోజులలో మైదుకూరు రోడ్డు నెల్లూరు రోడ్ లో కూడా చలివేంద్రాన్ని ప్రారంభిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో రెడ్డి సేవా సంఘం అధ్యక్షులు గంగసాని సాంబశివారెడ్డి, మలుపు పత్రిక ఎండి రఘురాం రెడ్డి, ఉపాధ్యక్షులు గోనుగుంట వెంకటసుబ్బారెడ్డి , మాజీ సర్పంచ్ నాగిరెడ్డి సుబ్బారెడ్డి, గాజులపల్లి వెంకట సుబ్బారెడ్డి, జమ్మన వేణుగోపాల్ రెడ్డి, కత్తెరపల్లి శ్రీనివాసులు రెడ్డి, అరవ శ్రీనివాసులురెడ్డి, మడకల రఘురాం రెడ్డి, అక్కి రమణారెడ్డి, బోవిల్ల రామకృష్ణారెడ్డి, రామ్మోహన్ రెడ్డి,సుధాకర్ రెడ్డి , రాజారెడ్డి, రామచంద్రారెడ్డి మరియు రెడ్డి సేవా సంఘం సభ్యులు తదుపరులు పాల్గొన్నారు

# కండిషన్ల తిరకాసులు

వరంగల్, మే 1,

ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటే.. ప్రభుత్వం రూ.5 లక్షలు ఇస్తోంది. విడతల వారీగా నగదును లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలో వేస్తోంది. అయితే.. ప్రభుత్వం రూ.5 లక్షలకు తోడు.. ఇంకా కొంచెం డబ్బులు కలిపి మంచిగా ఇల్లు కట్టుకోవాలని చాలామంది అనుకున్నారు. కానీ.. ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని 400 నుంచి 600 చదరపు అడుగుల విస్తీర్ణంలోపే నిర్మించుకోవాలని ప్రభుత్వం షరతు పెడుతుండటంతో.. లబ్ధిదారులు అయోమయానికి గురవుతున్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా మొదటి విడతగా రాష్ట్రంలో 70 వేల 122 ఇళ్లకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఇందులో 2వేల 830 మంది లబ్ధిదారులు పునాదిని పూర్తి చేసుకున్నారు. సుమారు 280 మందికిపైగా 600 చదరపు అడుగులకుపైగానే ఇంటి నిర్మాణాన్ని చేపట్టారు. దీన్ని గుర్తించిన అధికారులు మొదటి విడత బిల్లు రూ.లక్ష విడుదలకు నిరాకరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పునాదిలో మార్పులు చేసుకుంటేనే బిల్లులు అందిస్తామని స్పష్టం చేస్తున్నారు.ఈ పథకంలో భాగంగా సొంత స్థలాలు ఉన్నవారు తమకు నచ్చిన విస్తీర్ణంలో నిర్మాణాలు చేసుకోవచ్చని, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తామని ప్రభుత్వం పలు సందర్భాల్లో వెల్లడించింది. ఇందిరమ్మ మోడల్ ఇళ్లను లబ్ధిదారులకు అందుబాటులో ఉంచింది. ఎలాంటి నిబంధనలను పెట్టబోమని స్పష్టం చేసింది. కానీ తాజాగా అధికారులు 400 నుంచి 600 చదరపు అడుగుల మధ్యలోనే ఇంటిని నిర్మించుకోవాలని పదేపదే చెబుతుండడంతో లబ్ధిదారులు ఆందోళనకు గురవుతున్నారు.ప్రభుత్వం ఇచ్చే రూ.5 లక్షలు కాకుండా.. తాము కూడా ఇంటికి అదనంగా ఖర్చు చేసుకుంటున్నామని, ఇప్పుడు నిబంధనలు విధిస్తే ఎలా అని లబ్ధిదారులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అయితే.. 600 చదరపు అడుగులు దాటితే బీపీఎల్ పరిధిలోకి రారని అధికారులు వివరిస్తున్నారు. పేదల ఇళ్లను 400 చదరపు అడుగుల్లోనే నిర్మించాలని.. ప్రభుత్వం అదనంగా 200 చదరపు అడుగులకు పెంచిందని గృహ నిర్మాణ శాఖ చెబుతోంది. 5వ తేదీలోపు ఇందిరమ్మ ఇళ్ల రెండో జాబితాను ప్రకటించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఇంటి నిర్మాణం 400 నుంచి 600 చదరపు అడుగుల లోపు ఉండాలనే నిబంధనను విస్తృతంగా ప్రచారం చేయాలని.. క్షేత్రస్థాయి అధికారులకు ఉన్నతాధికారులు ఆదేశాలు ఇస్తున్నారు. నిబంధనల ప్రకారం కాకుండా.. నచ్చినట్టు కట్టుకుంటే బిల్లులు రావనే విషయంపై అవగాహన కల్పించాలని సూచిస్తున్నారు.

తాపీ మేస్త్రీలకు ఫుల్ డిమాండ్

ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో సమస్యలు ఎదురవుతున్నాయి. కచ్చితంగా లక్ష్యాన్ని చేరుకోవాలని అధికారులపై ఒత్తిడి పెరిగింది. అయితే ఈ పథకం ముదుకు సాగాలంటే.. భవన నిర్మాణ పనులు చేపట్టే తాపీ మేస్త్రీలు కీలకం. కానీ ప్రస్తుతం సరిపడా లేరు. దీంతో ప్రభుత్వ ఆదేశంతో అధికారులు దృష్టిపెట్టారు. గ్రామాల్లో కొరత ఉండటంతో.. ఎంపిక చేసిన కొందరికి శిక్షణ ఇప్పించేందుకు కసరత్తు చేస్తున్నారు.యువత అన్ని రంగాల్లో పని చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. కానీ భవన నిర్మాణ రంగానికి వచ్చేసరికి విముఖత కనబరుస్తున్నారు. దీంతో శిక్షణ ఇప్పించడం కూడా అధికారులకు కష్టంగా మారుతోంది. అయినా కొందరిని ఎంపిక చేసి.. నిర్మాణ పనుల్లో ఎదురయ్యే ఆటంకాలు, మెలకువలు ఇతర అంశాలపై నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో శిక్షణ ఇప్పించనున్నారు.ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వం రూ.5 లక్షలు ఇస్తోంది. ఆ ఖర్చుతోనే దృఢమైన నిర్మాణం ఎలా చేపట్టాలి, పునాది ఎలా ఉండాలి, సిమెంటు, ఇసుక, కంకర ఎంత పరిమాణంలో వినియోగించాలి, గోడ గట్టిగా ఉండాలంటే ఏంచేయాలి, స్లాబ్లో ఇనుము ఎంత వాడాలి ఇతర అంశాలపై అయిదు రోజులపాటు భోజన సౌకర్యంతో శిక్షణ ఇప్పించనున్నారు. ఇందిరమ్మ ఇళ్లే కాకుండా.. భవిష్యత్తులో ఇతర ప్రైవేటు భవన నిర్మాణాల్లోనూ వీరికి ఉపాధి లభించేలా చేస్తామని అధికారులు భరోసా ఇస్తున్నారు.కొరత లేకుండా చేసేందుకు మహిళా తాపీమేస్త్రీలను కూడా ప్రభుత్వం రంగంలోకి దించుతోంది. తొలిసారిగా మహబూబ్ నగర్ జిల్లాలో 40 మంది మహిళలు తాపీ మేస్త్రీలుగా శిక్షణ తీసుకున్నారు. వీరికి కూడా న్యాక్ ఆధ్వర్యంలోనే శిక్షణ ఇచ్చారు. గతంలో భవన నిర్మాణ కూలీలుగా పనిచేసిన అనుభవం ఉన్న మహిళలను ఎంపిక చేశారు. వీరికి తక్కువ బడ్జెట్లో ఇంటిని ఎలా నిర్మించాలో శిక్షణలో వివరించారు.తెలంగాణతో పోలిస్తే.. ఆంధ్రాలో తాపీ మేస్త్రీలు ఎక్కువగా ఉంటారు. ముఖ్యంగా ఉ మ్మడి గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో ఎక్కువ మంది ఉ ంటారు. ఇప్పటికే హైదరాబాద్ సహా.. తెలంగాణలోని పలు జిల్లాల్లో వీరు పని చేస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్లకు తాపీ మేస్త్రీల కొరత రావడంతో.. ప్రస్తుతం వీరికి డిమాండ్ పెరిగింది. ఆంధ్రా సరిహద్దు జిల్లాల్లో కొందరు లబ్ధిదారులు ఇప్పటికే వీరిని సంప్రదించారు. ఖమ్మం, నల్గొండ, వరంగల్, మహబూబ్ నగర్ జిల్లాల్లో ఆంధ్రా ప్రాంతానికి తాపీ మేస్త్రీలు పనులు చేస్తున్నారు.

## జవాన్లకు సన్ స్ట్రోక్

ఖమ్మం, మే 1,

కర్రె గుట్టల్లో మావోయిస్టుల కోసం వేట కొనసాగుతోంది. ఛత్తీస్గఢ్, తెలంగాణ సరిహద్దుల్లోని ఈ ప్రాంతంలో మావోయిస్టు అగ్రనేత హిడ్మాతో పాటు పలువురు ముఖ్యమైన నేతలు తలదాచుకున్నారన్న సమాచారంతో.. భద్రతా బలగాలు విస్తృతమైన గాలింపు చర్యలు చేపట్టాయి. గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న ఈ ఆపరేషన్లో ఇప్పటికే పలువురు మావోయిస్టులు హతమయ్యారు. తాజాగా.. జరిగిన ఎన్కౌంటర్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయాన్ని పోలీసులు అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది.భద్రతా బలగాలు డ్రోన్లు, హెలికాప్టర్లను ఉపయోగిస్తూ అణువణువు గాలిస్తున్నాయి. గ్రేహౌండ్స్, ఛత్తీస్గఢ్ డీఆర్జీ, సీఆర్పీఎఫ్ వంటి వివిధ దళాలు సంయుక్తంగా ఈ ఆపరేషన్లో పాల్గొంటున్నాయి. మావోయిస్టులు అమర్చిన మందుపాతరలను గుర్తించేందుకు బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్లు కూడా రంగంలో ఉన్నాయి. ఈ ప్రాంతం మావోయిస్టులకు సురక్షితమైన స్థావరంగా ఉండటంతో.. భద్రతా బలగాలు అడుగడుగునా అప్రమత్తంగా వ్యవహరిస్తున్నాయి. ఆపరేషన్ ముగిసే వరకు ఈ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితి కొనసాగే అవకాశం ఉంది.దాదాపు 10 వేల మందికి పైగా భద్రతా బలగాలు మావోయిస్టుల కోసం అడవుల్లో కూంబింగ్ చేస్తున్నాయి. సోమవారం రాత్రి నుంచే కర్రె గుట్టలను అన్నీ వైపులా చుట్టుముట్టాయి. కర్రె గుట్టల చుట్టూ తూర్పున భద్రాద్రి- కొత్తగూడెం జిల్లా చర్ల, దక్షిణాన ములుగు జిల్లాలోని వాజేడు, వెంకటాపురం మండలాలు, ఉత్తరాన పూజారి కాంకేర్, పశ్చిమాన ఇంద్రావతి నది ప్రాంతాల్లో కూంబింగ్ కొనసాగుతున్నది.అయితే గత మూడు రోజులుగా ఎండలు మండిపోతున్నాయి. ములుగు జిల్లాలో 40 నుంచి 44 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. బండరాళ్ల కారణంగా మరో రెండు, మూడు డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరుగుతాయని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే 40 మందికి పైగా వడదెబ్బకు గురికాగా, ఆర్మీ హెలికాప్టర్లో దగ్గర్లోని వెంకటాపురం, భద్రాచలం ప్రభుత్వ హాస్పిటళ్లకు తరలించారు. కొందరిని రోడ్డు మార్గాన వరంగల్కు పంపించి చికిత్స అందిస్తున్నారు.కర్రె గుట్టల్లో కూంబింగ్ చేయడం అతి పెద్ద సవాల్ అని సీనియర్ పోలీస్ అధికారి ఒకరు చెప్పారు. గతేడాది జులైలో కూడా గుట్టల పైకి కూంబింగ్కు వెళ్లిన భద్రతా బలగాలు.. ప్రతికూల వాతావరణంతో ఉక్కిరిబిక్కిరి అయ్యాయి. ఓవైపు ఎండ, మరోవైపు వానలో గుట్టలు ఎక్కుతూ దిగుతూ నాలుగు రోజుల పాటు 60 కిలోమీటర్ల దూరం నడిచారు. ఈ క్రమంలో జవాన్లు నడవలేని స్థితికి చేరుకున్నారు. గుట్టల్లో చిక్కుకున్న వారందరినీ స్థానికుల సహాయంతో గుర్తించి.. ఆర్మీ హెలికాప్టర్లలో హాస్పిటల్స్కు తరలించాల్సి వచ్చింది.

## భూ వివాదంలో ఘర్షణ.. పలువురికి గాయాలు

రంగారెడ్డి

హయత్ నగర్ కోహెడ లో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. గతంలో ప్లాట్ల ఓనర్లు పిర్యాదుతో హైడ్రా కూల్చివేతల చెయగా మళ్ళీ బుధవారం తమ ప్లాట్ల వద్దకి వెళ్ళిన ప్లాట్స్ ఓనర్స్ పై ఫామ్ హౌస్ యజమాని అతని బంధువులు గొడ్డళ్లు, రాళ్లతో దాడికి దిగారు. ఘటనలో పలువురికి తలలు పగిలి గాయాలు అయ్యాయి. కోహెడ సర్వే నెంబర్ 951,952 లో ప్లాట్స్ ఓనర్స్ కి ఫాంహౌస్ యాజమాన్యకి మధ్య గత కొద్ది రోజులుగా వివాదం నడుస్తుంది. కోర్టు డిక్రీ ఆర్డర్ లో ప్లాట్స్ క్లీన్ చేస్తుండగా ఫాంహౌస్ నిర్వాహకులు అడ్డుకున్నారు.

## వడ్ల ధాన్యం కొనుగోలు లో జాగ్రత్త తీసుకోవాలి

మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్: ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోపు రైతుల అకౌంట్ లో ధాన్యం డబ్బులు పడేలా జిల్లా అధికారులు పర్యవేక్షణ చేయాలి. ధాన్యం కొనుగోలు లు ఎలాంటి అదనపు తాలు తూకం పేరుతో రైతులను ఇబ్బందులు పెట్టవద్దు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏదైనా ఇబ్బందులు సమస్యకు సలహాలు సూచనల కోసం రైతులు టోల్ ఫ్రీ నెంబర్ 1800 4250 0333 కి కాల్ చేసి పిర్యాదు చేయవచ్చని తెలిపారు. వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తాగునీరు, రాత్రి వేళ ఇబ్బందులు లేకుండా విద్యుత్ దీపాలు ఉ ండేలా చూసుకోవాలని ఆదేశించారు.

## కాలుష్యం వెదజల్లుతున్న రెడీమిక్స్ ప్లాంట్

రంగారెడ్డి మే 1

ఎలాంటి ప్రభుత్వ అమతి లేకుండా కాలుష్యం వెదజల్లే రెడీమిక్స్ ప్లాంట్ కొనసాగుతుంది. ఇటీవలనే పొంచి ఉన్న కాలుష్యం... రోగాల బారిన ప్రజలని లో కథనం ప్రచురితమైంది. దీంతో అధికారులు స్పం దించి రెడ్ మిక్స్ ప్లాంట్ కు నోటీసులు జారీ చేశారు. కానీ ఇప్పటివరకు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోకపోవడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో స్థానికులు రెడ్ మిక్స్ ప్లాంట్ పై పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే శంషాబాద్ మండల పరిధి లోని నర్కూడ గ్రామంలో గత కొంతకాలంగా నిబంధనలకు విరుద్ధంగా రెడీమిక్స్ ప్లాంటు కొనసాగుతోంది. 111 జీవో పరిధిలో నిర్వహిస్తున్న ఈ ప్లాంట్ కారణంగా నిత్యం తీవ్రమైన కాలుష్యం వెదజల్లుతుంది.దీంతో స్థానికులు పలుసార్లు పంచాయితీ, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులకు తమ సమస్యను వెల్లిబుచ్చారు. ప్రజల సమస్యలను గుర్తించి ప్రచురితమైంది. దీంతో దీంతో అధికారులు స్పందించారు.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నర్కూడ గ్రామపంచాయతీ కార్యదర్శి వజ్ర లింగం సదరు రెడీమిక్స్ ప్లాంటు నిర్వాహకులకు ఎంపీడీవో మున్నీ ఆదేశాల మేరకు నోటీసులు జారీ చేశారు. రెడీమిక్స్ ప్లాంట్ నిర్వహణకు ఉన్న పత్రాలు, ఇతరత్రా అనుమతులను మూడు రోజుల్లో మండల పరిషత్ కార్యాలయంలో సమర్పించాలని అందులో పేర్కొన్నారు.కానీ గడువు దాటినా సదరు రెడీమిక్స్ ప్లాంట్ నిర్వాహకులు ఇప్పటివరకు తమ ప్లాంట్ కు సం బంధించి ఎలాంటి అనుమతి పత్రాలు అందజేయకపోవడం విడ్డూరం. అసలు 111 జీవో పరిధిలో ఉ న్న నర్కూడ గ్రామంలో రెడీ మిక్స్ ప్లాంట్ నిర్వహణకు ఎలాంటి అనుమతులు లేవు. ప్లాంటు నిర్వహణ వల్ల ప్రతినిత్యం తీవ్ర వాయు కాలుష్యం,దుమ్మూధూళి రావడంతో వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.కాలు ష్యం పంటల దిగుబడి పై కూడా ప్రభావం పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటై న రెడ్ మిక్స్ ప్లాంట్ పై అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. రెడీమిక్స్ ప్లాంట్ కు ఇప్పటికే రెండుసార్లు నోటీసులు జారీ చేశాం. ఈ విషయం ఇటీవల నా దృష్టికి వచ్చింది. రెడీమిక్స్ ప్లాంట్ కు సంబంధించి పూర్తి వివరాలు సేకరించి తగిన చర్యలు తీసుకుంటామంటున్నారు అధికారులు

## కుల వర్ణ లింగ వివక్ష వ్యతిరేకంగా పోరాడిన మహాత్మ బసవేశ్వర స్వామి

జగిత్యాల,

సమాజంలో కుల, వర్ణ, లింగ వివక్షతకు వ్యతిరేకంగా బసవేశ్వర స్వామి పోరాడారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి తెలిపారు బుధవారం జగిత్యాల పట్టణంలోని దరూర్ క్యాంపు బసవ కూడలి వద్ద గల జగద్గురువు మహాత్మ బసవేశ్వర స్వామి విగ్రహానికి మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పూలమాలలు వేసి బసవేశ్వర స్వామి జయంతి ఉ త్సవాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ మూఢనమ్మకాలు బలంగా ఉన్న పూర్వపు రోజుల్లో తన బోధనల ద్వారా ప్రజలను మూఢాచారాల నుండి కాపాడారని తెలిపారు.సమానత్వాన్ని బోధించిన అభ్యుదయవాది జగద్గురువు మహాత్మ శ్రీ బసవేశ్వర జయంతిని ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమని అన్నారు.

# కొత్త డీజీపీ ఎవరు

## రేసులో ఆరుగురు.. తెరపైకి సౌమ్య మిశ్రా

హైదరాబాద్, మే1,

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖకు తదుపరి బాస్ ఎవరు? అనే చర్చ మొదలైంది. ఈ ఏడాది సెప్టెంబర్ 6వ తేదీతో డీజీపీ డా.జితేందర్ పదవీకాలం ముగుస్తుండటంతో ఆయన తర్వాత ఎవరు బాధ్యతలు స్వీకరిస్తారనేది ఆసక్తికరంగా మారింది.దీని కోసం ప్రభు త్వం తీవ్ర కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 7 మంది ఐపీఎస్ అధికారులతో ప్యానెల్ లిస్ట్ను సిద్ధం చేసినట్టు సమాచారం. జాబితాను యూపీఎస్సీకి సిఫారసు చేసిందని తెలుస్తోంది. ఈ లిస్ట్ నుంచి యూపీఎస్సీ ముగ్గురు అధికారుల పేర్లను సిఫారసు చేస్తుంది.వారిలో ఒకరిని రాష్ట్ర ప్రభుత్వం డీజీపీగా నియమించే అవకాశం ఉంటుంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేసిన సీనియర్ ఐపీఎస్ అధికారుల్లో తెలంగాణకు తర్వాత డీజీపీ ఎవరు కాబోతున్నారనే అంశంపై స్పష్టత వస్తుంది.రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేసిన ప్యానెల్ లిస్టులో 1990 బ్యాచ్కు చెందిన రవిగుప్తా, 1991బ్యాచ్కు చెందిన సీవీ ఆనంద్, 1994 బ్యాచ్కు చెందిన ఆప్టే వినాయక్ ప్రభాకర్, కొత్తకోట శ్రీనివాస్రెడ్డి, బీ శివధర్రెడ్డి, డా. సౌమ్యమిశ్రా, శిఖా గోయల్ ఉ న్నట్టు తెలుస్తోంది. కొత్త డీజీపీ నియామకంలో సీనియా రిటీకి ప్రాధాన్యం ఇవ్వనున్నారు.అయితే రవి గుప్తా, సీవీ ఆనంద్, బీ శివధర్రెడ్డి, సౌమ్యమిశ్రా పేర్లు ప్రముఖంగా వినిపిస్తు న్నాయి. రవి గుప్తా ప్రస్తుతం హోం స్పెషల్ చీఫ్ సెక్రటరీగా ఉన్నారు. ఆయన గతంలో 2023 డిసెంబర్ నుంచి 2024 జూలై వరకు డీజీపీగా కూడా పనిచేశారు. ఇంటెలిజెన్స్ చీఫ్గా ఉన్న శివధర్రెడ్డి వచ్చే ఏడాది ఏప్రిల్లో రిటైర్ కానున్నారు.సీవీ ఆనంద్ ప్రస్తుతం హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్గా వ్యవహరిస్తున్నారు. సీవీ ఆనంద్ 2028 జూన్లో రిటైర్ కానున్నారు. సౌమ్య మిశ్రా, శిఖా గోయల్తో పాటు ఏడీజీలు మహేశ్ మురళీధర్ భగవత్, సజ్జనార్, స్టీఫెన్ రవీంద్ర పేర్లు కూడా వినిపిస్తున్నాయి. తీర్పు ప్రకారం రాష్ట్ర ప్రభు త్వం డీజీ కేడర్లోని సీనియర్ ఐపీఎస్ అధికారుల జాబితాను యూపీఎస్సీకి పంపా ల్సి ఉంటుంది. యూపీఎస్సీ ముగ్గు రు అధికారుల ప్యానెల్ను సిఫారసు చేస్తుంది. వారిలో ఒకరిని డీజీపీగా నియమించాలి. డీజీపీగా నియమితులయ్యే అధికారికి కనీ సం 30 ఏళ్ల సర్వీసు ఉండాలి. డీజీ లేదా ఏడీజీ ర్యాంక్ కలిగి ఉ ండాలి. కనీసం ఆరు నెలల సర్వీసు మిగిలి ఉండాలి.నియామకంపై సుప్రీంకోర్టు ఈ ఏడాది జనవరిలో ఉత్తర్వులు జారీ చేసింది. జస్టిస్ సూ ర్యకాంత్, జస్టిస్ దీపాంకర్దత్తా, జస్టిస్ ఉజ్జల్భుయాన్తో కూడిన బెంచ్ కీలక తీర్పు ఇచ్చింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం తెలంగాణకు డీజీపీగా ఉన్న జితేందర్ పదవీ కాలం సెప్టెంబర్ 6న ముగుస్తుంది.అందులో భా గంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్త డీజీపీ నియామకానికి రంగం సిద్ధం చేస్తున్నట్టు సమాచా రం. రవిగుప్తా, బీ శివధర్రెడ్డిలతో పోలిస్తే సీవీ ఆనంద్, ఆప్టే వినాయక్ ప్రభాకర్, సౌమ్య మిశ్రా, శిఖా గోయల్లకు ఎక్కు వ పదవీ కాలం ఉండటంతో రాష్ట్ర ప్రభు త్వం ఎవరిని తెలంగాణ కు కొత్త డీజీపీగా నియమిస్తుందో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి





వైఎస్ఆర్ జిల్లా, మే 1(భారత శక్తి): పరిశ్రమల స్థాపనతోనే జిల్లా ఆర్థిక ప్రగతి సాధిస్తుందని, జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్ నందు జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి)సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

మాట్లాడుతూ... జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి.. మరింత విస్తృత పరిచేందుకు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టు ఆయన పారిశ్రామిక రంగాన్ని.. మరింత అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడుల ప్రోత్సాహకాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. అదే దిశగా జిల్లాలో కూడా పారిశ్రామిక రంగాన్ని మరింత పటిష్టం చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన ఇండస్ట్రీయల్ పాలసీకి అనుగుణంగా జిల్లా ఆర్థిక అభివృద్ధికి దోహద పడేలా.. జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఔత్సహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివ్వనున్నట్లు తెలిపారు.కొత్తగా పారిశ్రామిక రంగంలోకి అడుగిడాలనుకున్న వారికి ఆర్థిక ప్రాత్సాహాన్ని అందించేలా బ్యాంకర్లతో సమన్వయం చేయడం జరుగుతుందన్నారు. పరిశ్రమల ప్రమోషన్ కు సంబందించి ఇంకా ఏవైనా అప్లికేషన్లు పెండింగ్ లో ఉంటే.. వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లా స్థాయి నుండి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో యువతకు పారిశ్రామిక పెట్టుబడులు, యూనిట్ల స్థాపణపై అవగాహన పెంపొందించాలన్నారు.పారిశ్రామిక అభివృద్ధి పాలసీ (ఐ.డి.పి.) 2023-27 ద్వారా ఎస్సి, ఎస్టీ కేటగిరీకి సంబంధించి 19 ట్రాన్స్పోర్ట్ వాహనాల ఇన్వెస్ట్మెంట్ సబ్సిడీ కింద రూ 1.93 కోట్ల రాయితీ మంజూరుకు కమిటీ ఆమోదం తెలుపగా.. ట్రాన్స్పోర్ట్ వెహికలకు సంబంధించి తనిఖీ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ మేరకు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సంబందిత వివరాలను సమావేశంలో కలెక్టర్ కు వివరించగా.. ఆయా అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం చాంద్ బాషా, ఏపీఐఐసీ జెడ్ ఏం శ్రీనివాసమూర్తి, మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్ర, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ సురేష్, ఐపివోలీడ్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ జనార్దన్,డిప్యూటీ కమిషన్ ఆఫ్ లేబర్ శ్రీకాంత్ నాయక్,డిక్కీ కోఆర్డినేటర్ శివ శంకర్, ఏపీఐఐసీ ప్రతినిధులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు,అగ్నిమాపక డిఐఆర్ఎఫ్ అధికారులు,డిటిఓ అధికారులు, వాణిజ్య పన్నుల శాఖ, ఏపీఎస్ పిడీసీఎల్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాల పురోగతి భేష్...!

## -జిల్లా ఇంచార్జి అధికారి (రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమీషనర్ %డ% ప్రభుత్వ ఎక్స్ అఫిషియో సెక్రెటరీ) సౌరబ్ గౌర్




కడప, మే 1(భారత శక్తి) : స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో భాగంగా.. జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు ఆశాజనకంగా, చురుగ్గా సాగుతుండడం హర్షణీయం అని జిల్లా ఇంచార్జి అధికారి (రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమీషనర్ %డ% ప్రభుత్వ ఎక్స్ అఫిషియో సెక్రెటరీ) సౌరబ్ గౌర్ సంతోషం వ్యక్తం చేశారు. కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో... జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జేసీ అదితిసింగ్ లతో కలిసి జిల్లా ఇంచార్జి అధికారి (రాష్ట్ర పౌర సరఫరాల శాఖ.కమీషనర్ %డ% ప్రభుత్వ ఎక్స్ అఫిషియో సెక్రెటరీ) సౌరబ్ గౌర్.. జిల్లా అభివృద్ధి కార్యక్రమాలపై సంబందిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి అధికారి సౌరబ్ గౌర్ మాట్లాడుతూ.. జిల్లాలోని కొప్పర్తి ఇండస్ట్రియల్ పార్క్ రానున్న 10 సంవత్సరాల్లో అతిపెద్ద ఇండస్ట్రియల్ క్లస్టర్ గా అభివృద్ధి చెందుతుందని, అందుకు తగ్గ అన్ని రకాల వనరులు మనకు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రధానంగా కొప్పర్తి ఇండస్ట్రియల్ క్లస్టర్ లో సిసి కెమెరాలు, ఎలెక్ట్రిక్ స్మార్ట్ మీటర్స్, టెలికాం కేబుల్స్ తోపాటు టెలివిజన్ మాన్యుఫ్యాక్చర్ కంపెనీలను అభివృద్ధి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు. అందుకు సంబంధించిన కంపెనీలతో మాట్లాడి డిపిఆర్ లను కూడా సిద్ధం చేయాలని సంబందిత జిల్లా అధికారులకు సూచించారు. స్టార్ట్ అప్ కడప ఇంప్లిమెంటేషన్ లో భాగంగా జిల్లా కేంద్రంలో అధునాతన వసతులతో స్టార్ట్ అప్ సెంటర్ (ఎంటర్ ప్రెన్యూర్షిప్ సెంటర్) భవన నిర్మాణం కోసం ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని.. ఈ నిర్మాణం పూర్తయితే.. నూతన పారిశ్రామికవేత్తలకు అన్ని రకాల నైపుణ్యాలను సమకూర్చి జిల్లా ఆర్థిక పురోగతికి అడుగులు వేయడం జరుగుతోందన్నారు. అంతేకాకుండా.. అన్ని రంగాల్లో జిల్లా ఆర్థిక పురోగతిపై సంబందిత శాఖల జిల్లా అధికారులతో జిల్లా ప్రత్యేక అధికారి సౌరబ్ గౌర్ సమీక్షించారు. సంబంధిత అంశాల్లో సలహాలు, సూచనలు అందించి భవిష్యత్తులో జిల్లా ఆర్థిక ప్రగతిని మూడు రెట్లు పెంచేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. ప్రాథమిక రంగాలతో పాటు.. రానున్న ఐదేళ్లలో జిల్లాలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల వివరాల ప్రణాళికలను పిపిటి ద్వారా క్షుణ్ణంగా వివరించడం జరిగింది.ఈ సందర్భంగా స్వర్ణాంధ్ర సాధనలో భాగంగా జిల్లాలో ప్రధానంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు. ప్రధానంగా జిల్లా ముఖచిత్రంతో పాటు.. స్వర్ణాంధ్ర ఏ2047, డిఆర్డీఏ, ఎంజిఎన్ఆర్ఈజీఎస్, డ్వామా- పీఎంకేఎస్ వై 2.0, ఎపిఐఐసి, జిల్లా పరిశ్రమల కేంద్రం, వ్యవసాయం, ఉద్యాన.పంటల సాగు తదితర అనుబంధ అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు, ప్రాథమిక రంగాలకు చెందిన వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# 10వ తరగతి ఫలితా లలో ప్రభంజనం సృష్టించిన తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల మరియు కళాశాల బెల్లంపల్లి (బాలికలు-1)



మంచిర్యాల/బెల్లంపల్లి,మే 01, (భారత శక్తి):10వ తరగతి ఫలితాలలో తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల మరియు కళాశాల బెల్లంపల్లి (బాలికలు-1) విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచారు. అక్షయ(557/600), సుహైరా(553/600), హరిణి(545/600), సంజన(536/600), రమ్యశ్రీ(534/600) భవిత(534/600) ఇలా 16 మంది విద్యార్థినులు 500కు పైగా మార్కులు సాధించారు. 10వ తరగతి ఫలితాలలో 4వ సారి 100 శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల ప్రిన్సిపాల్ యం.డి.నీలు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థినుల అంకితభావం, ఉపాధ్యాయుల కృషి ఫలితం మరియు టెమిరీస్ అధికారుల సహాయ సహకారాలతో ఉత్తమ ఫలితాలు వచ్చాయని ప్రిన్సిపాల్ యం.డి.నీలు విద్యార్థినులను సన్మానించి ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

# అర్హులందరికీ విడతలవారీగా ఇందిరమ్మ ఇండ్లు వస్తాయి: ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి



చెన్నూర్/ మంచిర్యాల,మే 01,(భారత శక్తి): నియోజకవర్గంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వ పథకాలు అందుతాయని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని, అందరికీ ఒకేసారి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావని, విడతలవారీగా అర్హుల జాబితా తయారవుతుందని పూర్తి పారదర్శకంగా ఈ ప్రక్రియ నియోజకవర్గంలో కొనసాగుతుందని అన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ ఫలాలు అందుతాయని దానికి కొంత సమయం పడుతుందని వీలైనన్ని ఎక్కువగా ఇందిరమ్మ ఇండ్లు నియోజకవర్గానికి మంజూరు అయ్యేలా కృషి చేస్తానని ఈ సందర్భంగా చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తెలిపారు.

# నియోజకవర్గంలో లేబర్ ఆఫీస్ లేకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు: భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షుడు షేక్ సైదా

సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) మే01:సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో గురువారం భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షుడు షేక్ సైదా ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణంలోని మొదటి జెండాను శాంతి స్తూపం వద్ద అధ్యక్షుడు షేక్ సైదా ప్రధాన కార్యదర్శి వినాయకరావు ఎగరవేయగా రెండవ జెండాను టౌన్ హాల్ వద్ద ఉపాధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు (పెద్దబ్బాయి), గౌరవ అధ్యక్షులు మన్యం సైదులు, సహాయ కార్యదర్శి అయితగాని నర్సింహారావు ఎగరవేశారు.

మూడవ జెండాను కోశాధికారి ఏలియా మేస్త్రి రాడ్ బెండింగ్ వెంకన్న సెంట్రింగ్ నాగుల్ మీరా సెంట్రింగ్ హుస్సేన్లు పిట్టల రమేష్ లు నాలుగు జెండాను పవనపుత్ర హౌసింగ్ పెయింటర్స్ అధ్యక్షుడునాయుడు పెయింటింగ్ వర్కర్స్ తో కలిసి ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు షేక్ సైదా మాట్లాడుతూ ప్రపంచ భవన నిర్మాణ కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలియజేశారు అత్యధిక కార్మికులు ఫ్యాక్టరీలు



పరిశ్రమలు హుజూర్నగర్ నియోజకవర్గంలో ఉన్నా లేబర్ ఆఫీస్ లేకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానన్నారు.లేబర్ ఆఫీస్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసేలా పార్టీలకతీతంగా అన్ని కార్మిక సంఘాలు కృషి చేయాలన్నారు. మే డే ను విజయవంతం చేసిన భవన నిర్మాణ కార్మికులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ నాగుల్ మీరా,రాధారెడ్డి, రాడ్ బెండింగ్ శ్రీను,టైల్స్ నాగయ్య కర్నే శీను, రాడ్ బెండింగ్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం విక్రయిస్తే లబ్ధిదారులకు రేషన్ కార్డు రద్దు: జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్

మంచిర్యాల,మే 1, (భారత శక్తి):అర్హులైన నిరుపేద ప్రజలకు ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తుందని, ఈ బియ్యం విక్రయించిన లబ్ధిదారుల రేషన్ కార్డు రద్దు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. చౌక ధరల దుకాణాల ద్వారా జిల్లాలోని తాండూర్ మండలం అచలాపూర్ గ్రామానికి చెందిన 11 మంది రేషన్ కార్డుదారులు తాము ప్రభుత్వం ద్వారా పొందిన సన్నబియ్యంను విక్రయించిన సమాచారం మేరకు సంబంధిత లబ్ధిదారుల రేషన్ కార్డులు రద్దు చేయడం జరిగిందని తెలిపారు. 11 మంది రేషన్ కార్డుదారులు అచలాపూర్ గ్రామానికి చెందిన కుంకుమొట్టి మహేష్ కు బియ్యం విక్రయించిన సమాచారంతో మహేష్ నివాసంలో తనిఖీలు చేయగా సన్నబియ్యం విలువలు లభించాయని, జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం సంబంధిత రేషన్ కార్డుదారుల కార్డులను రద్దు చేయడం జరిగిందని తెలిపారు. నిరుపేదల కోసం చౌక ధరల దుకాణాల ద్వారా అర్హత గల రేషన్ కార్డుదారులకు పంపిణీ చేస్తున్న సన్న బియ్యం విక్రయించినట్లయితే సంబంధిత కార్డులు రద్దు చేయడంతో పాటు కార్డుదారులు, బియ్యం కొనుగోలు చేసిన



వారిపై చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను తిప్పి కొట్టండి మేడే సందర్భంగా టి యు సి ఐ డిమాండ్

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, మే01: కార్మిక వర్గం పోరాట సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో 15 చట్టాల ప్రభుత్వం అడ్రస్ లేకుండా చేస్తుంది మిగతా 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా ఆమోదించి అమలు చేయడం వలన కార్మికులను కట్టు బానిసలుగా మార్చబోతుందని దీనికి వ్యతిరేకంగా కార్మికులు ఉద్యమించాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ( టియుసిఐ) కామారెడ్డి జిల్లా కార్యదర్శి ఏ ప్రకాష్ కార్మికులకు పిలుపునిచ్చారు. 139 మే డే సందర్భంగా కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలంలో బస్టాండ్ ఎదుట గ్రామపంచాయతీ వర్కర్స్ తో టి యు సి ఐ ఆధ్వర్యంలో అరుణ పథకాలను ఎగరవేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల రెగ్యులరేజేషన్ కై సమాన పనికి సమాన వేతనంక ఉద్యోగ సామాజిక భద్రతకై జీవించడానికి సరిపడే లివింగ్ వేతనాలకై పీఎఫ్ ఈఎస్ఐ సంక్షేమ బోర్డులకే పోరాడాలని వారు అన్నారు. అసంఘటిత కార్మిక వర్గానికి ఎలాంటి సోషల్ సెక్యూరిటీ లేదని సంక్షేమ రాజ్యంలో సామాజిక భద్రత కల్పించిన ప్రభుత్వ బాధ్యత కానీ ఆ బాధ్యత నుండి మరిచిపోయిందని ఒక ప్రక్క కార్పొరేట్లకు 15 లక్షల కోట్లు రాయితీలు కారు చౌక ప్రభుత్వ రంగ సంస్థలను అప్పగించడం జరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు జి సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ కిషోర్ జిల్లా కోశాధికారి బి కిషోర్ గ్రామపంచాయతీ వర్కర్స్ గంగరాజు, రాజయ్య, సాయిలు, లక్ష్మణ్, కారోబార్ రాజేందర్, శ్రీధర్, శంకర్, రాజేందర్ నాయక్, కార్మికులు లింబవ, బాలరాజువ్వ , పద్మ, శ్రీరామ్, రాజు, శివరామరాజు తదితరులు పాల్గొన్నారు.




# 139వ కార్మికుల దినోత్సవ మే డే వేడుకలు

మందమర్రి, మే 1 (భారత శక్తి విలేఖరి ): మందమర్రి ఐ ఎన్ టి యు సి పట్టణ అధ్యక్షుడు వడ్లకొండ రంజిత్ గౌడ్ ఆధ్వర్యంలో ఐ న్ టి యు సి సెక్రటరీ జనరల్, కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి జనక్ ప్రసాద్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు, సింగరేణి కోల్ మెన్స్ లేబర్ యూనియన్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాంశెట్టి నరేందర్ ఆదేశానుసారంగా మందమర్రి పాత బస్టాండులో ఫ్లైఓవర్ కింద జండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికులు, వివిధ సంఘాల నాయకులు, ఆటో యూనియన్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం పట్టణ అధ్యక్షులు రంజిత్ గౌడ్ మాట్లాడుతూ అమెరికాలోని చీకాగో నగరంలో లో 1886వ సంవత్సర%శీ%లోని జరిగిన కార్మిక ఉద్యమంలో రోజుకు 8 గంటలు పని వేళలు మాత్రమే వుండాలి అని ఉద్యమం యొక్క ముఖ్య ఊద్దేశం, ఆ ఉద్యమంలో లక్ష మంది కార్మికులు పాల్గొనడం జరిగింది, కార్మికులను అనిచివేసేందుకు జరిగిన కాల్పుల్లో వంద మందికి పైగా కార్మికులు మరణించడం జరిగింది. ఆ చనిపోయిన వంద మందికి గుర్తుగా ప్రతి సంవత్సరం మే 1వ తారీఖున మే డే జరుపుకోవడం జరుగుతుందని రంజిత్ గౌడ్ తెలిపారు.



## మే డే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై పోరాడుదాం, లేబర్ కోట్ల రద్దుకై కేంద్ర ప్రభుత్వంతో పోరాడుదాం : జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, మే01: మేడే సందర్భంగా కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో మేడే జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది అనంతరం కార్మికులను ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ, మేడే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.కార్మికులకు ఉద్యోగ భద్రత లేదని కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను రద్దుచేసి కొత్త 4 లేబర్ కోడ్ లను తీసుకురావడం కార్మిక ద్రోహం అని అన్నారు. వీటికి నిరసనగా మే 20న దేశవ్యాప్త సర్వత్రిక సమ్మెలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. దేశంలో 47 కోట్ల మంది శ్రమజీవులలో కేవలం ఏడు కోట్ల మంది కార్మికులకు మాత్రమే ఉద్యోగ భద్రత తగిన వేతనాలతో జీవిస్తున్నారని మిగతావారు బతుకు భద్రత లేక కొట్టుమిట్టాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగం కోర్టుల గురించి గొప్పలు వల్లించే కేంద్ర ప్రభుత్వం సమాన పనికి సమాన వేతనం అనే సుప్రీంకోర్టు తీర్పును ఎందుకు అమలు చేయడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. చివరికి కార్మికులు జీవించడానికి సరిపడే వేతనాలు ఇవ్వాలని పోరాడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో బిజెపి కేంద్ర ప్రభుత్వం 15 చట్టాలను అడ్రస్ లేకుండా చేస్తూ మిగతా 29 చట్టాలను నాలుగు లేబర్ కోట్స్ ఆమోదించి అమలు చేయడం వల్ల కార్మికులు యజమానులకు కట్టు బానిసలుగా మారుతారని అన్నారు.సమ్మె వేతనాల గురించి బేరసరాలు లేకుండా చేయడం అధిక పనిగంటలు నియమిత కాలపరిమితి గల ఎంప్లాయ్మెంట్ ఉండే విధంగా నిబంధనలు పరిశ్రమల మూసివేత కార్మికుల తొలగింపునకు సులభతర అవకాశాలను కోర్సులో పొందుపరచాలని అన్నారు ఇది పూర్తిగా కార్మికుల హక్కులను హరించడమే అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అసంకటిత కార్మిక వర్గానికి ఏ విధమైన సామాజిక భద్రత లేదని అన్నారు. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్




స్కీం వర్కర్లు కార్మికులరైజేషన్ చేసి ప్రభుత్వమే కార్మికుల రిక్రూట్మెంట్ చేసుకోవాలని ఏజెన్సీ వ్యవస్థలను రద్దు చేయాలని సమాన పనికి సమాన వేతనం ఉద్యోగ భద్రతకై జీవించడానికి సరిపడే వేతనాలు పెన్షన్ పెంపు కార్మిక వ్యతిరేక లేబర్ కోర్సు అమలు నిలుపుదల కోసం మే డే పూర్తిగా మే 20 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని పోరాటానికి సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అరుణ్ సిఐటియు నాయకులు రాజ నర్సు, ప్రభాకర్, మహబూబ్ సంతోష్, ప్రవీణ్, ప్రభు, దీవెన, శివ, రాజవ్వ, సువర్ణ, సాయవ్వ, రాజమణి తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సర్వీసెస్ పరీక్ష కొరకు మైనారిటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ: జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి



మంచిర్యాల, మే 01,(భారత శక్తి): యు.పి.ఎస్.సి - సి.ఎస్ఏ.టి. 2026 (సివిల్ సర్వీసెస్) పరీక్ష కోసం 2025 - 26 విద్యా సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర మైనారిటీ స్టడీ సర్కిల్, మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 100 మంది మైనారిటీ (ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, బౌద్ధ, జైన, పార్సీలు) అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందించేందుకు దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణకు రిజర్వేషన్ల నియమం ప్రకారం మహిళా అభ్యర్థులకు 33.33 శాతం సీట్లు, అన్ని రిజర్వుడ్ కేటగిరీలలో వికలాంగులకు 5 శాతం సీట్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. స్టడీ సర్కిల్ లో మొదటిసారి ప్రవేశం పొందే అభ్యర్థులు ప్రవేశపరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని, ఎంపిక పూర్తిగా మెరిట్ ప్రాతిపదికన ఉంటుందని తెలిపారు. సివిల్ సర్వీసెస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ లో ప్రవేశం కోసం రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోని ప్రొఫెషనల్/ సాధారణ డిగ్రీ పూర్తి చేసిన మైనారిటీ అభ్యర్థులు ఆన్లైన్ లో %https://cet.cgg.gov.in, www.tmreistelangana.cgg.gov.in% వెబ్ సైట్ ద్వారా ఈ నెల 24వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చని, జూన్ 5వ తేదీన జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి అర్హత కలిగిన మైనారిటీ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## హత సాక్షి పాస్టర్ ప్రవీణ్ పగడాల జ్ఞాపకార్థ ప్రార్థన సమావేశం

### -అల్లం ప్రభాకర్ రెడ్డి టి. పి. సి. సి రాష్ట్ర అధికార ప్రతినిధి,బిషప్ దుర్గం ప్రభాకర్

### -ఏ. ఐ. సి. సి జాతీయ నాయకులు తెలంగాణా రాష్ట్ర క్రైస్తవ నాయకులు రెవ. డా. జాన్ బెన్నీ లింగం

సూర్యాపేట జిల్లా బ్యూరో(భారతశక్తి) మే 01:సూర్యాపేట పట్టణ కేంద్రంలోని శాంతినగర్ నందు బిషప్ దుర్గం ప్రభాకర్ హెప్సిబా ఆధ్వర్యంలో హత సాక్షి పాస్టర్ ప్రవీణ్ పగడాల జ్ఞాపకార్థ ప్రత్యేక ప్రార్థన సమావేశం ఘనగా నిర్వహించి వెయ్యి మంది కి అన్నా దాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంనకు ముఖ్య ప్రసంగికులు బిషప్ జాషువా మండపల్లి హైదరాబాద్, అల్లం ప్రభాకర్ రెడ్డి టి. పి. సి. సి రాష్ట్ర అధికార ప్రతినిధి, ఏ. ఐ. సి. సి జాతీయ అధ్యక్షులు రెవ. జాన్ బెన్నీ లింగం, సి. సి. టి నల్గొండ జిల్లా అధ్యక్షులు పోకల అశోక్,యు. ఐసీ. జె ఏ సి జాతీయ అధ్యక్షులు బెజవాడ రవికుమార్ లు పాల్గొని మాట్లాడుతూ ప్రవీణ్ పగడాల మరణం క్రైస్తవ లోకానికి తీరని లోటని సంతాపం తెలుపుతూ మంచి వక్తను సమాజం కోల్పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో కె. వి. పి. యస్ జిల్లా అధ్యక్షులు కోట గోపి, సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ గడ్డం డేవిడ్ రాజు, సూర్యాపేట పట్టణ అధ్యక్షులు



రెవ. గాబ్రియేల్, సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్, కోదాడ అధ్యక్షులు రెవ. డా. వి. యెషయా, తుంగతుర్తి అధ్యక్షులు రెవ. బాకీ పరంజ్యోతి, హుజూర్నగర్ చైర్మన్ రెవ. తలకప్పల సుధాకర్,పాస్టర్ ఉటుకూరి రాజు, రెవ. బాబు రావు, రెవ. ధరవత్ లాకునాయక్, బ్రదర్ బొజ్జ ప్రశాంత్,రెవ. ఎర్పుల క్రిస్టోఫర్, సుందర్ రావు, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కార్మిక వర్గ హక్కులను కాలరాస్తున్న బిజెపి కేంద్ర ప్రభుత్వం : బిఎల్ టియు రాష్ట్ర అధ్యక్షులుఎ దండి వెంకట్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యస్. సిద్దిరాములు



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, మే01: అంతర్జాతీయ శ్రామిక వర్గ మేడే దినోత్సవం సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ బిఎల్ టియు ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు నగరంలో 26 చోట్ల జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు.ముందుగా సుభాష్ నగర్ లో గల బహుజన కమ్యూనిస్టు (బిఎల్ పి) జిల్లా కార్యాలయం వద్ద సుత్తి కొడవలి అశోక చక్రంతో కూడిన పార్టీ జెండాను ,మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద జరిగిన బిఎల్ టీయూ కార్మిక జెండాను దండి వెంకట్ ఆవిష్కరించారు.శివాజీ నగర్ లో గల తెలంగాణ బహుళజన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ రాష్ట్ర కార్యాలయం వద్ద బిఎల్ టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం ,రాష్ట్ర అధ్యక్షులు ఎస్.సిద్ది రాములు, మేడే జెండాను ఎగురవేశారు, పూలే అంబేడ్కర్ నగర్ కాలనీలో బహుజన కమ్యూనిస్టు పార్టీ జెండాను బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత ఆవిష్కరించారు.

నగరంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాల అనంతరం శివాజీ నగర్ లో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ రాష్ట్ర కార్యాలయం ముందు జరిగిన మేడే బహిరంగ సభలో దండి వెంకట్,యస్, సిద్దిరాములు, మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక 4 కోడ్ లు తెచ్చి భారత బహుజన కార్మిక వర్గాన్ని కార్పోరేట్ కంపెనీలకు కట్టు బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తున్నందని కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాలకు వ్యతిరేకంగా బహుజన శ్రామిక వర్గం పెద్ద ఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు.బిఎల్ టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. సిద్ది రాములు మాట్లాడుతూ, బీడీ పరిశ్రమపై కేంద్ర ప్రభుత్వం విధించిన ఆంక్షల వల్ల పరిశ్రమ సంక్షోభంతో దేశవ్యాప్తంగా పరిశ్రమపై ఆధారపడిన 10 కోట్ల మంది బీడీ కార్మికులు ఉపాధి అవకాశాలు కోల్పోయరని ఆవేదన వ్యక్తం చేశారు.

బీడీ పరిశ్రమ పై,జి,యస్, టీ,ని, కొప్టా చట్టం ను తొలగించి, బీడీ పరిశ్రమ లో పనిచేయు కార్మికులకు ఎలాంటి షరతులు లేకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం 5000,రూ,ల,జీవన భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు,బీడీ పరిశ్రమపై ఆధారపడిన కార్మికులు 90% బహుజన శ్రామిక వర్గ మహిళలేన మహిళల అభివృద్ధి కోసం పాటుపడుతున్నామని ప్రగల్భాలు పలికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా కార్మికుల శ్రమ దోపిడికి పాల్పడే పెట్టుబడిదారలకు వత్తాసు పలుకుతున్నారని ఆమె విమర్శించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయుూ, రాష్ట్ర,ఉపాధ్యక్షులు,బి.జగదీష్,రాష్ట్ర,కోషదికారి,సైయ్యద్,బీడీ టేకేదార్ యూనియన్,రాష్ట్ర అధ్యక్షులు, మంత్రి సుదర్శన్,నిజామాబాద్ జిల్లా అంకం శ్రీనివాస్,రమేష్,గంగాధర్ ,ప్యాకర్స్,యూనియన్ ,నాయకులు,సాయగౌడ్,సాయిలు,గంగాదర్,కయ్యూమ్,నర్సిములు,బిఎల్ టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్, జిల్లా ఉపాధ్యక్షులు టి.రాజ్ కుమార్, నగర అధ్యక్ష, కార్యదర్శులు అనిల్ కుమార్, గంగా శంకర్, వాటర్ సెక్షన్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు రాహుల్, హరిష్,శానిటేషన్ జవాన్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కె.వెంకట్ స్వామి, ప్రవీణ్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు నవీన్, ఎల్లయ్య,బహుజన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ సీనియర్ నాయకులు ఆర్. మురళి, శ్రీశైలం, వసంత్, మోహన్ గౌడ్, అబ్బాపూర్ సాయిలు బీడీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మే డే స్ఫూర్తితో సమ్మె హక్కును కాపాడుకుంటాం- సిఐటియు

మందమర్రి,మే 1 (భారత శక్తి విలేఖరి ): 139వ మే డే రోజును పురస్కరించుకొని గురువారం సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మందమర్రి ఏరియాలోని అన్ని గనులపై ఆయా పిట్ సెక్రటరీలు జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఆయా గనుల పైకి ముఖ్య అతిథులుగా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కామ్రేడ్ నాగరాజు గోపాల్ కేకే ఓసీపీ కీ, బ్రాంచ్ అధ్యక్షులు ఎస్ వెంకట స్వామి కాసిపేట 2 గనికి, ఉపాధ్యక్షులు రామగిరి రామస్వామి రామకృష్ణాపూర్ సిహెచ్పి, సివిల్ ఆఫీస్ కు, బ్రాంచ్ ఉపాధ్యక్షులు వడ్లకొండ ఐలయ్య, బ్రాంచ్ సెక్రటరీ అల్లి.రాజేందర్ కేకే 5, సివిల్ డిపార్ట్మెంట్కు ముఖ్య ఆహ్వానితులుగా హాజరై జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న నాలుగు లేబర్ కోడలలో సమ్మె లేకుండా చేసేలా కుట్ర పన్నుతుండగా చికాగో అమరవీరుల స్ఫూర్తితో సమ్మె హక్కును కాపాడుకుంటామని, 8గం.ల పని కోసం చికాగోలో పలువురు కార్మికులు అమరులయ్యారని వారి స్ఫూర్తితో పని గంటల పెంపును వ్యతిరేకిస్తూ అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి వెనక్కు తీసుకునేలా చేస్తామని అన్నారు. కలిసి మెలిసి ఉండే శ్రామికుల మధ్య కులం, మతం పేరుతో చిచ్చు పెడుతూ కార్మికులను విడగొట్టాలనీ చూసే వారికి తగిన బుద్ధి చెప్పేలా మేమంతా శ్రామికులం అంటూ అన్నదమ్ముల వలె కలిసి ఉండాలన్నారు. ప్రతి కార్మికుడు తన వంతు బాధ్యతగా నాటి అమరవీరుల స్ఫూర్తితో ఆందోళనలు ప్రదర్శనలో పాల్గొనాలని



అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా మే 20న జరిగే సమ్మె ను విజయవంతం చేసి నరేంద్ర మోడీ కార్మిక వ్యతిరేక విధానాల పట్ల తమ నిరసనను రోడ్లపైకి వచ్చి ర్యాలీలు ధర్నాల ద్వారా తెలుపాలని వారు పిలుపునిచ్చారు. యూనియన్ల జెండా రంగులు వేరైనా ఈరోజు కార్మికుల చికాగోలో అమరవీరులైన కార్మికుల స్ఫూర్తితో ఎర్రజెండాను ఎగురవేస్తారని, అంతటి ప్రాముఖ్యత ఎర్ర జెండాకు ఉందన్నారు.

వేతనాల పెంపుకై ఎర్రజెండా వైపు చూసే కార్మికులను రాజకీయ అధికారం వచ్చేసరికి ఎర్రజెండా వైపు చూడకుండా తాత్కాలిక ప్రలోభాలకు గురిచేస్తూ ఐదు సంవత్సరాల కాపరిమితి వరకు తమ చుట్టూ తింపుకుంటూన్న ప్రజా ప్రతినిధుల వైఖరి గమనించాలని అన్నారు. అనంతరం మందమర్రి మార్కెట్లోని అంబేద్కర్ విగ్రహం నుండి మార్కెట్లో ఏరియాలోని యూనియన్ ఆఫీస్ వరకు నినాదాలతో పాదయాత్ర చేస్తూ ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కమిటీ, అన్ని గనుల ఫిట్ సెక్రటరీలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులు, స్నేహితులతో ఆనందంగా గడపండి: వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)మే1:పోలీస్ అధికారులు పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులు, స్నేహితులతో



ఆనందం గడపాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులకు సూచించారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో సుధీర్ఘ కాలంగా పనిచేసి పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారులను కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. పదవీ విరమణ పొందిన వారిలో ఎస్.ఐలు యుగేందర్, రాజశేఖర్ రెడ్డి, 0కృష్ణారావు, ఎలీషా, ఏ.ఎస్. ఐ కుమారస్వామి, హెడ్ కానిస్టేబుల్ రాం రెడ్డి వున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ విభాగంలో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవను మరువమని “ పదవి విరమణ చేసిన పూర్తి సహాయ సహాయకాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్, ఏసీపీలు సురేంద్ర, నాగయ్య, అంతయ్య, ఆర్.ఐలు స్పర్జన్ రాజ్, సతీష్,శ్రీధర్, ఏ.ఓ రామకృష్ణ స్వామి, ఆర్.ఎస్.ఐ శ్రావణ్ కుమార్ తో పాటు పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మందమర్రి లో మే డే సంబరాలు

మందమర్రి, మే 1 (భారత శక్తి): ప్రపంచ కార్మిక దినం మే డే సందర్భంగా సివిల్ డిపార్ట్మెంట్ మందమర్రి లో ఘనంగా సంబరాలు జరుపుకున్నారు ఏరియా ఏఐటీయూసీ నాయకులు కంది శ్రీనివాస్ పతాక ఆవిష్కరణ గావించగా,ఏఐటీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులు బి సుదర్శన్ కార్మిక సోదరులు ఉద్దేశించి మే డే అవశ్యకతను తెలియజేసి , కార్మిక సమ్మె కు సిద్ధం కావాలని పిలుపు ఇచ్చారు.సివిల్ డిపార్ట్మెంట్ పిట్ కార్యదర్శి కలువల శ్రీనివాస్ ఆద్వర్యం లో జరిగిన ఈ



కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులు బి. సుదర్శన్ హాజరు కాగా, ఏరియా నాయకులు కంది శ్రీనివాస్, పెద్దపల్లి బానయ్య,ముల్కపల్లి వెంకటేశ్వర్లు,ప్రభాకర శర్మ హాజరు కాగా, సివిల్ పిట్ కమిటీ ఉపాధ్యక్షులు మర్రి వేంకటేశ్వర రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి బాలమురళి,నోముల శ్రీకాంత్,పిట్ కమిటీ నాయకులు సమియుద్దీన్, పూన్నం,బండి సదానందం,గణపతి, మోతే నరేష్, బండి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంలో రెండవ రోజు మజ్జిగ పంపిణి

మందమర్రి టౌన్, మే 01,(భారత శక్తి): పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో మజ్జిగ పంపిణీ చేశారు. తాసిల్దార్ సతీష్ కుమార్ తన సొంత ఖర్చులతో రెండవ రోజు మజ్జిగ పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ మండుతున్న ఎండల దృష్ట్యా కార్యాలయంకు వివిధ పనుల నిమిత్తం వచ్చిపోయే సభ్యుల సౌకర్యార్థం ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రవీందర్, ర్ ఐ. గణపతి, సిబ్బంది సాయి, శ్రీనివాస్, నాయకులు గందే. రాంచందర్, ఫిరోజ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# ఇలాంటి ప్రవర్తనను ఎవరైనా అనుమతిస్తారా?: ఆ యాక్సిడెంట్‌పై జాన్వీ సీరియస్ పోస్ట్



: సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటారు నటి జాన్వీకపూర్ సమాజంలో జరుగుతోన్న విషయాలపై తన అభిప్రాయాన్ని తెలుపుతుంటారు. తాజాగా జైపుర్‌లో జరిగిన ఓ యాక్సిడెంట్‌పై జాన్వీ సీరియస్ పోస్ట్ పెట్టారు. ఓ మహిళ మద్యం మత్తులో కారు నడుపుతూ బైక్‌ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న బాలిక అక్కడికక్కడే మృతి చెందింది. దీనిపై జాన్వీ స్పందిస్తూ మద్యం కారణంగా ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయని విచారం వ్యక్తంచేశారు.

“ఇలాంటి నిర్లక్ష్యపు ప్రవర్తనను ఎవరైనా అనుమతిస్తారా?. మద్యం తాగి వాహనం నడపడం వల్ల చుట్టూ ఉన్న వారి ప్రాణాలను కూడా ప్రమాదంలో పడేయడం సరైనది అని ఎవరైనా అనుకుంటారా?. ఈ యాక్సిడెంట్ గురించి తెలిసి దిగ్భ్రాంతికి గురయ్యాను. మద్యం కారణంగా జరిగే ప్రమాదాల్లో ఎంతోమంది జీవితాలను కోల్పోతున్నారు. మరెంతోమంది గాయాలపాలవుతున్నారు. చట్టాలను మనం ఎందుకు గౌరవించడం లేదు. కనీస అవగాహన లేకుండా చట్టవిరుద్ధంగా ప్రవర్తిస్తున్నాం” అని తన ఇన్‌స్టాలో పోస్ట్ చేశారు.

ప్రస్తుతం జాన్వీకపూర్ వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. మరికొన్ని రోజుల్లో ‘పరమ్ సుందరి’గా ( తెరపై సందడి చేయడానికి సిద్ధమయ్యారు. భాషతో సంబంధం లేకుండా అగ్రతారల సరసన వరుస అవకాశాలతో జోరు మీదున్న ఈ భామ.. తమిళంలోకి అడుగుపెట్టనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం ఆమె ఖాతాలో రామ్ చరణ్ హీరోగా నటిస్తున్న ‘పెద్ది’ ‘సన్నీ సంస్కారి కీ తులసీ కుమారి’ తదితర చిత్రాలు ఉన్నాయి.

# ప్రేక్షకుల్నీ.. నన్నూ వేరుగా చూడొద్దు



‘అబ్‌కీ బార్... అర్జున్ సర్కార్’ ( అంటూ ప్రేక్షకుల్ని ఊరిస్తూ వచ్చారు కథానాయకుడు నాని ( ఆయన నిర్మాణంలో, ఆయనే కథానాయకుడిగా తెరకెక్కిన ‘హిట్ 3’ కోసమే ఇదంతా! విభిన్నమైన కథలతో ప్రయాణం చేసే నాని... ఈసారి సొంత ఫ్రాంచైజీలో భాగమై ‘హిట్ 3’లో నటించారు. అర్జున్ సర్కార్ అనే పోలీస్ అధికారిగా తన నటనలో కొత్త కోణాన్ని ఆవిష్కరిస్తున్నారు. శైలేశ్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రం నేడు ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా బుధవారం నాని హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటించారు. ఆ విషయాలివీ...

ఒక హత్య కేసుని తెరపైకి తీసుకొచ్చి... ఇది చేసింది వీళ్లా? లేక వాళ్లా? అంటూ అనుమానాల్ని రేకెత్తిస్తూ, చివర్లో ఎవరో చెప్పే సినిమా కాదు ఇది. ఇది వేరే ప్రపంచంలో జరిగే కథ అని, తొలి రెండు సినిమాల్లా ఉండదని ప్రచార చిత్రాలతోనే చెప్పేశాం. సీటు అంచున కూర్చోబెట్టే సినిమానే కానీ, అది కేవలం అనుభవం పరంగానే. గొప్పగా థియేట్రికల్ అనుభూతిని పంచే సినిమా ఇది. అది ప్రేక్షకులకు అర్థం కావడంతోనే టికెట్లు ఇంత వేగంగా బుక్ అవుతున్నాయి.

హింసాత్మక సన్నివేశాలపై మరోసారి చర్చని లేవనెత్తింది ఈ చిత్రం. దీనిపై మీ అభిప్రాయం?

హింసని చూపించాలని తీసిన సినిమా కాదు ఇది. కథే అలాంటి సన్నివేశాల్ని కోరుకుంది. అది తెరపై సహజంగా ఉంటుంది తప్ప, హింస ఇప్పుడు బాగా అమ్ముడవుతున్న విషయం కాబట్టే ఆ సన్నివేశాల్ని చూపించినట్టు ఉండదు. చాలా స్టైలిష్‌గా, కథకి తగ్గట్టుగానే ప్రతి సన్నివేశం ఉంటుంది. ఓ కేసు తాలూకు గాఢతే తప్ప, సన్నివేశాలు ఎవ్వరినీ ఇబ్బంది పెట్టేలా ఉండవు. ‘సలార్’లో యాక్షన్ సన్నివేశాల్ని చూస్తూ ఎలా ఆస్వాదించారో, ఇదీ అంతే.

నాని సినిమా అంటే అందరూ చూసేలా ఉంటుందనే ఓ అభిప్రాయం. ఆ ఇమేజ్‌పై ఇందులోని హింస కోణం ప్రభావం చూపించదా?

ఇదొక ప్రత్యేకమైన జానర్. దీని లక్ష్య ప్రేక్షకులు వేరు. వాళ్లని ఉద్దేశించి తీసిన సినిమానే ఇది. పిల్లల్ని ఈ సినిమాకి దూరంగా ఉంచాలి. మా అబ్బాయికి ఈ సినిమా ప్రచార చిత్రాల్ని కూడా చూపించలేదు. అన్ని సినిమాలు అందరికోసం తీయలేం. లక్ష్య ప్రేక్షకుల కోసం తీసిన సినిమాతో వాళ్లని మెప్పించినా చాలు.. సినిమా పెద్ద విజయం సాధిస్తుంది. ఇందులో బలమైన భావోద్వేగాలు ఉన్నాయి. ఓ క్రైమ్ థ్రిల్లర్ చూసిన అనుభూతిని పంచుతూనే, ఎక్కడ భావోద్వేగాలు పంచాలో అక్కడ పంచుతుంది. పోలీసు కథల్లో చాలా వరకు వ్యక్తిగత కోణం కనిపిస్తుంది. కానీ ఇందులో ఇచ్చిన మాట కోసం అనే అంశం కీలకం. ఆ మాట కోసం ఎంత దూరం వెళ్లాడన్నది ఆసక్తికరం. దర్శకుడు శైలేశ్ ఈసారి కథని ఇంకా బాగా చెప్పాడు. కథానాయిక శ్రీనిధి శెట్టి సహా, ఇందులోని ప్రతి పాత్రకీ ఓ బలమైన కారణం ఉంటుంది. ఛాయాగ్రాహకుడు సాను వర్గీస్ తన విజువల్స్‌తో గొప్పగా కథ చెబుతాడు. మిక్కీ జె.మేయర్ ఎప్పుడూ థ్రిల్లర్ సినిమాలు చేయలేదు. ఆయన సమకూర్చిన సంగీతం ఓ కొత్త అనుభూతిని పంచుతుంది.

పక్కింటి కుర్రాడి తరహా పాత్రలు మొదలుకొని... ఇప్పుడు యాక్షన్ సినిమాలతో ప్రయాణం చేశారు. ఈ మార్పు కష్టం అనిపించిందా?

ఎప్పటికప్పుడు కొత్త నేపథ్యంతో కూడిన సినిమాలతో ప్రయాణం చేస్తున్నా. ఇది ట్రాన్స్‌ఫార్మేషన్‌గా కూడా నేను చూడటం లేదు. ‘జెర్సీ’, ‘దసరా’, ‘హాయ్ నాన్న’, ‘హిట్ 3’ ( 3) ఇలా భిన్నమైన కథల్ని ఎంచుకున్నా. ఇలా ఎప్పటికప్పుడు కొత్త రకమైన కథల్ని ఎంచుకోవడం, ఆ పాత్రలకి తగ్గట్టుగా ఒదిగిపోవడం నాకు కష్టంగా ఎప్పుడూ అనిపించలేదు. ఇష్టం లేకపోతే కష్టం కానీ, ఆస్వాదిస్తూ పనిచేస్తే తిరుగు ఉండదు. నాకుచేసిన పనిని మళ్లీ చేయాలంటేనే కష్టం. సెట్లో సన్నివేశాలకు అనుగుణంగా సంభాషణలు చెప్పడాన్ని చాలా ఆస్వాదిస్తా. ఒకొక్క రోజు నిద్ర లేకుండా పనిచేసినా ఇబ్బంది అనిపించదు. అదే సన్నివేశాలకి మరోసారి డబ్బింగ్ థియేటర్‌కి వెళ్లి డబ్బింగ్ చెప్పాలన్నప్పుడు చాలా అలసిపోతుంటా.

ప్రేక్షకులు ఈ మధ్య థియేటర్లకి రావడం లేదనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి కదా...

తరచూ వినిపించే మాట ఇది. థియేటర్‌కి వెళ్లి చూడాలనే ఆత్రుతని మన సినిమా కలిగిస్తే ప్రేక్షకులు థియేటర్‌కి ఎందుకు రారు? కచ్చితంగా వస్తారు. అప్పుడప్పుడూ ఒక నెలపాటు థియేటర్ల దగ్గర హడావుడి తగ్గిందనగానే ‘ప్రేక్షకులు థియేటర్లకి రావడం లేదు’ అంటుంటారు. అలాంటిదేమీ ఉండదు. వాళ్లు మంచి సినిమా వచ్చిన ప్రతిసారీ తప్పకుండా థియేటర్‌కి వస్తున్నారు. నేనూ ప్రేక్షకుల్లో ఒకడినే. వాళ్ల నుంచి నన్ను ఎప్పుడూ వేరుగా చూడొద్దంటుంటా. ప్రేక్షకుల్లో ఒకడిగా ఉంటూనే, నిజాయతీగా సినిమాలు చేసుకుంటూ వస్తున్నా.

చిరంజీవితో మీరు నిర్మించబోయే సినిమా సంగతులేమిటి?

చిరంజీవి సినిమాకి నేను నిర్మాతనే అనే విషయం ఇంకా నమ్మశక్యంగా లేదు. అది కూడా నా శైలిలోనే ప్యాషన్‌తో చేయనున్న సినిమా. ఎప్పుడెప్పుడు మొదలవుతుందా అని ఆత్రుతగా ఎదురు చూస్తున్నా.

చిరంజీవితో మీరు నిర్మించబోయే సినిమా సంగతులేమిటి?

చిరంజీవి సినిమాకి నేను నిర్మాతనే అనే విషయం ఇంకా నమ్మశక్యంగా లేదు. అది కూడా నా శైలిలోనే ప్యాషన్‌తో చేయనున్న సినిమా. ఎప్పుడెప్పుడు మొదలవుతుందా అని ఆత్రుతగా ఎదురు చూస్తున్నా.

నిర్మాతగా బాగా రాణిస్తున్నారు. దీని వెనక రహస్యం ఏమిటి?

సరైన కథల్ని ఎంపిక చేసుకోవడంతోనే బయట పడుతున్నా. ప్యాషన్ కారణంగా నిర్మాణ వ్యయం విషయంలో నేను వెనకాడను. ఏది కావాలంటే అది ఇచ్చేస్తుంటా. నాని అనే పేరు తోడు కావడం, మార్కెట్ పరంగా అన్నీ ఫలితాన్నిచ్చాయి కాబట్టి సంతోషం. నేను నాని కాకపోయి ఉంటే, ఇప్పుడు నేను తీసినట్టే వేరొకరు సినిమా తీస్తే కచ్చితంగా డబ్బు పోయేది. ఇలా ప్యాషన్‌తో సినిమా తీయడం అందరికీ సరైన ఫలితాల్ని ఇవ్వదేమో! నేను హీరోగా చేసినా, నిర్మాతగా ఉన్నా నా సినిమాల కథల్ని నేనే ఎంపిక చేసుకుంటుంటా.

# అప్పులు తీర్చడానికే ఇండస్ట్రీకి వచ్చా: అజిత్



పద్మభూషణ్ పురస్కారం అందుకున్న తర్వాత అజిత్ కుమార్ వరుస ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. తన కెరీర్ గురించి ఇష్టాయిష్టాల గురించి ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నారు. తాజాగా ఓ ఆంగ్ల మీడియాతో మాట్లాడుతూ.. అనుకోకుండా నటుడిని అయ్యానన్నారు. కెరీర్ ప్రారంభించిన తొలినాళ్లలో ఎవరైనా యాక్టింగ్‌కు సంబంధించిన ప్రశ్న అడిగితే అమాయకంగా సమాధానం చెప్పేవాడినన్నారు.

“ఇండస్ట్రీకి రావాలని ఎప్పుడూ అనుకోలేదు. అనుకోకుండా ఈ రంగంలోకి వచ్చి స్టార్ హీరోగా మారాను. నేను ఓ ప్రభుత్వ రంగ సంస్థలో ఉద్యోగం చేసేవాడిని. దానితో పాటు ఆటోమొబైల్ కంపెనీలోనూ పనిచేసేవాడిని. ఆరునెలలు అక్కడ వర్క్ చేశాక రేసింగ్ ప్రారంభించాను. అప్పుడు నా వయసు 18 ఏళ్లు. రేసింగ్‌పై ఆసక్తి ఉందని నా తల్లిదండ్రులకు చెబితే.. ‘మోటారు స్పోర్ట్స్ చాలా ఖరీదైనది. మేం నీకు ఏవిధంగానూ సాయం చేయలేం. కానీ, నీ ఆసక్తిని కాదు అని చెప్పలేం. నీకు కావాల్సిన దాన్ని నువ్వే సాధించుకో’ అని చెప్పారు. అదే సమయంలో రేసింగ్ జరుగుతున్నప్పుడు ఒక వ్యక్తి నా దగ్గరకు వచ్చి మోడలింగ్ ప్రయత్నించమని సలహా ఇచ్చాడు. అప్పటినుంచి మోడలింగ్‌లో వచ్చిన డబ్బును రేసింగ్‌లకు ఖర్చు చేసేవాడిని” అని చెప్పారు.

సినీరంగ ప్రవేశం గురించి మాట్లాడుతూ.. “మొదట్లో నాకు ఒక తెలుగు సినిమా ఆడిషన్ వచ్చింది. నాకు తెలుగు మాట్లాడటం రాదు. దాన్ని నేర్చుకోవాలని ప్రయత్నించాను. ఇండస్ట్రీకి వెళ్తానని చెప్పగానే నా తల్లిదండ్రులు ఆందోళన చెందారు. ఇప్పటివరకూ మన కుటుంబంలో ఎవరూ సినిమా పరిశ్రమలో లేరన్నారు. వారికి సర్దిచెప్పి ఇండస్ట్రీకి వచ్చాను. వచ్చిన అవకాశాన్ని వినియోగించుకున్నాను. గుర్తింపు సొంతం చేసుకున్నా. కెరీర్ ప్రారంభించిన తొలినాళ్లలో ఇండస్ట్రీకి రావడానికి కారణం ఏమిటని ఎవరైనా అడిగితే అమాయకంగా, నిజాయతీగా సమాధానం చెప్పేవాడిని. ఒకసారి ఇంటర్వ్యూలో ఓ జర్నలిస్ట్ ఇదే ప్రశ్న అడిగారు. నేను వెంటనే ‘నా వ్యాపారంలో నష్టాలు వచ్చి అప్పులు అయ్యాయి. అవి తీర్చడం కోసం ఇండస్ట్రీకి వచ్చాను’ అని చెప్పాను. డబ్బు కోసమే పరిశ్రమకు వచ్చావా అని ప్రశ్నించారు. నేను (%యాయిట్‌ష్ట్ర%) అతడితో ‘తీసుకున్న అప్పు ఎంత కష్టమైన పనైనా చేసి చెల్లించాలనే ఉద్దేశం నాకు ఉంది. అందుకే తెలియని రంగంలోకి వచ్చి కష్టపడుతున్నాను. ఈ విషయంలో నన్ను అభినందించండి’ అని చెప్పాను. నేను ఆడిషన్స్ ఇచ్చాను. అందులో ప్రతిభ చూపించాను కాబట్టే అవకాశం ఇచ్చారు” అని వెల్లడించారు.

“మనం ఒకటి అనుకుంటే విధి మనల్ని మరొకటి చేస్తుంది. నేను స్టార్‌గా ఎదగాలని ఇండస్ట్రీకి రాలేదు. నా అప్పులు తీర్చడానికి నటుడిని అయ్యాను. నా మొదటి సినిమా చూస్తే అందులో నా నటన భయంకరంగా ఉంటుంది. తమిళంలో కూడా నా సినిమాలకు మరొకరితో డబ్బింగ్ చెప్పించేవారు. నేను మాట్లాడే యాస బాగా లేదని ఎంతోమంది విమర్శించారు. ఇప్పటికీ కొందరు మిమిక్రీ చేసేటప్పుడు తొలినాళ్లలో నా మాటతీరును చేస్తారు. కానీ, నేను ఆ విమర్శలకు కుంగిపోలేదు. సవాలుగా తీసుకున్నాను. నిజాయతీగా పనిచేశాను” అని అజిత్ చెప్పారు.

# రిస్క్ తీసుకుంటేనే మార్పు



జీవితంలో మార్పు రావాలంటే రిస్క్‌లు తీసుకోవడం చాలా అవసరమని అంటోంది అగ్రతార సమంత . ఓవైపు కథానాయికగా తెరపై సందడి చేస్తూనే.. ఓటీటీ వేదికగా యాక్షన్ కథలతో సత్తా చాటుతోందీ భామ. ఇటీవలే ఈమె నిర్మాతగా తొలి అడుగువేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె చిత్ర రంగం, కథల ఎంపిక గురించి కొన్ని ఆసక్తికర సంగతుల్ని పంచుకుంది. “ఒకప్పుడు భయం నన్ను వెనక్కి నెట్టింది. కానీ ఇప్పుడు నా ఎంపికలే నన్ను ముందుకు నడిపిస్తున్నాయి. అందుకే రిస్క్ తీసుకోకుండా మార్పును ఆశించకూడదు. నేను ఎప్పుడూ రిస్క్ తీసుకోవడానికి దూరంగా ఉండలేదని అనను. కానీ కొన్ని సార్లు మాత్రమే అవి ఫలించాయి. బహుశా.. చిత్రసీమలో నా 15ఏళ్ల ప్రయాణం తర్వాత నేనేంటో తెలుసుకున్నా. ప్రేక్షకులకు ఎలాంటి కథలు అవసరమో అర్థం చేసుకున్నా. ఇప్పుడు నేను చెప్పాలనుకుంటున్న కథల గురించి అవసరమైన అంతరదృష్టి, అనుభవం నాకు ఉందని నమ్ముతున్నా. అందుకే నిర్మాతగా తొలి అడుగు వేశాను. నిర్మాణ రంగంలో భాగం కావడం సంతోషంగా ఉంది” అని చెప్పుకొచ్చింది. ఆమె నిర్మించిన ‘శుభం’ ( సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది.

# ఆ సినిమా కోసం ఆస్తులు తనఖా.. మా బాధ ఎవరికీ పట్టదు: రకుల్ ప్రీత్ సింగ్ భర్త

బాలీవుడ్ నటులు అక్షయ్‌కుమార్ టైగర్ ష్రాఫ్ () ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం ‘బడే మియా.. ఛోటే మియా’. భారీ తారాగణంతో గతేడాది వేసవి కానుకగా విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద పరాజయాన్ని అందుకుంది. ఈ సినిమా పరాజయాన్ని ఉద్దేశించి ఎట్టకేలకు నిర్మాత జాకీ భగ్నానీ) పెదవి విప్పారు. ఆ సినిమా వల్ల తాము ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని చెప్పారు. ముఖ్యంగా ఆస్తులు తనఖా పెట్టామన్నారు. తమ బాధ ఎవరికీ పట్టదని వ్యాఖ్యలు చేశారు.

“జీవితంలో నాకొక గుణపాఠాన్ని నేర్పించిన చిత్రమిది. ఈ సినిమా కోసం మేము భారీ మొత్తంలో ఖర్చు పెట్టాం. ఒక ప్రాజెక్ట్‌ను భారీ స్థాయిలో తెరకెక్కించడం ఒక్కటే ముఖ్యం కాదనే విషయాన్ని సినిమా విడుదలయ్యాక గ్రహించాం. మా కంటెంట్‌తో ప్రేక్షకులు కనెక్ట్ కాలేదనే తెలుసుకున్నాం. ప్రేక్షకుల నిర్ణయం ఎప్పుడూ కరెక్ట్‌గానే ఉంటుంది. మా కంటెంట్ ఎందుకు వాళ్లకు నచ్చలేదనే విషయాన్ని మేము పునరాలోచించాలి. అంతేకానీ, వాళ్ల నిర్ణయాన్ని తప్పుపట్టాల్సిన అవసరం లేదు. దానిని ఒక పాఠంగా గ్రహించి.. భవిష్యత్తులో ఇలాంటి తప్పులు రిపీట్ కాకుండా చూసుకుంటా” అని ఆయన వివరించారు.

అనంతరం ఈ సినిమా బాక్సాఫీస్ కలెక్షన్స్‌ను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. “బాక్సాఫీస్ వద్ద మా చిత్రం 50 శాతం కంటే తక్కువే వసూలు చేసింది. మా బాధ ఎవరికీ అర్థం కాదు. ఈ చిత్రాన్ని నిర్మించడానికి మేము మా ఆస్తులను తనఖా పెట్టాం. ఇలాంటి విషయాలు చెప్పినంత మాత్రాన ఏ ప్రయోజనం ఉండదు” అని వెల్లడించారు. లాభాలు వస్తాయనే ఉద్దేశంతో తాము ఈ సినిమా నిర్మించామన్నారు. కానీ, తాము అనుకున్నది సాధించలేక పోయామన్నారు.

సైన్స్ ఫిక్షన్ యాక్షన్ ఫిల్మ్‌గా ‘బడే మియా ఛోటే మియా’ సిద్ధమైంది. అలీ అబ్బాస్ జాఫర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. పృథ్వీరాజ్ సుకుమారన్, మానుషి చిల్లర్, అలయ ఎఫ్, సోనాక్షి సిన్హా కీలక పాత్రల్లో నటించారు. సుమారు రూ.350 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రూ.102 కోట్లు మాత్రమే వసూలుచేసినట్లు సినీ విశ్లేషకుల అంచనా. నటి రకుల్ ప్రీత్ సింగ్ భర్తగా జాకీ భగ్నానీ తెలుగువారికి సుపరిచితమే.



# చెన్నై ఇంటికి.. పంజాబ్ పైపైకి



నత్తనడక బ్యాటింగ్.. ప్రత్యర్థి జట్ల ముందు తేలికైన లక్ష్యం.. ఈ సీజన్లో ఇదే చెన్నై జట్టు ఆటతీరు! కానీ బుధవారం సీఎస్కే ధనాధన్ బ్యాటింగ్‌తో అదరగొట్టింది. పంజాబ్‌కు 191 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. బ్యాటింగ్ కష్టమైన చెపాక్‌లో ఇంత లక్ష్యాన్ని ఛేదించడం పంజాబ్‌కు కష్టమే అనుకున్నారంతా. కానీ ప్లేఆఫ్స్ బెర్తు మీద కన్నేసిన శ్రేయస్ సేన.. సీఎస్కేను మించిన దూకుడుతో లక్ష్యాన్ని ఛేదించేసింది. ప్రభ్‌సిమ్రన్ జట్టుకు బలమైన పునాది వేస్తే.. శ్రేయస్ కెప్టెన్ ఇన్నింగ్స్‌తో పంజాబ్‌కు కీలక విజయాన్నందించాడు. 10 మ్యాచ్‌ల్లో ఆరో విజయంతో పంజాబ్ పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి దూసుకెళ్లగా.. 8వ ఓటమితో చెన్నై అధికారికంగా ప్లేఆఫ్స్ రేసుకు దూరమైంది.

ఐపీఎల్-18 ప్లేఆఫ్స్ రేసు హోరాహోరీగా సాగుతున్న వేళ.. పంజాబ్ కింగ్స్ కీలక విజయం సాధించింది. బుధవారం ఆ జట్టు 4 వికెట్ల తేడాతో చెన్నైని దాని సొంతగడ్డపై ఓడించింది. మొదట సామ్ కరన్ (88బీ 47 బంతుల్లో 9ఐ4, 4ఐ6) మెరుపు ఇన్నింగ్స్ ఆడడంతో సీఎస్కే 190 పరుగులు చేసి ఆలౌటైంది. పంజాబ్ బౌలర్లలో హ్యాట్రిక్ వీరుడు చాహల్ (4/32)తో పాటు అర్ష్‌దీప్ (2/25), మార్కో యాన్సెన్ (2/30) ఆకట్టుకున్నారు. అనంతరం శ్రేయస్ అయ్యర్ (72బీ 41 బంతుల్లో 5ఐ4, 4ఐ6), ప్రభ్‌సిమ్రన్ (54బీ 36 బంతుల్లో 5ఐ4, 3ఐ6) అదరగొట్టడంతో లక్ష్యాన్ని పంజాబ్ 19.4 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి ఛేదించింది. చెన్నై బౌలర్లలో ఖలీల్ అహ్మద్ (2/28), పతిరన (2/45) రాణించారు. ఇప్పటిదాకా సాంకేతికంగా మాత్రమే ప్లేఆఫ్స్ రేసులో ఉన్న చెన్నై.. 10 మ్యాచ్‌ల్లో ఎనిమిదో ఓటమితో పోటీ నుంచి నిష్క్రమించింది. మిగతా నాలుగు మ్యాచ్‌ల్లో గెలిచినా ప్రయోజనం ఉండదు.

ప్రభ్‌సిమ్రన్ మొదలుపెడితే..: సాధారణంగా చెపాక్‌లో 191 పరుగుల ఛేదన చాలా కష్టమే అయినప్పటికీ.. ప్రభ్‌సిమ్రన్ ఇచ్చిన మెరుపు ఆరంభం వల్ల పంజాబ్ పని తేలికైపోయింది. ఇంపాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన అతను.. మరో ఓపెనర్ ప్రియాంశ్ ఆర్య (23బీ 15 బంతుల్లో 5ఐ4)తో కలిసి ఛేదనను ధాటిగా ఆరంభించాడు. ఇద్దరూ పోటీపడి బౌండరీలు బాదడంతో స్కోరు బోర్డు పరుగులు పెట్టింది. అయిదో ఓవర్లో ప్రియాంశ్ ఔటయ్యేసరికే పంజాబ్ 46 పరుగులు చేసింది. తర్వాత ప్రభ్‌సిమ్రన్ ఇంకా దూకుడు పెంచాడు. మరో ఎండ్‌లో శ్రేయస్ నిలకడగా ఆడడంతో పంజాబ్‌కు ఎదురు లేకపోయింది. ఆ జట్టు మరో వికెట్ కోల్పోకుండా 11వ ఓవర్లోనే వంద దాటేసింది. అర్ధశతకం తర్వాత ప్రభ్‌సిమ్రన్ ఔటైనా.. శ్రేయస్ దూకుడు కొనసాగించడంతో చెన్నైకి ఇబ్బందులు తప్పలేదు. నేహాల్ వధేరా (5) ఎక్కువసేపు నిలవకపోయినా.. అయిదో స్థానంలో వచ్చిన శశాంక్ (23బీ 12 బంతుల్లో 1ఐ4, 2ఐ6) ఉన్నంతసేపు మెరుపులు షాట్లు ఆడడంతో పంజాబ్ లక్ష్యానికి చేరువైంది. బౌండరీ వద్ద బ్రెవిస్ పట్టిన సంచలన క్యాచ్‌కు శశాంక్ వెనుదిరిగినా.. అప్పటికే మ్యాచ్ పంజాబ్ చేతుల్లోకి వచ్చేసింది. ఆఖర్లో శ్రేయస్, సూర్యాంశ్ (1) ఔటైనప్పటికీ.. యాన్సెన్ బౌండరీతో పంజాబ్ విజయం పూర్తయింది.

కరన్ ధనాధన్: ఈ సీజన్లో ప్రధానంగా బ్యాటింగ్ వైఫల్యం వల్లే వెనుకబడ్డ చెన్నై.. ఈ మ్యాచ్‌లో ధాటిగా ఆడి పెద్ద స్కోరు చేసింది. అయితే ఆ జట్టు ఇన్నింగ్స్ ఎప్పట్లాగే నత్తనడకన ఆరంభమైంది. గుంటూరు కుర్రాడు షేక్ రషీద్ (11) రెండు షాట్లు ఆడి ఔటైపోగా.. గత రెండు మ్యాచ్‌ల్లో ఆకట్టుకున్న ఆయుష్ మాత్రే (7) ఈసారి విఫలమయ్యాడు. ఆత్మవిశ్వాసంతో బ్యాటింగ్‌ను ఆరంభించిన జడేజా (17) సైతం ఎక్కువసేపు నిలవకపోవడంతో పవర్ ప్లే ముగిసేసరికి చెన్నై 48/3తో నిలిచింది. ఈ స్థితిలో సామ్ కరన్ సూపర్ ఇన్నింగ్స్ ఆడాడు. అతడికి బ్రెవిస్ (32బీ 26 బంతుల్లో 2ఐ4, 1ఐ6) రూపంలో సరైన భాగస్వామి లభించడంతో ఇన్నింగ్స్ స్వరూపమే మారిపోయింది. ఇద్దరూ భారీ షాట్లు ఆడుతూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. 30 బంతుల్లోనే కరన్ అర్ధశతకం పూర్తయింది. బ్రెవిస్ ఔటయ్యాక కూడా కరన్ దూకుడు కొనసాగింది. సూర్యాంశ్ హెగ్డే వేసిన 16వ ఓవర్లో 2 సిక్సర్లు, 2 ఫోర్లు బాది 80ల్లోకి వచ్చేశాడు. ఈ దశలో అతడి సెంచరీ, చెన్నై 200 దాటడం లాంఛనమే అనిపించింది. కానీ తర్వాతి ఓవర్లో కరన్‌ను యాన్సెన్ ఔట్ చేశాడు. 19వ ఓవర్లో చాహల్.. ధోని (11) సహా నాలుగు వికెట్లు తీసి సీఎస్కేను గట్టి దెబ్బ తీశాడు. అతను చివరి మూడు బంతులకు దీపక్ హుడా, కాంబోజ్, నూర్ అహ్మద్‌లను ఔట్ చేసి హ్యాట్రిక్ పూర్తి చేశాడు. 19.2 ఓవర్లకే చెన్నై ఆలౌటైంది.

తర్వాతి మ్యాచ్ ఆడతానో లేదో..

చెపాక్‌లో చెన్నై-పంజాబ్ మ్యాచ్‌లో టాస్ అనంతరం వ్యాఖ్యాత డానీ మోరిసన్‌కు, సీఎస్కే కెప్టెన్ ధోనికి మధ్య ఆసక్తికర సంభాషణ చోటు చేసుకుంది. టాస్ ఓడిన తర్వాత ధోనిని మోరిసన్ ప్రశ్న అడగబోతుండగా.. అభిమానుల నినాదాలతో స్టేడియం హోరెత్తడంతో అతను కాస్త ఆగాడు. తర్వాత ధోనికి అభిమానుల స్పందనను చూపిస్తూ.. తర్వాతి సీజన్లోనూ ఆడాలని వారు కోరుకుంటున్నట్లు చెప్పాడు. దానికి ధోని బదులిస్తూ.. "నేనసలు తర్వాతి మ్యాచ్‌లో ఆడతానో లేదో తెలియట్లేదు" అంటూ నవ్వేశాడు.

మ్యాక్స్‌వెల్ ఔట్

ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్‌లో వేలి గాయంతో ఈ ఐపీఎల్ సీజన్‌లో మిగతా మ్యాచ్‌లన్నింటికీ దూరమయ్యాడు. కొన్నేళ్లుగా ఐపీఎల్‌లో పేలవ ప్రదర్శన చేస్తున్న అతను.. ఈ సీజన్లో బెంగళూరు నుంచి పంజాబ్‌కు మారాడు. అక్కడా వైఫల్యం కొనసాగింది. కొన్ని మ్యాచ్‌లకు తుది జట్టుకు దూరమైన అతను.. గత మ్యాచ్‌లో ఆడాడు. బుధవారం చెన్నైతో మ్యాచ్ ముంగిట అతడి వేలు విరగడంతో మిగతా మ్యాచ్‌లకు అందుబాటులో లేకుండా పోయాడు.

చెన్నై ఇన్నింగ్స్: షేక్ రషీద్ (సి) శశాంక్ (బి) అర్ష్‌దీప్ 11బీ ఆయుష్ మాత్రే (సి) శ్రేయస్ (బి) యాన్సెన్ 7బీ సామ్ కరన్ (సి) ఇంగ్లిస్ (బి) యాన్సెన్ 88బీ జడేజా (సి) ఇంగ్లిస్ (బి) హర్‌ప్రీత్ 17బీ బ్రెవిస్ (బి) అజ్మతుల్లా 32బీ దూబె (సి) శశాంక్ (బి) అర్ష్‌దీప్ 6బీ ధోని (సి) వధేరా (బి) చాహల్ 11బీ దీపక్ హుడా (సి) ప్రియాంశ్ (బి) చాహల్ 2బీ అన్షుల్ కాంబోజ్ (బి) చాహల్ 0బీ నూర్ అహ్మద్ (సి) యాన్సెన్ (బి) చాహల్ 0బీ ఖలీల్ అహ్మద్ నాటౌట్ 0బీ ఎక్స్‌ట్రాలు 16

మొత్తం: (19.2 ఓవర్లలో ఆలౌట్) 190

వికెట్ల పతనం: 1-21, 2-22, 3-48, 4-126, 5-172, 6-184, 7-186, 8-186, 9-186బీ

బౌలింగ్: అర్ష్‌దీప్ 3.2-0-25-2బీ యాన్సెన్ 4-0-30-2బీ అజ్మతుల్లా 4-0-39-1బీ హర్‌ప్రీత్ 2-0-21-1బీ చాహల్ 3-0-32-4బీ సూర్యాంశ్ 3-0-40-0

పంజాబ్ ఇన్నింగ్స్: ప్రియాంశ్ (సి) ధోని (బి) ఖలీల్ 23బీ ప్రభ్‌సిమ్రన్ (సి) బ్రెవిస్ (బి) నూర్ 54బీ శ్రేయస్ అయ్యర్ (బి) పతిరన 72బీ నేహాల్ (సి) జడేజా (బి) పతిరన 5బీ శశాంక్ సింగ్ (సి) బ్రెవిస్ (బి) జడేజా 23బీ ఇంగ్లిస్ నాటౌట్ 6బీ సూర్యాంశ్ (సి) నూర్ (బి) ఖలీల్ 1బీ యాన్సెన్ నాటౌట్ 4బీ ఎక్స్‌ట్రాలు 6

మొత్తం: (19.4 ఓవర్లలో 6 వికెట్లకు) 194బీ

వికెట్ల పతనం: 1-44, 2-116, 3-136, 4-180, 5-188, 6-190బీ

బౌలింగ్: ఖలీల్ 3.4-0-28-2బీ అన్షుల్ కాంబోజ్ 2-0-20-0బీ జడేజా 3-0-32-1బీ నూర్ అహ్మద్ 4-0-39-1బీ సామ్ కరన్ 3-0-27-0బీ పతిరన 4-0-45-2

శశాంక్ సింగ్ క్యాచ్‌ను బ్రెవిస్ అద్భుత రీతిలో అందుకున్న తీరిది. సిక్స్ వెళుతుందనుకున్న బంతిని క్యాచ్ అందుకున్న బ్రెవిస్.. తాను బౌండరీ దాటే ప్రమాదం ఉండటంతో బంతిని పైకి విసిరి గీత దాటాడు. తిరిగి గాల్లో ఎగిరి బంతిని అందుకున్నాడు. అయితే మళ్లీ బౌండరీ ఆవలే అడుగు వేయబోతున్నానని గ్రహించి మరోసారి బంతిని గాల్లోకి విసిరాడు. మైదానంలోకి తిరిగొచ్చాక క్యాచ్ అందుకున్నాడు.

ఐపీఎల్‌లో చాహల్ హ్యాట్రిక్ తీయడమిది రెండోసారి. 2022లో తొలిసారి బెంగళూరులో ఈ ఘనత సాధించాడు.

2023 తర్వాత ఐపీఎల్‌లో హ్యాట్రిక్ నమోదవడమిదే తొలిసారి.

అమిత్ మిశ్ర (3), యువరాజ్ (2)ల తర్వాత ఒకటికి మించి హ్యాట్రిక్‌లు సాధించిన బౌలర్ చాహలే.

# పంజాబ్ కింగ్స్‌తో సామ్ కరన్ వివాదం



ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా బుధవారం పంజాబ్‌కింగ్స్ , చెన్నై సూపర్‌కింగ్స్ తలపడ్డాయి. ఈ మ్యాచ్ సందర్భంగా చెన్నై ఆటగాడు సామ్ కరన్ వ్యవహరించిన తీరు నెట్టింట చర్చకు దారితీసింది. గతంలో పంజాబ్ యాజమాన్యంతో అతడికి వివాదం జరిగి ఉండొచ్చనే అనుమానాలు మొదలయ్యాయి.

చెన్నై ఇన్నింగ్స్ 18వ ఓవర్లో సామ్ కరన్ ఔటైన తర్వాత పెవిలియన్‌కు వెళ్లాడు. ఈ క్రమంలో పంజాబ్ కింగ్స్ డగౌట్ వైపు చూస్తూ ఏవో సంజ్ఞలు చేశాడు. ఈ దృశ్యాలు కెమెరాకు చిక్కాయి. దీంతో కరన్‌కు ఆ జట్టుతో ఏదో వివాదం ఉందనే వాదన వినిపిస్తోంది. గతంలో అతడు పంజాబ్ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. ఈ సీజన్‌కు ముందు అతడిని కింగ్స్ వదులుకోవడంతో వేలంలో చెన్నై దక్కించుకుంది.

ఈ మ్యాచ్‌లో కరన్ 47 బంతుల్లోనే 88 పరుగులు చేశాడు. ఈ సీజన్‌లో అతడికి ఇదే తొలి హాఫ్ సెంచరీ. ఇప్పటివరకు కేవలం నాలుగు మ్యాచుల్లో మాత్రమే ఆడాడు. నిన్నటి మ్యాచ్‌లో 48 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో ఉన్న చెన్నైను కరన్ తన ఇన్నింగ్స్‌తో ఆదుకునే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలోనే బ్రెవిస్‌తో కలిసి 78 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. అయితే, అతడి పోరాటం వృథా అయ్యింది. పంజాబ్ చేతిలో చెన్నై ఓటమి పాలైంది. ఈ పరాజయంతో చెన్నై సూపర్ కింగ్స్ అధికారికంగా ప్లేఆఫ్స్ రేస్ నుంచి నిష్క్రమించినట్లైంది.



# 4100లో జాతీయ రికార్డు

చండీగఢ్: ఇండియా ఓపెన్ రిలే పోటీల్లో గుర్విందర్ సింగ్, అనిమేశ్, మణికంఠ, అమ్లాన్‌ల కూడిన పురుషుల జట్టు 4ఐ100 రిలేలో జాతీయ రికార్డును సృష్టించింది. 38.69 సెకన్లలో లక్ష్యాన్ని పూర్తి చేసిన ఈ చతుష్టయం.. 15 ఏళ్ల జాతీయ రికార్డును బద్దలు కొట్టింది. 2010 కామన్వెల్త్ క్రీడల సందర్భంగా రెహమతుల్లా, సురేశ్, షమీర్, ఖురేషీలతో కూడిన జట్టు రికార్డు (38.89) నెలకొల్పింది. మహిళల 4ఐ100 మీటర్ల విభాగంలో తెలుగమ్మాయి, 'లక్ష్య' అథ్లెట్ నిత్య గంధె, శర్వాణి, అభినయ, స్నేహలతో కూడిన బృందం విజేతగా నిలిచింది. 44.12 సెకన్లలో రేసు పూర్తి చేసింది. ఈ జట్టు ఎన్‌సీఓఈ త్రివేంద్రంకు ప్రాతినిధ్యం వహించింది. ఇటీవల ఫెడరేషన్ కప్ అథ్లెటిక్స్‌లో నిత్య రెండు స్వర్ణాలు నెగ్గిన సంగతి తెలిసిందే.

# అతడిపై అంత దృష్టి వద్దు

దిల్లీ: మెరుపు సెంచరీతో సంచలనం సృష్టించిన 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీపైనే ఇప్పుడు చర్చంతా. రాజస్థాన్ కోచ్ రాహుల్ మాత్రం జనం దృష్టి నిరంతరం అతడిపై ఉండకూడదని కోరుకుంటున్నాడు. కానీ అది తన నియంత్రణలో లేనిదని అన్నాడు. "ప్రజల దృష్టి నుంచి పూర్తిగా అతణ్ని తప్పించడం సాధ్యం కాదు. జనం అతడి గురించి చేసే చర్చలను నేను నియంత్రించలేను. నేను విలేకరుల ముందుకొస్తే ప్రశ్నలన్నీ వైభవ్ గురించే అడుగుతున్నారు" అని అన్నాడు. అందరూ వైభవ్‌నే ఆసక్తిగా చూస్తున్న నేపథ్యంలో అతణ్ని కాపాడడమెలా అన్న ప్రశ్నకు ద్రవిడ్ స్పందించాడు. "ఈ పరిస్థితి వైభవ్‌కు సవాలుతో కూడుకున్నదే. అదే సమయంలో ఉత్తేజం కూడా కలుగుతుంది. అతడిపై మనం ఎక్కువ దృష్టి సారించకూడదన్నది నా ఉద్దేశం. కానీ అలా జరగదని చెప్పలేం. అది జరుగుతుందని గుర్తించి.. అతడికి మద్దతివ్వాలి" అని అన్నాడు. వైభవ్‌ను ప్రత్యేకంగా నిలుపుతున్నదేంటి అన్న ప్రశ్నకు బదులిస్తూ.. "అతడి నిర్భీతి, ఏ పరిస్థితుల్లోనూ సంయమనం కోల్పోకపోవడం నన్ను ఆకట్టుకున్నాయి. సాధారణంగా ఇంత చిన్న వయసు వారిలో ఆ లక్షణాలు కనపడవు. అతడు చాలా రకాల షాట్లు ఆడగలడు. ముందు ముందు ఇంకా మెరుగుపడతాడు" అని ద్రవిడ్ చెప్పాడు.

వైభవ్ ప్రతిభావంతుడే.. కానీ...

మదన్‌లాల్: కెరీర్‌లో ముందుకు సాగాలంటే ప్రతిభ ఒక్కటే సరిపోదని రాజస్థాన్ రాయల్స్ యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీని ఉద్దేశించి భారత మాజీ ఆల్‌రౌండర్ మదన్‌లాల్ అన్నాడు. క్రమశిక్షణ, ఏకాగ్రత కూడా అవసరమని సూచించాడు. "వైభవ్ ప్రతిభావంతుడు. కేవలం ప్రతిభతోనే విజయం సాధించలేం. ఏకాగ్రత, క్రమశిక్షణ, కష్టపడి పనిచేయడం తప్పనిసరి. ఈ ప్రక్రియ సరిగ్గా ఉంటే అతను అత్యున్నత శిఖరాలను అధిరోహిస్తాడు. వైభవ్ లాంటి కుర్రాడిని నేనెప్పుడూ చూడలేదు. చాలా చిన్న వయసులో మాపై ఆడిన సచిన్ తెందుల్కర్ రంజీ ట్రోఫీ సెమీఫైనల్లో 80 పరుగులు సాధించాడు. ఆ తర్వాత విరాట్ కోహ్లి వచ్చాడు. అతను ఇప్పటికీ ఆడుతున్నాడు. ప్రస్తుతం వైభవ్ గురించి ప్రతి ఒక్కరు మాట్లాడుకుంటున్నారు. అతనికి సూపర్ స్టార్ లక్షణాలన్నీ ఉన్నాయి. దేవుడిచ్చిన ప్రతిభ అది. దాన్ని ఎలా ఉపయోగించుకుంటాడన్నదే కీలకం. నిజాయతీ, క్రమశిక్షణ, ఎదుగుదల చాలా ముఖ్యమైనవి. కుటుంబం మద్దతు కూడా. తల్లిదండ్రుల క్రమశిక్షణ, మద్దతు అదనపు ప్రేరణను ఇస్తుంది" అని మదన్‌లాల్ వివరించాడు..



# మరో 18 నెలల్లో.. ఇక మా కోడింగ్ పనంతా కృత్రిమ మేధదే.. జుకర్‌బర్గ్ ఆసక్తికర వ్యాఖ్యలు

కృత్రిమ మేధ ( టెక్ ప్రపంచంలో సంచలనాలు సృష్టిస్తోంది. దీని వినియోగం రోజురోజుకూ పెరుగుతోంది. సర్వం ఏఐమయమౌవుతుందన్న వాదనల నేపథ్యంలో ఈ సాంకేతికతపై మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మరో 18 నెలల్లో తమ కంపెనీకి చెందిన కోడింగ్ కృత్రిమ మేధనే చేస్తుందన్నారు.

తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న జుకర్‌బర్గ్ మెటాలో కృత్రిమ మేధ పాత్ర గురించి మాట్లాడారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇప్పటికే ఓ బృందంలో సభ్యుడిగా విధులు నిర్వహిస్తోందన్నారు. త్వరలోనే టాప్ కోడర్ల కంటే ఏఐ మెరుగ్గా పనిచేస్తుందంటూ వ్యాఖ్యానించారు. మీరు ఏదైనా లక్ష్యాన్ని ఇస్తే.. ఏఐ ఆ పనిని సమర్థవంతంగా నిర్వహిస్తుందన్నారు. బగ్‌లను కనుగొంటూ, అధిక-నాణ్యత కోడ్‌ను స్వతంత్రంగా రాయగలదని జుకర్‌బర్గ్ భావించారు. రానున్న 12-18 నెలల్లో తమ కంపెనీకి చెందిన లామా ప్రాజెక్ట్‌కు సంబంధించి చాలావరకు కోడింగ్‌ను ఏఐయే పూర్తిచేస్తుందని జుకర్‌బర్గ్ అభిప్రాయపడ్డారు.

ప్రముఖ టెక్ దిగ్గజాలు ఏఐపై ఇదే అభిప్రాయాల్ని వ్యక్తంచేస్తూ వచ్చారు. తాజాగా మెటా లామా ఏఐ డెవలపర్ కార్యక్రమంలో పాల్గొన్న మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్యనాదెళ్ల తమ కంపెనీకి సంబంధించి



20 నుంచి 30 శాతం కోడ్‌ను కృత్రిమ మేధతోనే సృష్టిస్తున్నట్లు తెలిపారు. నాణ్యత కోసం ఏఐ ఆధారిత టూల్స్‌పై ఆధారపడటం పెరుగుతోందన్నారు. గూగుల్ తన సాఫ్ట్‌వేర్ కోడ్‌ను రూపొందించడానికి కృత్రిమ మేధపై ఎక్కువగా ఆధారపడుతోందని కంపెనీ సీఈఓ సుందర్ పిచాయ్ ఇప్పటికే వెల్లడించారు. జనరేట్ చేసిన కోడ్‌ను ఇంజినీర్లు రివ్యూ చేస్తున్నప్పటికీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం పెరిగిందన్నారు.

# పసిడికి 'అక్షయ తృతీయ' కళ

అక్షయ తృతీయ రోజున పసిడి కొనుగోలు చేస్తే శుభప్రదమని కొనుగోలుదార్ల నమ్మకం. అందుకే మార్కెట్‌లో అధిక ధరలు ఉన్నప్పటికీ.. బుధవారం కొనుగోళ్లు తగ్గలేదు. గతేడాదితో పోలిస్తే ఈసారి విలువ పరంగా పసిడి విక్రయాలు 35 శాతం పెరగొచ్చని ఆలిండియా జెమ్ అండ్ జువెలరీ డొమెస్టిక్ కౌన్సిల్ (జీజేసీ) అంచనా వేస్తోంది. రోజు మొదటి భాగంలో దక్షిణాదిలో కొనుగోలుదార్ల సందడి కనిపించింది. వేసవి కారణంగా సాయంత్రం తర్వాతే మహారాష్ట్ర, తూర్పు రాష్ట్రాల్లో కొనుగోళ్లు పెరిగాయి. దేశంలో వివిధ ప్రాంతాల్లో 10 గ్రాముల పసిడి ధర రూ.98,500 నుంచి రూ.99,900 మధ్య ఉంది. 2024 అక్షయ తృతీయ రోజు ధర రూ.72,300తో పోలిస్తే ఇది 37.6 శాతం ఎక్కువ.

ఒక్కరోజులోనే రూ.16,000 కోట్ల అమ్మకాలు!

అక్షయ తృతీయ విక్రయాలు రూ.12,000 కోట్ల విలువైన 12 టన్నుల పసిడి, రూ.4,000 కోట్ల విలువైన వెండి కలిపి మొత్తంగా రూ.16,000 కోట్లుగా ఉండొచ్చని ఆలిండియా జువెలర్స్ అండ్ గోల్డ్‌స్మిత్ అసోసియేషన్ అధ్యక్షుడు పంకజ్ అరోరా వెల్లడించారు.

జనవరి-మార్చిలో 15% తగ్గిన గిరాకీ: డబ్ల్యూజీసీ

ఈ ఏడాది జనవరి-మార్చి త్రైమాసికంలో దేశీయంగా పసిడికి గిరాకీ 15 శాతం తగ్గి 118.1 టన్నులకు చేరిందని ప్రపంచ స్వర్ణ మండలి (డబ్ల్యూజీసీ) వెల్లడించింది. అయితే అధిక ధరల కారణంగా విలువ మాత్రం 22 శాతం పెరిగి రూ.94,030 కోట్లుగా నమోదైంది. 2025లో భారత పసిడి గిరాకీ 700-800 టన్నుల మధ్య ఉండొచ్చని డబ్ల్యూజీసీ అంచనా వేస్తోంది. 2025 ప్రారంభం నుంచి పసిడి ధరలు 25 శాతం వరకు దూసుకెళ్లాయి. 10 గ్రాముల మేలిమి బంగారం రూ.1,00,000 మైలురాయిని తాకింది. ఇది వినియోగదారుల కొనుగోళ్లపై ప్రభావం చూపింది. 'పసిడి ధరలు ఒక్కసారిగా పెరగడంతో వినియోగదారులపై ప్రభావం పడింది. అక్షయ తృతీయ, రాబోయే పెళ్లిళ్ల సీజన్ వంటివి కొనుగోళ్ల సెంటిమెంట్‌కు మద్దతు ఇస్తున్నాయి' అని డబ్ల్యూజీసీ ఇండియా సీఈఓ సచిన్ జైన్ తెలిపారు.

గత త్రైమాసికంలో 10 గ్రాముల పసిడి త్రైమాసిక సగటు ధర రూ.79,633.4గా ఉంది. 2024 మొదటి త్రైమాసికంలో ఇది రూ.55,247.2 కావడం గమనార్హం. అంతర్జాతీయ పసిడి గిరాకీ 1% పెరిగి 1,206 టన్నులుగా నమోదైంది. 2019 తర్వాత ఒక త్రైమాసికంలో ఇదే అత్యధికం.

వినియోగదారుల సెంటిమెంటు బలంగా ఉంది!

అధిక ధరల వద్ద పసిడి కొనుగోళ్లకు వెనకడుగు వేసిన వారు, గరిష్ఠాల నుంచి ధరలు



స్థిరపడటంతో ఇప్పుడు కొనుగోళ్లకు ముగ్గుచూపుతున్నారని జీజేసీ ఛైర్మన్ రాజేశ్ రోక్డే తెలిపారు. గతేడాది మాదిరిగానే పసిడి విక్రయాలు 20 టన్నుల స్థాయిలో ఉండొచ్చని అంచనా వేశారు. 25-40 ఏళ్ల వయసు కలిగిన వారు పసిడి, వెండిని కొనుగోలు చేయడానికి ఇష్టపడుతున్నారని వెల్లడించారు. బడ్జెట్, అవసరాల రీత్యా ఈసారి ఆభరణాలు, నాణేలు, కడ్డీలను వినియోగదారులు కొనుగోలు చేస్తున్నట్లు వివరించారు.

పసిడి ధరలు రికార్డు గరిష్ఠాలకు చేరినప్పటికీ.. వినియోగదారు సెంటిమెంట్ బలంగా ఉందని పీఎన్‌జీ జువెలర్స్ ఛైర్మన్, ఎండీ సౌరభ్ గాడ్గిల్ అన్నారు. పాత బంగారాన్ని మార్చడం ద్వారానే 50 శాతం కొనుగోళ్లు ఉన్నాయని తెలిపారు. అమ్మకాల పరిమాణం 8-9% తగ్గొచ్చని, విలువ పరంగా 20-25 శాతం వృద్ధి నమోదుకావొచ్చన్నారు.

యాస్పెక్ట్ బులియన్ 50 పసిడి, వెండి వెండింగ్ మెషీన్లు

వచ్చే 12-18 నెలల్లో దేశవ్యాప్తంగా 50 పసిడి, వెండి వెండింగ్ మెషీన్లను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు యాస్పెక్ట్ బులియన్ అండ్ రిఫైనరీ అనుబంధ సంస్థ యాస్పెక్ట్ గ్లోబల్ వెంచర్స్ వెల్లడించింది. వీటిలో పసిడి, వెండి నాణేలతో పాటు కడ్డీలు కూడా లభించనున్నాయి.

# కవాసకి వెర్సిస్ 2025 విడుదల.. ధర రూ.7.93 లక్షలు

జపాన్‌కు చెందిన ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ కవాసకి భారత మార్కెట్‌లోకి వెర్సిస్ 650 2025 మోడల్‌ను విడుదల చేసింది. ఈ అడ్వెంచర్ టూరింగ్ మోటార్‌సైకిల్ ధరను రూ.7.93 లక్షలు (ఎక్స్‌షోరూమ్)గా నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఓబీడీ-2బి ఉద్గార ప్రమాణాలతో దీన్ని తీసుకొచ్చారు. 2024 మోడల్‌తో పోలిస్తే దీని ధర రూ.16వేలు అధికం. ప్రస్తుతం పాత మోడల్‌ను రూ.30 వేల వరకు డిస్కౌంట్‌కు విక్రయిస్తున్నారు. ఇక బైక్ వివరాల్లోకి వెళితే..

కవాసకి వెర్సిస్ కొత్త రంగులు మినహా డిజైన్ పరంగా పెద్దగా మార్పులు చేయలేదు. ఈ మోటార్ సైకిల్ 649 సీసీ లిక్విడ్ కూల్డ్ ప్యారల్ ట్విన్ ఇంజిన్‌తో వస్తోంది. ఇది 8500 ఆర్‌పీఎం వద్ద 66 హెచ్‌పీ పవర్‌ను, 7000 ఆర్‌పీఎం వద్ద 61 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. 6-స్పీడ్ గేర్ బాక్స్ ఉంది. ఈ మోటార్ సైకిల్ బరువు 218 కేజీలు. ముందువైపు 300 ఎంఎం డిస్క్, వెనకవైపు



250 ఎంఎం డిస్క్ బ్రేక్ ఉన్నాయి. దీని ఫ్యూయల్ ట్యాంక్ కెపాసిటీ 21 లీటర్లు. మార్కెట్‌లో ప్రస్తుతం ట్రయంఫ్ టైగర్ స్పోర్ట్ 660కి గట్టి పోటీనిస్తుంది. అయితే, ట్రయంఫ్ టైగర్ స్పోర్ట్ ధర రూ.9.45 లక్షలుగా ఉంది.

# టెస్లాకు కొత్త సీఈవో.. స్పందించిన ఎలాన్ మస్క్

ట్రంప్ ప్రభుత్వంలో కీలకంగా మారిన ప్రపంచ కుబేరుడు ఎలాన్‌మస్క్ )ను టెస్లా సీఈఓ బాధ్యతల నుంచి తప్పించాలని కంపెనీ బోర్డు భావిస్తోంది. కొత్త వ్యక్తి నియామకం కోసం ఇప్పటికే ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు సమాచారం. సంబంధిత వ్యక్తులు ఈ విషయాన్ని వెల్లడించినట్లు వాల్‌స్ట్రీట్ జర్నల్ తన కథనంలో పేర్కొంది.



ఎలక్ట్రిక్ వాహనాలు, అంతరిక్షం, సాంకేతిక రంగాల్లో దిగ్గజ వ్యాపారవేత్తగా ఎదిగిన ఎలాన్ మస్క్ ట్రంప్ ప్రభుత్వంలో సంస్కరణల కోసం ఏర్పాటుచేసిన 'డోజ్' సారథిగా పని చేస్తున్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం కోసం శ్రమించిన టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌కు కీలక పదవి దక్కింది. అయితే ట్రంప్ పరిపాలనలో మస్క్ అధిక ప్రమేయం ఉందనే వాదనలతో పెద్దఎత్తున విమర్శలు ఎదుర్కొన్నారు. ఫెడరల్ ఉద్యోగులను తొలగిస్తూ ట్రంప్ చాలా కఠిన నిర్ణయాలు తీసుకున్నారని, ఇందులో మస్క్ కీలక పాత్ర పోషించారని విమర్శలు వచ్చాయి. రాజకీయాల్లో అధిక జోక్యంతో ఈ కుబేరుడు తన వ్యాపారాలను పట్టించుకోవడం లేదని పెట్టుబడిదారులపై ఆందోళనలు ఎక్కువయ్యాయి. ఫలితంగా టెస్లా విక్రయాలు గణనీయంగా తగ్గాయి. ఈనేపథ్యంలో మస్క్‌ను తప్పించి వేరొకరికి ఆ బాధ్యతలు అప్పగించాలని బోర్డు సభ్యులు భావిస్తున్నట్లు తెలుస్తోంది.

టెస్లా ప్రస్తుత సంవత్సరం మొదటి త్రైమాసిక ఫలితాల్లో పెద్దఎత్తున నష్టాల్ని మూటగట్టుకుంది. లాభంలో 71 శాతం క్షీణత నమోదు చేసుకుంది. టెస్లా ఆదాయవ్యవహారాలపై నిర్వహించిన సమావేశంలో కీలక ప్రకటన చేసినట్లు తెలుస్తోంది. ట్రంప్ పరిపాలనకు తాను కేటాయించే సమయాన్ని గణనీయంగా తగ్గించుకుంటానని, తన కంపెనీలు నడిపేందుకు ఎక్కువ సమయం కేటాయిస్తానని మస్క్ తెలిపినట్లు సమాచారం.

ఖండించిన మస్క్..

టెస్లా సంస్థకు వేరొక సీఈఓను నియమించాలని బోర్డు భావిస్తోందని, అందుకు ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయని వాల్‌స్ట్రీట్ జర్నల్ ప్రచురించిన కథనాన్ని ఎలాన్ మస్క్ 'ఎక్స్' వేదికగా ఖండించారు. ఆ వార్తలను కొట్టిపారేశారు. తప్పుడు కథనాలు ప్రచురిస్తూ.. పత్రిక విలువల ఉల్లంఘనలకు పాల్పడుతోందని సోషల్‌మీడియా వేదికగా మండిపడ్డారు.

# వాహన టారిఫ్‌లకు ట్రంప్ ఊరట

వాషింగ్టన్: వాహనాలు, వాహన విడిభాగాలపై 25 శాతం టారిఫ్ ప్రభావం నుంచి స్వల్ప ఊరటను ఇస్తూ అధికారిక ఆదేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకాలు చేశారు. టారిఫ్‌ల వల్ల వాహన ధరలు పెరగడం, విక్రయాలు తగ్గడంతో పాటు



ప్రపంచ విపణుల్లో అమెరికా ఉత్పత్తుల పోటీ సామర్థ్యంపై ప్రభావం పడొచ్చంటూ వాహన కంపెనీలు, విశ్లేషకులు సంకేతాలు ఇచ్చిన నేపథ్యంలో పై పరిణామం చోటుచేసుకుంది. తాజా అధికారిక ఆదేశాల ప్రకారం...

అమెరికాకు దిగుమతయ్యే వాహనాలకు 25% టారిఫ్‌లు కొనసాగుతాయి. అయితే విదేశీ విడిభాగాలతో అమెరికాలో అసెంబ్లింగ్ ప్రక్రియను పూర్తి చేసుకున్న వాహనాలు రెండేళ్ల పాటు పాక్షిక రీఎంబర్స్‌మెంట్‌కు అర్హత సాధిస్తాయి.

2026 మే 1 లోపు అమెరికాలో తయారైన కార్ల విలువలో 3.75 శాతానికి సమానమైన రీఎంబర్స్‌మెంట్ లభిస్తుంది. ఆ తర్వాత నుంచి 2027 ఏప్రిల్ 30 వరకు తయారయ్యే కార్లకు ఈ రిబేట్ పరిమితి కారు విలువలో 2.5 శాతంగా ఉండనుంది. తొలి ఏడాదిలో అమెరికాలో అసెంబ్లింగ్ అయిన కారు విలువలో 15 శాతానికిబీ రెండో ఏడాదిలో కారు విలువలో 10 శాతానికి 25 శాతాన్ని సుంకాన్ని వర్తింపచేయడం ద్వారా పై రీఎంబర్స్‌మెంట్స్ పరిమితులను లెక్కించినట్లు తెలుస్తోంది. ఈ మార్పులు అమెరికాలో మరింత తయారీని పెంచేలా వాహన కంపెనీలు ముందుకు వచ్చేందుకు ఒక వారిధిగా పనిచేస్తాయని ట్రంప్ తెలిపారు.

భారత ఐటీ కంపెనీలకు అవకాశాలు..

అంతర్జాతీయ వాణిజ్య పరిస్థితుల్లో ప్రస్తుతం నెలకొన్న పరిణామాల రీత్యా అప్రమత్తతతో కూడిన ఆశావహ దృక్పథాన్ని సాంకేతిక పరిశ్రమ కనబరుస్తోందని హెచ్‌సీఎల్ గ్రూపు ఛైర్‌పర్సన్ రోషిణి నాడార్ అన్నారు. భారత ఐటీ కంపెనీలకు అవకాశాలు ఏర్పడొచ్చని ఆమె చెప్పారు.

భారత్‌తో ఒప్పందం కుదరొచ్చు

న్యూయార్క్: అమెరికా, భారత్ మధ్య వాణిజ్య సుంకాలపై చర్చలు చాలా బాగా జరుగుతున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. త్వరలో భారత్‌తో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం(బీటీఏ) జరిగే అవకాశం ఉందన్నారు. వైట్‌హౌస్ వద్ద విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 'భారత్‌తో సుంకాల చర్చలు బాగా జరుగుతున్నాయి. ఇండియాతో వాణిజ్య ఒప్పందం ఉంటుందని భావిస్తున్నాను. భారత ప్రధాని నరేంద్ర మోదీ మూడు వారాల క్రితం అమెరికాకు వచ్చారు. ఆ సమయంలో సుంకాలపై ఒక ఒప్పందం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఏమి జరుగుతుందో చూద్దాం' అని ట్రంప్ వ్యాఖ్యానించారు.

టారిఫ్ చర్చల్లో పురోగతి: మరోవైపు, అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ స్పందిస్తూ ఇరుదేశాల మధ్య టారిఫ్ చర్చల్లో పురోగతి కనిపిస్తోందన్నారు. భారత్‌తో వాణిజ్య ఒప్పందానికి కుదుర్చుకోవడానికి అమెరికా చాలా దగ్గరగా ఉందన్నారు. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారత పర్యటనలో ప్రధాని మోదీతో వాణిజ్య చర్చలు జరిగాయని పేర్కొన్నారు. దీనిపై త్వరలో భారత్ ఒక ప్రకటన చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇతర దేశాలతో పోలిస్తే ఇండియా వంటి సానుకూలమైన దేశాలతో చర్చలు జరపడం సులభమని అన్నారు. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారత్ పర్యటన తర్వాత అమెరికా- ఇండియా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం జరిగిన చర్చల్లో గణనీయమైన పురోగతి లభించిందని వాన్స్ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.

# కోరమాండల్ లాభం రూ.578 కోట్లు

హైదరాబాద్: కోరమాండల్ ఇంటర్నేషనల్ గత ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో ఏకీకృత ఖాతా ప్రకారం రూ.5,114 కోట్ల ఆదాయాన్ని, రూ.578.46 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. అంతకు క్రితం ఆర్థిక సంవత్సరంలో ఆదాయం రూ.3,996 కోట్లు, నికర లాభం రూ.164 కోట్లుగా ఉన్నాయి. వీటితో పోలిస్తే ఆదాయం 28 శాతం, నికర లాభం 252 శాతం మేరకు పెరిగాయి. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను ఆదాయం రూ.24,444 కోట్లు, నికర లాభం రూ.2,055 కోట్లుగా నమోదయ్యాయి. 2023-24లో ఆదాయం రూ.22,290 కోట్లు, లాభం రూ.1,641గా నమోదయ్యాయి. జిప్సం ఆధారిత నిర్మాణ సామగ్రి ఉత్పత్తి కోసం కోరమాండల్ కెమికల్స్‌లో రూ.65 కోట్ల వరకూ ఈక్విటీ పెట్టుబడులకు బోర్డు ఆమోదం తెలిపింది. ఫలితాల సందర్భంగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ ఎస్.శంకరసుబ్రమణియన్ మాట్లాడుతూ.. విక్రయాలు పెరగడంతో ఆదాయాల్లో వృద్ధి కనిపించిందని పేర్కొన్నారు.

మహారాష్ట్ర, తమిళనాడుల్లోనూ రిటైల్ కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. కొత్తగా ప్రారంభించిన 100 కేంద్రాలతో కలిసి మొత్తం 900 విక్రయ కేంద్రాలున్నాయని పేర్కొన్నారు. కాకినాడలో రాబోతున్న ఫాస్ఫరిక్ యాసిడ్, సల్ఫ్యూరిక్ యాసిడ్ ప్రాజెక్టు ప్రణాళిక ప్రకారం వచ్చే ఏడాది నాటికి ఇది సిద్ధం అవుతుందన్నారు. ఎన్ఏసీఎల్ స్వాధీనంతో అంతర్జాతీయ మార్కెట్‌లోకి విస్తరించేందుకు అవకాశం వచ్చిందని తెలిపారు.

# నిద్ర బంగారాన్ని చేజారనీయకండి



నిద్ర బంగారం. ఆ మాటకొస్తే బంగారం కన్నా గొప్పదీనూ. ఇది కొరవడకుండా చూసుకుంటే ఆరోగ్యం సొంతమవుతుంది. ముున్ముందు జబ్బుల బారినపడకుండా కాపాడుతుంది. చురుకుదనం, పనుల్లో సామర్థ్యం ఇనుమడిస్తుంది. చదువుల్లో, ఉద్యోగాల్లో రాణించేలా చేస్తుంది. మొత్తంగా శారీరక, మానసిక, సామాజిక ఉన్నతికి తోడ్పడుతుంది.

నిద్ర బంగారం. ఆ మాటకొస్తే బంగారం కన్నా గొప్పదీనూ. ఇది కొరవడకుండా చూసుకుంటే ఆరోగ్యం సొంతమవుతుంది. ముున్ముందు జబ్బుల బారినపడకుండా కాపాడుతుంది. చురుకుదనం, పనుల్లో సామర్థ్యం ఇనుమడిస్తుంది. చదువుల్లో, ఉద్యోగాల్లో రాణించేలా చేస్తుంది. మొత్తంగా శారీరక, మానసిక, సామాజిక ఉన్నతికి తోడ్పడుతుంది.

ఎంత అవసరం?

ఎంత నిద్ర అవసరమనేది ఆయా వ్యక్తులను బట్టి ఉంటుంది. కొందరికి 4 గంటల నిద్రే సరిపోవచ్చు. కొందరికి 9 గంటలు అవసరమవ్వచ్చు. చాలామందికి 7-8 గంటలు సరిపోతుందని చెప్పుకోవచ్చు. వయసు మీద పడుతున్నకొద్దీ దీని అవసరం తగ్గుతూ వస్తుంది. శిశువులకు 14-18 గంటల నిద్ర కావాలి. అదే నాలుగైదేళ్ల పిల్లలకు 11-12 గంటలు అవసరం. టీనేజీలో (13-19 ఏళ్ల వయసు) 8-9 గంటలు నిద్ర అవసరం.

ఒత్తిడితో బలిపెట్టొద్దు

ఇప్పుడు చదువుల ఒత్తిడి పిల్లల్లో నిద్రను బాగా దెబ్బతీస్తుండటం ఆందోళనకరం. పరీక్షల ముందు ఏదో ఒకట్రెండు రోజులంటే ఏమో గానీ రోజూ తెల్లవారుజామున నాలుగైదు గంటలకే లేపటం, రాత్రి 11 గంటల వరకూ చదివిస్తున్న ఉదంతాలు చూస్తున్నాం. దీంతో పడుకునే ముందు గుండె దడ, పడుకున్నా కలత నిద్రతో ఎంతోమంది ఇబ్బంది పడుతున్నారు. కంటి నిండా నిద్రపోకపోతే మెదడు సామర్థ్యం తగ్గుతుంది. జ్ఞాపకశక్తి సన్నగిల్లుతుంది. వ్యక్తిత్వ నైపుణ్యాలూ కొరవడతాయి. చదువుల్లో రాణించటం తగ్గుతుంది. కాబట్టి చిన్న, యుక్తవయసు పిల్లలు తగినంత సేపు నిద్ర పోయేలా చూసుకోవటం తప్పనిసరి.

రోజంతా ఇబ్బందులే

నిద్ర సరిగా పట్టకపోతే రోజంతా రకరకాల ఇబ్బందులు ఎదురవుతుంటాయి.

అలసట, నీరసం, మగత

స్పందనలు ఆలస్యం (ఉదా: డ్రైవింగ్‌లో వేగంగా స్పందించకపోవటం)

మతిమరుపుజి

ఆలోచనలు మందగించటం, తికమక, ఏకాగ్రత లోపించటం

మూడ్ మారటం. ముఖ్యంగా ఆందోళన చెందటం, చిరాకు పడటం.

ఎప్పుడు సమస్యాత్మకం?

కొందరు ఇలా పడుకోగానే అలా నిద్రిస్తారు. అదేంటో కొందరికి ఎంతకీ నిద్ర పట్టదు. చివరికిది సమస్యగా మారుతుంది. రాత్రిపూట త్వరగా నిద్ర పట్టకపోవటం, పట్టినా మధ్యలోనో.. తెల్లవారుజామునో్న మెలకువ వచ్చి, తిరిగి నిద్ర పట్టకపోవటాన్ని నిద్రలేమి (ఇన్‌సోమ్నియా) సమస్యగా పరిగణిస్తారు.

మందుల కన్నా ప్రవర్తన మార్పే ముఖ్యం

నిద్రలేమి అనగానే చాలామందికి ముందుగా గుర్తొచ్చేది నిద్ర మాత్రలు. నిజానికి వీటికన్నా ముందు ప్రవర్తన, ఆలోచనలు మార్చుకోవటమే ముఖ్యం. నిద్రలేమి గలవారు మంచం మీద పడుకొని 'నిద్ర పట్టాలి, పట్టాలి' అని అదేపనిగా ఆలోచిస్తుంటారు. ఇది మరింత చేటు చేస్తుంది. అందువల్ల నిద్ర గురించిన ఆలోచనను మాన్పించేలా చేయటం మంచిది. అలాగే నిద్రకు భంగం కలిగించే కాళ్లలో చిరచిర, గురక, కుంగుబాటు వంటి సమస్యలకూ చికిత్స తీసుకోవాలి. ఇలాంటివేవీ చేయకుండా నేరుగా నిద్ర మాత్రలు ఆరంభిస్తే అదొక అలవాటుగా మారుతుంది. క్రమంగా మందుల ప్రభావమూ తగ్గుతూ వస్తుంటుంది. దుష్ప్రభావాలు కూడా తలెత్తొచ్చు.

కారణాలు రకరకాలు

గురక: కొందరికి నిద్రపోతున్నప్పుడు గొంతు వెనక భాగాలు వదులై శ్వాసమార్గానికి అడ్డుపడుతుంటాయి. దీంతో కాసేపు శ్వాస ఆగుతుంది. అప్పుడు మెలకువ వచ్చి, గట్టిగా గురకపెడుతూ శ్వాస తీసుకుంటుంటారు (స్లీప్ అప్నియా). ఇలా రాత్రంతా చాలాసార్లు జరుగుతుంది. నిద్రలో ఉండటం వల్ల ఈ విషయం తెలియదు గానీ పగటిపూట నిద్రమత్తుతో జోగుతుంటారు.

మానసిక సమస్యలు: కుంగుబాటు, ఆందోళన వంటి మానసిక సమస్యలూ నిద్రలేమికి కారణమవుతుంటాయి. దీర్ఘకాలంగా నిద్రలేమి గలవారిలో దాదాపు సగం మంది కనీసం ఏదో ఒక మానసిక సమస్యతో సతమతమవుతుంటారు.

కాళ్లలో చిరచిర: కొందరు అతిగా కాళ్లు కదిలిస్తుంటారు (రెస్ట్‌లెస్ లెగ్ సిండ్రోమ్). ఇందులో పాదాలు, పిక్కలు, తొడల్లో ఏదో పాకుతున్నట్టు అనిపిస్తుంటుంది. ఇది సాయంత్రం, రాత్రి వేళల్లో మరింత ఎక్కువవుతుంది. దీంతో నిద్ర సరిగా పట్టక ఇబ్బంది పడుతుంటారు.

ఇతర సమస్యలు: కొందరికి ఛాతీలో మంట, పార్కిన్సన్స్, జీవగడియారాన్ని అస్తవ్యస్తం చేసే సమస్యల వంటివీ కారణం కావొచ్చు.

అలవాటుగానూ: కొందరికి నిద్ర పట్టకపోవటం అలవాటుగానూ మారొచ్చు. సాధారణంగా మనకు నిద్రపోయే ముందు ప్రశాంతంగా అనిపిస్తుంటుంది. మగత ముంచుకొస్తుంది. కానీ నిద్ర పట్టకపోవటం అలవాటుగా మారినవారు పడకగదిని చూసినా, మంచాన్ని చూసినా ఆందోళనకు గురవుతుంటారు.

విరామంలో హాబీలు

పెద్దవయసులో కుటుంబ బాధ్యతలు తీరాక.. ముఖ్యంగా మహిళలకు కాస్త సమయం లభిస్తుంది. ఇల్లు పిల్లాపాపలతో సందడిగా ఉన్నప్పుడు పనుల్లో పడిపోయి నిద్ర పోవటానికి తీరిక దొరకదు. చదువులు, ఉద్యోగాల కోసం పిల్లలు వేరే ఊళ్లకు వెళ్లినప్పుడు రోజంతా ఏం చేయాలో తోచదు. వంట పూర్తయ్యాకో, భోజనం చేశాకో, సాయంత్రం టీ తాగిన తర్వాతో మధ్య మధ్యలో పడుకుంటారు. ఇది రాత్రి నిద్రను దెబ్బతీస్తుంది. కాబట్టి పగటిపూట విరామం దొరికినప్పుడు పడుకోవటం కన్నా ఇష్టమైన హాబీలు అలవరచుకోవాలి.

ఏం చేయాలంటే..

రోజూ ఒకే సమయానికి పడుకొని, ఒకే సమయానికి లేవాలి. సరిపోయినంత మేరకే నిద్రించాలి. 7-8 గంటల నిద్ర సరిపోతుంటే అంతసేపే పడుకోవాలి. మధ్యలో మెలకువ వచ్చినా 7-8 గంటలు దాటితే మంచం మీది నుంచి లేవాలి. నిద్ర పట్టలేదు గదాని అలాగే పడుకోవద్దు. ఒకరోజు నిద్ర పట్టక పోయినా తర్వాత రోజు బాగా పట్టొచ్చు. కొందరు రాత్రిపూట మధ్యలో మెలకువగా ఉంటే.. మర్నాడు ఉదయం మరింత ఎక్కువసేపు పడుకుంటారు. ఇదీ మంచిది కాదు.

సాయంత్రం 3 గంటల తర్వాత కెఫీన్‌తో కూడిన కాఫీ, టీ, కూల్‌డ్రింకుల వంటివేవీ తాగొద్దు.

రోజూ కనీసం అరగంట సేపైనా వ్యాయామం చేయాలి. రోజంతా చురుకుగా ఉండటానికి ప్రయత్నించాలి. ఒకవేళ సాయంత్రం పూట వ్యాయామాలు చేస్తుంటే పడుకోవటానికి నాలుగు గంటల ముందే ముగించాలి. లేకపోతే ఉదయం పూటైనా వ్యాయామం చేయాలి.

పడుకునే ముందు సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్, ట్యాబ్లెట్ల వంటివి వాడొద్దు. వీటి నుంచి వెలువడే నీలికాంతితో నిద్ర పట్టటం కష్టమవుతుంది.

మధ్యాహ్నం కునుకు తీసేవారు సాయంత్రం 3 గంటల తర్వాత పడుకోవద్దు. కునుకు కూడా 35-40 నిమిషాలు మించనీయొద్దు.

కొందరు పగటి పూట పనుల మధ్య విరామం దొరికినప్పుడు మంచం మీద వాలుతుంటారు. దీంతో తెలియకుండానే నిద్ర పట్టొచ్చు. ఇలాంటి అలవాటును మానెయ్యాలి.

కొందరు నిద్రపోయే సమయానికి ముందు టీవీ చూస్తూ అలాగే సోఫాలోనో, కుర్చీలోనో కూలబడి నిద్రిస్తుంటారు. ఇది తగదు. తర్వాత లేచి మంచం మీద పడుకుంటే నిద్ర పట్టకపోవచ్చు.

తిన్న వెంటనే పడుకోవద్దు. నిద్రించటానికి 2, 3 గంటల ముందే రాత్రి భోజనం ముగించాలి.

పడుకోవటానికి ముందు పాలు గానీ అరటి పండు గానీ తీసుకోవచ్చు. వీటిల్లోని ట్రిప్టోఫాన్ నిద్రకు తోడ్పడుతుంది.

పడుకునే వేళకు గంట ముందే ఇంట్లో లైట్ల వెలుగు తగ్గించుకోవాలి. డిజిటల్ పరికరాలన్నింటినీ కట్టేయాలి. పుస్తకం చదవటం, శ్రావ్యమైన సంగీతం వినటం, లేదా నచ్చినదేదైనా చేస్తూ మనసును ప్రశాంతంగా ఉంచుకోవటానికి ప్రయత్నించాలి.

పడుకునే ముందు తగాదాలు, కొట్లాటలు పెట్టుకోవద్దు. అతిగా ఆలోచించొద్దు. అదేపనిగా ఆలోచనలు వస్తుంటే వాటిని మళ్లించే పనేదైనా చేయాలి.

మద్యంతో ముందు మత్తు ముంచుకొచ్చినా గాఢ నిద్ర పట్టకుండా చేస్తుంది. పొగ తాగితే మెదడు ఉత్తేజితమై నిద్రకు భంగం కలిగిస్తుంది. కాబట్టి వీటి జోలికి వెళ్లొద్దు. ఒకవేళ ఈ అలవాట్లుంటే పడుకోవటానికి మూడు గంటల ముందే ఆపెయ్యాలి.

# డి విటమిన్ పటుత్వం

విడవని నీరసం, ఎముకల నొప్పి, కండర బలహీనత, రోగనిరోధక శక్తి తగ్గటం, మూడ్ మారటం.. ఇలా విటమిన్ డి లోపంతో ముడిపడిన సమస్యల జాబితా పెద్దదే. ఇప్పుడు వీటికి అంగ స్తంభన లోపాన్నీ జత చేసుకోండి. విటమిన్ డి తగ్గటానికీ స్తంభన లోపానికీ మధ్య గణనీయమైన సంబంధముందని బ్రిటిష్ జర్నల్ ఫార్మకాలజీలో ప్రచురితమైన అధ్యయనం పేర్కొంది. అంగానికి రక్త సరఫరా తగ్గటం, నాడులు దెబ్బతినటం, మానసిక ఒత్తిడి, మధుమేహం, ఊబకాయం, గుండెజబ్బుల వంటివెన్నో స్తంభన లోపానికి దారితీస్తుంటాయి. ఆమాటకొస్తే గుండెజబ్బుకు ఇది తొలి హెచ్చరిక కూడా. తాజాగా విటమిన్ డి లోపమూ కారణమవుతున్నట్టు బయటపడింది. ఈ అధ్యయనంలో ఎలుకలు, అవయవ దాతల నుంచి సేకరించిన అంగంలోని కణజాలాన్ని పరిశీలించారు. విటమిన్ డి మోతాదులు తగ్గిన కణజాలంలో నాడీ ప్రేరణలకు అవసరమైన ప్రతిస్పందనలు, రక్తనాళాలు వ్యాకోచించటం తగ్గుతున్నట్టు గుర్తించారు. అంగ స్తంభనకు ప్రధానంగా వాడే సిల్డినాఫిల్ వంటి మందుల ప్రభావమూ అంతగా కనిపించకపోవటం గమనార్హం. స్తంభనలో కీలకపాత్ర పోషించే అంగంలోని మృదు కణజాలంలో విటమిన్ డి గ్రాహకాలు పెద్దమొత్తంలో ఉంటున్నట్టూ పరిశోధకులు గుర్తించారు. జన్యుపరంగా ఈ గ్రాహకాలు లేనివిధంగా మార్చిన ఎలుకల్లో స్తంభన ప్రతిస్పందనలు గణనీయంగా లోపించినట్టు కనుగొన్నారు.



# ఆ ఆటిజమ్ లక్షణానికి సవాల్

ఆటిజమ్ పిల్లలకు నేరుగా ఇతరుల కళ్లలోకి చూడటం అసౌకర్యం కలిగిస్తుందని, అందుకే దీన్ని తప్పించుకోవటానికి ప్రయత్నిస్తుంటారని భావిస్తుంటారు. కానీ ఇది పూర్తిగా నిజం కాకపోవచ్చని యూనివర్సిటీ ఆఫ్ మియామీ, హార్వర్డ్ మెడికల్ స్కూల్ అధ్యయనం చెబుతోంది. వీడియోల్లో ముఖాలను చూసేటప్పుడు ఆటిజమ్ పిల్లలూ ఇతరుల మాదిరిగానే కళ్లలోకి చూస్తున్నట్టు పరిశోధకులు గుర్తించారు. ఐ-ట్రాకింగ్ టెక్నాలజీ, కంటిపాప పెద్దగా విస్తరించటం ఆధారంగా దీన్ని పసిగట్టారు. నేరుగా కళ్లలోకి చూసినా ఆటిజమ్ పిల్లల్లో ఒత్తిడి ప్రతిస్పందనలు పెరగలేదని తేలింది. ఇప్పటివరకూ భావిస్తున్నదానికిది విరుద్ధం కావటం గమనార్హం. అయితే కాస్త ఎక్కువసేపు.. 10-20 సెకండ్ల పాటు అలాగే కళ్లలోకి చూడమన్నప్పుడు మాత్రం ఆటిజమ్ పిల్లల్లో అసౌకర్యం, కంటిపాప పెద్దగా అవటాన్ని గుర్తించారు. అంటే కొద్దిసేపు కళ్లలోకి చూడటానికి ఇబ్బంది పడటం లేదు గానీ దాన్ని కొనసాగించటం మాత్రం కష్టమవుతోందన్నమాట. నేరుగా చూడటాన్ని తప్పించుకోవటం కన్నా ముఖ కవళికల వంటి సంకేతాలను అర్థం చేసుకోవటానికే ఆటిజమ్ పిల్లలు ఎక్కువగా కష్టపడుతున్నట్టు అధ్యయన ఫలితాలు సూచిస్తున్నాయి. ఎక్కువసేపు కళ్లలోకి చూడటమని చెబితే వారిని ఆందోళనకు గురిచేస్తుందని, కాబట్టి దీనిపై పునరాలోచించుకోవాలని చెబుతున్నాయి.

# ఆందోళనకు కళ్లెం



%ఎప్పుడో అప్పుడు, ఏదో ఒక దానికి బాధపడటం మామూలే. ఇంట్లో ఎవరైనా జబ్బు పడ్డప్పుడో, ఆర్థిక ఇబ్బందులు ఎదురైనప్పుడో చింతించటం సాధారణమే. కానీ అదేపనిగా.. పైగా కారణమేదీ లేకుండా బాధపడుతుంటే? ఆందోళన సమస్యతో (ఆంగ్జయిటీ డిజార్డర్) బాధపడు తున్నారేమో చూసుకోండి. తరచూ కనిపించే మానసిక సమస్యల్లో ఇదొకటి మరి. మితిమీరితే ఇతరత్రా సమస్యలకూ దారితీస్తుంది.

పదిమంది ముందు మాట్లాడేటప్పుడు చాలామందికి మనసులో ఆందోళన కలగొచ్చు. కానీ ఇది మాట్లాడేలా ప్రోత్సహించటానికి, సన్నద్ధం కావటానికీ తోడ్పడుతుంది. బాగా ట్రాఫిక్ ఉన్నప్పుడు వాహనం నడపటం ఆందోళనకు దారితీయొచ్చు. కానీ ఇది అప్రమత్తంగా ఉండటానికి, ప్రమాదాల జరగకుండా చూసుకోవటానికీ ఉపయోగపడుతుంది. అయితే మరీ తీవ్రమైన భయం, ఆందోళనతో ఆయా పనులు చేయటమే మానేస్తే? రోజువారీ పనులకూ విఘాతం కలిగిస్తుంటే? అది సమస్యగా మారినట్టేనని గుర్తించాలి. అంతర్గత ఒత్తిడిని తట్టుకోలేకపోవటవే ఈ ఆందోళన సమస్యకు దారితీస్తుంటుంది. ఇది నెమ్మదిగానే మొదలవుతుంది. చాలామందిలో బాల్యంలో లేదా యుక్త వయసులో తలెత్తు తుంటుంది. కానీ కొందరిలో పెద్దయ్యాకా ఆరంభం కావొచ్చు. దీని బారినపడ్డవారిలో కుంగుబాటు వంటి ఇతరత్రా సమస్యలూ కనిపిస్తుంటాయి. కానీ ఆందోళన సమస్య ఎందుకొస్తుంది? ఎవరికి వస్తుంది? అనేది కచ్చితంగా తెలియదు. జన్యు, శారీరక అంశాలు.. పరిసర ప్రభావాల వంటివి కారణం కావొచ్చు. కొందరిలో వంశపారంపర్యంగానూ వస్తున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి. వేధింపులకు గురికావటం, ఆత్మీయుల మరణం, దీర్ఘకాలం జబ్బులతో బాధపడుతూ రావటం వంటివీ కారణం కావొచ్చు.

నిర్ధరణ చికిత్స

ఆందోళన సమస్య లక్షణాలు గుండె, థైరాయిడ్ జబ్బుల మాదిరిగానూ కనిపిస్తుంటాయి. కాబట్టి డాక్టర్లు శారీరక, మానసిక లక్షణాలు.. ప్రవర్తన, ఆలోచన తీరు, ఆందోళన కలిగే పరిస్థితుల వంటి అన్నింటినీ నిశితంగా పరిశీలించి నిర్ధరిస్తారు. అవసరాన్ని బట్టి కౌన్సెలింగ్ ఇస్తారు. ఆందోళన, కుంగుబాటు తగ్గించే మందులూ సూచిస్తారు.

లక్షణాలు

బాధపడటాన్ని నియంత్రించలేకపోవటం

ఏకాగ్రత కుదరకపోవటం


చిరాకుజి

నిద్రలేచినప్పుడు హాయిగా అనిపించకపోవటం

కండరాలు బిగుసుకోవటం

# రెండో పోటు నివారణ కోసం

%ఒకసారి గుండెపోటుకు చికిత్స తీసుకున్నాక మరోసారి రాకుండా చూసుకోవటం చాలా ముఖ్యం. ఎందుకంటే చికిత్స అనంతరం ఐదేళ్లలోపు ప్రతి ఐదుగురిలో ఒకరికి మరోసారి సమస్య తలెత్తే ప్రమాదముంది. దీన్ని నివారించటానికి స్టాటిన్స్‌తో పాటు కొలెస్ట్రాల్‌ను తగ్గించే ఎజెటిమైబ్ అనే మరో మందునూ ఆరంభించటం మంచిదని తాజా అధ్యయనం సూచిస్తోంది. గుండెపోటు వచ్చిన 12 వారాల్లోపు దీన్ని కూడా తీసుకున్నవారిలో మరోసారి గుండెపోటు రావటం, మరణం ముప్పు తక్కువగా ఉంటున్నట్టు అమెరికన్ కాలేజ్ ఆఫ్ కార్డియాలజీ పత్రికలో ప్రచురితమైన అధ్యయనం చెబుతోంది. కొన్నిసార్లు స్టాటిన్స్ పడనివారికి డాక్టర్లు ఎజెటిమైబ్‌ను సూచిస్తుంటారు. స్టాటిన్స్‌తో కొలెస్ట్రాల్ అంతగా తగ్గనప్పుడూ దీన్ని జత చేస్తుంటారు. ఇది స్టాటిన్స్ కన్నా భిన్నంగా పనిచేస్తుంది. చిన్నపేగుల్లో కొలెస్ట్రాల్ శోషణను అడ్డుకోవటం ద్వారా చెడ్డ కొలెస్ట్రాల్ మోతాదులు తగ్గేలా చేస్తుంది.



ఈ అధ్యయనంలో గుండెపోటు బారినపడ్డ 35వేల మందిని పరిశీలించారు. వీరిలో చాలామందికి స్టాటిన్స్ ఇవ్వగా.. కొందరికి ఎజెటిమైబ్‌ను త్వరగా, మరికొందరికి ఆలస్యంగా జత చేశారు. స్టాటిన్స్‌తో పాటు దీన్ని త్వరగా తీసుకున్నవారిలో తీవ్ర గుండెపోటు, మరణం చాలావరకూ తగ్గుతున్నట్టు గుర్తించారు. స్టాటిన్స్ వేసుకుంటున్నా చెడ్డ కొలెస్ట్రాల్ తగ్గనివారికి ఎజెటిమైబ్‌ను జత చేస్తే మంచి ఫలితం కనిపిస్తున్నట్టు అధ్యయన ఫలితాలు నొక్కి చెబుతున్నాయి. గుండెపోటు అనంతరం స్టాటిన్స్ తీసుకుంటున్నా సుమారు 70-80% మందిలో చెడ్డ కొలెస్ట్రాల్ నిర్ణీత మోతాదుల్లోకి రావటం లేదు. ఈ నేపథ్యంలో రెండో మందును వీలైనంత త్వరగా జత చేయటం మంచిదని పరిశోధకులు సూచిస్తున్నారు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy